www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

ANNIVERSARY 31 YEARS ANNIVERSARY

**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 31 సంచిక : 360 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Monday, April, 13, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00

# ఏఐతో పాలన అందిస్తాం..

- 'వెట్రి తమిళనాడు సూపర్ యాప్'.. - విజయ్ ఎన్నికల హామీ
- స్టాలిన్ ప్రభుత్వంపై నటుడు విజయ్ తీవ్ర విమర్శలు
- అవినీతి రహితంగా సంక్షేమ పథకాలు అందిస్తామని హామీ
- ప్రతి కుటుంబానికి 'ప్రయారిటీ కార్డ్' ఇస్తామన్న విజయ్
- 'వెట్రి తమిళనాడు సూపర్ యాప్' ద్వారా ప్రభుత్వ సేవలు
- తమిళనాడును ఏఐ, డిజిటల్ రాజధానిగా మారుస్తామని ప్రకటన...



*చెన్నై,ఏప్రిల్,12 : తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు, నటుడు విజయ్.. డీఎంకే ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కన్యాకుమారి జిల్లాలో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, తమ పార్టీ అధికారంలోకి వస్తే అందించబోయే పాలనా నమూనాను ప్రజల ముందుంచారు. అవినీతికి ఆస్కారం లేకుండా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. మహాధనపురంలో జరిగిన సభలో విజయ్ మాట్లాడుతూ.. "ప్రజలు తమకు హక్కుగా రావాల్సిన పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన పనిలేదు, లంచాలు ఇవ్వాల్సిన అవసరం అంతకన్నా లేదు. ప్రభుత్వ పథకాలే నేరుగా మీ ఇంటి తలుపు తడతాయి" అని స్పష్టం చేశారు.*

దీనికోసం తమిళనాడులోని ప్రతి కుటుంబానికి ఆధార్ తరహాలో 'ప్రయారిటీ కార్డ్' జారీ చేస్తామన్నారు. ఈ కార్డులో కుటుంబ సమగ్ర సమాచారం ఉంటుందని, తద్వారా పుట్టినప్పటి నుంచి అన్ని సంక్షేమ ఫలాలు సజావుగా అందుతాయని వివరించారు. ప్రస్తుత ప్రభుత్వంలో అవినీతి తీవ్రస్థాయిలో ఉందని, కింది స్థాయి అధికారుల నుంచి మంత్రుల వరకు లంచాలు వెళ్తున్నాయని విజయ్ ఆరోపించారు.

## దివికేగిన లెజెండరీ గాయని

# ఆశా భోంస్లే..

### ముంబై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస

- కన్నీళ్లతో ప్రకటించిన భోంస్లే కుమారుడు, మనవరాలు
- సోమవారం శివాజీ పార్క్‌లో అంత్యక్రియలు
- 20కి పైగా భాషల్లో 12,000 పాటలు పాడిన గాన దిగ్గజం...



**ముంబై, ఏప్రిల్,12:** భారతీయ సంగీత ప్రపంచంలో ఓ శకం ముగిసింది. సుప్రసిద్ధ గాయని ఆశా భోంస్లే ఇక లేరు. తీవ్ర అస్వస్థతతో శనివారం ముంబైలోని బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చేరిన ఆశా భోంస్లే.. చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. శనివారం తీవ్రమైన నీరసం, ఛాతీలో ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు ఆసుపత్రి లో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో వైద్యులు ఐసీయూకి తరలించి చికిత్స అందించినప్పటికీ ఫలితం దక్కలేదు. ఆమె మరణ వార్తను కుమారుడు ఆనంద్ భోంస్లే, మనవరాలు జానై భోంస్లే ధృవీకరించా రు. ఆమె పార్థివ దేహాన్ని సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అభిమానుల సందర్శనార్థం ఆమె నివాసంలో ఉంచనున్నారు. అనంతరం, సాయంత్రం 4 గంటలకు ముంబైలోని శివాజీ పార్కులో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దిగ్గజ గాయని లతా మంగేష్కర్‌కు ఆశా భోంస్లే స్వయానా సోదరి. బ్రిటీష్ ఇండియాలోని సాంగ్లీ స్టేట్ లో 1933 సెప్టెంబర్ 8న జన్మించారు. 1943లో ఆమె తన సంగీత ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఎనిమిది దశాబ్దాల సుదీర్ఘ కెరీర్‌లో 20కి పైగా భాషల్లో 12,000కు పైగా పాటలు పాడి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ (2011)లో స్థానం సంపాదించారు.

## రూ.1.20 కోట్లతో కస్టోడియన్లు జంప్!

### ఎస్ఆర్ నగర్ లో ఏటీఎంలలో నగదు లెక్కల్లో తేడాలు

### సంస్థ నిర్వహించిన ఆడిటింగ్‌లో వెలుగులోకి వచ్చిన మోసం



**హైదరాబాద్,ఏప్రిల్,12:** ఏటీఎంలలో డబ్బులు నింపాల్సిన కస్టోడియన్లు ఏకంగా రూ. 1.20 కోట్లను స్వాహా చేసి పరారయ్యారు. సికింద్రాబాద్ కేంద్రంగా పనిచేసే 'సీఎంఎస్ ఇన్ఫో సిస్టమ్స్ లిమిటెడ్' అనే సంస్థ నిర్వహించిన అంతర్గత ఆడిటింగ్‌లో ఈ భారీ మోసం వెలు గుచూసింది. వివరాల్లోకి వెళితే.. సీఎంఎస్ సంస్థ వివిధ బ్యాంకుల ఏటీఎంలలో నగదు నింపే కాంట్రాక్టును నిర్వహిస్తోంది. ఇటీవల ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 31 ఏటీఎంలలో సంస్థ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో 8 ఏటీఎంలలో నగదు తక్కువగా ఉండటంతో అధికారులు కంగుతిన్నారు. మొత్తం రూ. 1,20,98,500 తేడా ఉన్నట్టు గుర్తించారు. ఈ 8 ఏటీఎంల బాధ్యతలు చూస్తున్న ఇద్దరు కస్టోడియన్లపైనే సంస్థ యాజమాన్యం అనుమానం వ్యక్తం చేస్తోంది. గత కొన్ని రోజులుగా వారు విధులకు హాజరుకాకపోవడం, వారి ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసి ఉండటంతో వారే ఈ సొమ్ము ను కాజేసి ఉంటారని భావిస్తున్నారు. నిందితులు ఒకేసారి కాకుండా, విడతల వారీగా నగదును పక్కదారి పట్టించి ఉంటారని అనుమానం వ్యక్తంచేస్తున్నారు. సంస్థ బ్రాంచ్ మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఆర్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఆమె పాటలు ఎప్పటికీ ప్రతిధ్వనిస్తాయి...

- ప్రముఖ గాయని ఆశా భోంస్లే మృతి పట్ల ప్రధాని మోదీ తీవ్ర విచారం
- ఆమె సంగీత ప్రయాణం భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని సుసంపన్నం చేసిందని కితాబు
- ఆశా భోంస్లేతో తనకున్న జ్ఞాపకాలను ఎప్పటికీ గుర్తుంచుకుంటానని వెల్లడి
- ఆమె పాటలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయంటూ ట్వీట్
- ఆశా భోంస్లే కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి...





**న్యూఢిల్లీ, ఏప్రిల్,12:** ప్రముఖ గాయని ఆశా భోంస్లే మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆమె మరణం తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొంటూ ఎక్స్ వేదికగా నివాళులర్పించారు. భారతదేశం చూసిన అత్యంత ప్రసిద్ధ, బహుముఖ ప్రజ్ఞావంతురాలైన గాయకులలో ఆశా భోంస్లే ఒకరని మోదీ కొనియాడారు. "భారతదేశం గర్వించదగ్గ బహుముఖ ప్రజ్ఞాశాలి, దిగ్గజ గాయకులలో ఒకరైన ఆశా భోంస్లే గారి మరణ వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. దశాబ్దాల పాటు సాగిన ఆమె అసాధారణ సంగీత ప్రస్థానం మన సాంస్కృతిక వారసత్వాన్ని సుసంపన్నం చేసింది. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది హృదయాలను ఆమె తన గానంతో స్పృశించారు. ఆర్ద్రతతో కూడిన మెలోడీలు అయినా, ఉత్సాహభరితమైన గీతాలైనా, ఆమె గొంతులో కాలాతీతమైన ప్రతిభ దాగి ఉంది. ఆమెతో నాకున్న పరిచయాన్ని, సంభాషణలను నేను ఎప్పటికీ గుర్తుంచుకుంటాను. ఆమె కుటుంబ సభ్యులకు, అభిమానులకు, సంగీత ప్రియులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఆమె రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలుస్తారు. ఆమె పాటలు ప్రజల జీవితాల్లో ఎప్పటికీ ప్రతిధ్వనిస్తూనే ఉంటాయి" అంటూ ప్రధాని తన ట్వీట్ లో కీర్తించారు.

## టీసీఎస్ నాసిక్ యూనిట్‌లో లైంగిక వేధింపుల కలకలం..!

### ఉద్యోగులపై వేటు, సిట్ దర్యాప్తు

### ఇది చాలా తీవ్రమైన విషయమన్న మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్...




**ముంబయి, ఏప్రిల్,12:** దేశంలోని అతిపెద్ద ఐటీ సంస్థటాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) నాసిక్ యూనిట్‌లో వెలుగుచూసిన లైంగిక వేధింపుల ఆరోపణల కేసుతీవ్ర రూపం దాల్చింది. ఈ వ్యవహారంలో దర్యాప్తు ఎదుర్కొంటున్న ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు ఆదివారం కంపెనీ ప్రకటించింది. వేధింపులు, బలవంతపు చర్యల పట్ల తమ సంస్థ జీరో-టాలరెన్స్ విధానాన్ని అనుసరిస్తుందని స్పష్టం చేసింది. పోలీసుల దర్యాప్తునకు తాము పూర్తిగా సహకరిస్తున్నామని, విచారణ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని టీసీఎస్ ఒక అధికారిక ప్రకటనలో పేర్కొంది. ఈ ఏడాది మార్చిలో ఈ వివాదం మొదలైంది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి తన సహోద్యోగి ఒకరు శారీరక సంబంధం పెట్టుకున్నారని ఆరోపిస్తూ ఒక మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై దర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు మరిన్ని దిగ్భ్రాంతికర విషయాలు తెలిశాయి. ఇదే తరహాలో వేధింపులకు గురైన మరికొందరు బాధితులు ముందుకు రావడంతో,ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం తొమ్మిది ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. లైంగిక వేధింపులతో పాటు బలవంతంగా బీఫ్ తినిపించడం, నమాజ్ చేయించడం, మత మార్పిడులకు కూడా పాల్పడినట్లు తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసు తీవ్రత దృష్ట్యా నాసిక్ పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

## బటన్ నొక్కితే కారు

# నంబర్ ప్లేట్ చేంజ్..

- డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ బీఎండబ్ల్యూ కారు
- చలాన్ల నుంచి తప్పించుకోవడానికే ఈ మోసం
- యజమానిపై చీటింగ్, ఫోర్జరీ కేసులు నమోదు...




**హైదరాబాద్,ఏప్రిల్,12:** ట్రాఫిక్ చలాన్ల నుంచి తప్పించుకునేందుకు ఓ కారు యజమాని వేసిన హైటెక్ ప్లాన్ బెడిసికొట్టింది. బటన్ నొక్కితే చాలు, క్షణాల్లో నంబర్ ప్లేట్ మారిపోయేలా ఏర్పాటు చేసుకున్న అతడి ప్లాన్‌ను జూబ్లీహిల్స్‌లో పోలీసులు నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు బట్టబయలు చేశాయి. శనివారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటన పోలీసులనే ఆశ్చర్యానికి గురిచేసింది. వివరాల్లోకి వెళితే.. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 1 వద్ద పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అటుగా వచ్చిన ఓ బీఎండబ్ల్యూ కారును పోలీసులు ఆపారు. ఆ కారును నడుపుతున్న వ్యక్తి మద్యం సేవించినట్లు బ్రీత్ అనలైజర్ పరీక్షలో నిర్ధారణ అయ్యింది. అయితే, వాహనదారుడు వివరాలు చెప్పడానికి నిరాకరించడంతో ఓ కానిస్టేబుల్ కారును పక్కకు తీసేందుకు లోపలికి వెళ్లారు. ఆ సమయంలో స్టీరింగ్ పక్కన ఉన్న ఓ బటన్‌ను పొరపాటున నొక్కడంతో అసలు గుట్టు రట్టయింది.

## క్రికెట్ దిగ్గజం కపిల్ దేవ్‌తో

# గంటా శ్రీనివాసరావు భేటీ

### హైదరాబాద్‌లో జరిగిన విందులో దర్శకుడు శివ కొరటాల కూడా హాజరు

### ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని కపిల్‌కు వివరించిన గంటా



**హైదరాబాద్:** భారత జట్టుకు తొలిసా రి ప్రపంచకప్ అందించిన క్రికెట్ దిగ్గజం కపిల్ దేవ్‌తో టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ సమావేశంలో గంటా శ్రీనివా సరావు.. కపిల్ దేవ్‌ను విశాఖపట్నం రావాల్సిందిగా ఆహ్వానించగా, ఆయన సానుకూలంగా స్పందించారు. త్వరలోనే తాను విశాఖ వస్తానని కపిల్ హామీ ఇచ్చినట్టు గంటా వెల్లడించారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ విందు సమావేశంలో ప్రముఖ దర్శకుడు శివ కొరటాల, ఇతర మిత్రులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాదాపు 43 ఏళ్ల నాటి క్రికెట్‌తో పాటు, ప్రస్తుత తరం ఆట గురించి సుదీర్ఘంగా చర్చించుకున్నామని గంటా తెలిపారు. కపిల్ దేవ్ తన క్రికెట్ జీవిత ంలోని మధుర స్మృతు లను పంచుకున్నా రని పేర్కొన్నారు. ఈ భేటీలో రాజకీయ అంశాలు కూడా చర్చకు వచ్చాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధి గురించి కపిల్ దేవ్‌కు వివరించినట్టు గంటా శ్రీనివాసరావు తన ప్రకటనలో తెలిపారు. విశాఖ నగరం తనకు కూడా ఎంతో ఇష్టమని కపిల్ దేవ్ చెప్పారని గంటా వివరించారు.

## అవినీతి ఆరోపణలు.. దేవాదాయ శాఖ ఏసీ

# శాంతిపై సస్పెన్షన్ వేటు

### దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కె.శాంతి సస్పెండ్



**విజయవాడ:** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టయిన దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ (ఏసీ) కె.శాంతిపై సస్పెన్షన్ వేటు పడింది. ఆమెను సస్పెండ్ చేస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ ఆదివారం ఆదేశాలు జారీ చేశారు. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయన్న సమాచారంతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఈ నెల 6న శాంతిపై కేసు నమోదు చేశారు. 7న ఆమెకు సంబంధించిన మూడు చోట్ల ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రూ. 1.37 కోట్ల విలువైన అక్రమాస్తులు ఉన్నట్లు గుర్తించారు. దీంతో అదే రోజు ఆమెను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం ఆమెకు ఈ నెల 21 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించడంతో విజయవాడ జిల్లా జైలుకు తరలించారు.

## వికారాబాద్ జిల్లాలో తీవ్ర విషాదం

# ఇద్దరు వ్యక్తుల మృతి..

- చేపల వేటకు వెళ్లి మరణించిన మల్లయ్య, పాండు
- పొలాల మోటార్ల వల్లే ప్రమాదం జరిగిందని గ్రామస్థుల ఆరోపణ..!
- ఘటనపై కేసు నమోదు చేసి పోలీసుల దర్యాప్తు...

వికారాబాద్ జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. చేపల వేటకు వెళ్లిన ఇద్దరు వ్యక్తులు చెరువులో మునిగి ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన కోట్‌పల్లి మండలం పరిధిలోని నాసాన్‌పల్లి చెరువులో జరిగింది. మృతులను అదే మండలం బర్వాద్ గ్రామానికి చెందిన చాకలి మల్లయ్య, దోమ పాండుగా గుర్తించారు. వివరాల్లోకి వెళితే... మల్లయ్య, పాండు ఇద్దరూ 10వ తేదీన నాసాన్‌పల్లి చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లారు. అయితే, తిరిగి రా కపోవడంతో ఆందోళన మొదలైంది. ఇంతలో చెరువులో రెండు మృతదేహాలు కనిపించడంతో గ్రామస్థులు పోలీ సులకు సమాచారం అందించారు. వారి మృతిపై గ్రామస్థులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు రైతులు పంట పొలాలకు నీటిని తరలించేందుకు చెరువులో విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేశారని, వాటి నుంచి విద్యుత్ ప్రవహించి షాక్‌కు గురై ఇద్దరూ మరణించి ఉండొచ్చని స్థానికులు ఆరోపిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు.

**నీటిలో మునిగారా..? లేక విద్యుత్ షాక్‌తో చనిపోయారా..? అని అనుమానాలు..!**



# పేదలకు స్వంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పాలేరు ప్రజాదర్బార్ ఆర్సీ ఏప్రిల్ 12ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన పేదలకు ప్రభుత్వం ఇళ్ల పట్టాలు అందజేస్తూ వారి స్వంతింటి కలను సాకారం చేస్తోందని కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో జుజ్జులరావుపేట గ్రామానికి చెందిన కలకొండ కీర్తి (భర్త శ్రీను)కు ఇందిరమ్మ ఇళ్ల పట్టాను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... పేదలందరికీ స్వంత ఇల్లు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా స్వంత ఇల్లు కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ఈ పథకం ద్వారా గొప్ప ఊరట లభిస్తోందని ఆయన అన్నారు.ఎవ్వరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రజల సంక్షేమమే తమ ధ్యేయమని, గ్రామ స్థాయి వరకు అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను తీసుకెళ్లడంలో తమ బృందం ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని, ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కణతాల నాగయ్య, కలకొండ పున్నయ్య, కణతాల వీరన్న, జిల్లపల్లి ఉప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణ పురంలో ఆర్ఆర్ఆర్ కేఫ్ స్పోర్ట్స్ క్లబ్ ప్రారంభం



మేడిపల్లి,ఏప్రిల్12(ప్రజా దర్బార్) : మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మేడిపల్లి డివిజన్ సత్యనారాయణ పురం కాలనీ ప్రధాన రహదారిలో ఆర్ఆర్ఆర్ కేఫ్ స్పోర్ట్స్ క్లబ్‌ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు.స్థానిక యువతకు క్రీడా ప్రోత్సాహం కల్పించాలనే లక్ష్యంతో ఈ క్లబ్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ప్రారంభోత్సవ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.పలుసం కార్తీక్,చింతల రమేష్,అఖిల్ కుమార్,రజిని,పలుసం స్వప్న ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎలిమేటి జంగారెడ్డి,దుర్గ మల్లేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ గోపాల్ రెడ్డి, దేవాలయ కార్యదర్శి ధీరజ్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి క్లబ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి స్పోర్ట్స్ క్లబ్బులు ఏర్పడటం ద్వారా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల వైపు మక్కువ పెంచుకుంటారని పేర్కొన్నారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. కాలనీలో ఇలాంటి సదుపాయాలు పెరగడం అభివృద్ధికి సంకేతమని తెలిపారు.బీజేవైఎం నాయకులు పవన్ రెడ్డి,కన్నెబోయిన రాము యాదవ్ కార్యక్రమంలో పాల్గొని నిర్వాహకులను అభినందించారు.ఈ క్లబ్ యువతకు మాత్రమే కాకుండా అన్ని వయసుల వారికి ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని సూచించారు.అలాగే కాలనీ వాసులు ప్రతాప్ రెడ్డి,రాం రెడ్డి,ప్రవీణ్ రెడ్డి, పద్మారెడ్డి,మహేందర్ రెడ్డి,చంద్ర సేనా రెడ్డి,వంశీధర్ రెడ్డి,మోహన్ రెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రజలకు మంచి ఆహారం అందించాలనే ఉద్దేశ్యంతో ఈ కేఫ్ ను ఏర్పాటు చేశామని,భవిష్యత్తులో వివిధ క్రీడా పోటీలు,ఫిట్‌నెస్ కార్యక్రమాలు నిర్వహించి యువతను ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని తెలిపారు.స్థానిక ప్రజలు కూడా ఈ క్లబ్‌ను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రాథమిక ఉపాధ్యాయులతోనే జనగణన నిర్వహించాలి: ఎస్‌జీటీయూ నేతలు





చేవెళ్ల, ఏప్రిల్ (ప్రజాదర్బార్): ప్రాథమిక ఉపాధ్యాయులతోనే జనగణన నిర్వహించాలని ఎస్‌జీటీయూ నేతలు సూచించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న జనగణన (సెన్సస్) ప్రక్రియను అత్యంత ఖచ్చితత్వంతో నిర్వహించాలంటే ప్రతి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లుగా నియమించాలని ఎస్‌జీటీయూ జిల్లా నాయకులు డి. గణేష్, ఎం. శ్రీనివాస్ సూచించారు. గ్రామాల్లోని ప్రతి గృహం, అక్కడ నివసించే కుటుంబాల వివరాలు ప్రాథమిక ఉపాధ్యాయులకు స్పష్టంగా తెలిసి ఉంటాయని వారు తెలిపారు. వారి సేవలను వినియోగించడం ద్వారా ఒక్క గణన గృహం కూడా మిస్ కాకుండా జనగణనను సమగ్రంగా నిర్వహించే అవకాశం ఉందన్నారు.అదేవిధంగా, ఉపాధ్యాయులు స్థానిక పరిస్థితులపై అవగాహన కలిగి ఉండటంతో గణన ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాతత పెరుగుతుందని పేర్కొన్నారు. గ్రామస్థులతో సత్సంబంధాలు కలిగి ఉండటం వల్ల సరైన సమాచారం సేకరణకు ఇది దోహదపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుని తగిన నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు.

# దశమి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పల్లకి సేవ

## --స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం, -- ఉచిత అమృత నిర్గుండి కశాయం వితరణ






జగిత్యాల, ఏప్రిల్12,(ప్రజాదర్బార్) జగిత్యాల పట్టణము చింతకుంట చెరువు సమీపంలో కొలువైన శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి 2026 ఏప్రిల్ 12 ఆదివారం రోజున స్వామివారికి భక్తులచే పంచామృత అభిషేకంని ర్వహించారు

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీహరి సూర్య భగవానుని విశిష్టతను వివరిస్తూ ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజుఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము,ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. దశమి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు తదనంతరం అమ్మత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేశారు

తడిపరి సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు ఈ కార్యక్రమములోఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న,వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్,మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజేందర్,సహాయ కోశాధికారి వడ్ల గట్ట గోపి –స్వాతి,భారతల రాజ సాగర్,వేముల రాజేష్,ఎలిమెళ్ల సత్యనారాయణ,కళ్యాణి, నక్కసుధాకర్ అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమం విజయవంతం....



చేవెళ్ల, ఏప్రిల్ 12 (ప్రజాదర్బార్): గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, చేవెళ్లలో విద్యార్థుల కోసం నిర్వహించిన మధ్యాహ్న భోజన కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఫిబ్రవరి 28 నుంచి ఏప్రిల్ 13 వరకు ఈ కార్యక్రమాన్ని కాసి అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది సహకారంతో నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ప్రతిరోజూ పోషకాహారంతో కూడిన భోజనం అందించారు.ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఇది ఎంతో ఉపయుక్తంగా నిలిచింది. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ సేవను అభినందిస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.భోజన పంపిణీ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది సభ్యులు చురుకుగా పాల్గొని, విద్యార్థులకు సకాలంలో ఆహారం అందేలా కృషి చేశారు. వారి సేవాభావం ప్రశంసనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. కంచనలత మాట్లాడుతూ, ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ట్రస్ట్ సభ్యులకు, సహకరించిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు.

# ప్రతి ఇంటికి తాగునీరు అందించడమే లక్ష్యం

## - మాచిరెడ్డిపల్లి సర్పంచ్ వడ్డే వెంకన్న



నాగారం ప్రజాదర్బార్: (ఏప్రిల్ 12) ప్రతి ఇంటికి తాగునీరు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు మాసిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ వడ్డే వెంకన్న. మండల పరిధిలోని మాసిరెడ్డిపల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా కొన్ని కాలనీలకు తాగునీరు అందించడానికి పైపులైన్లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు.అది గమనించిన సర్పంచి వడ్డే వెంకన్న తాగునీటి సమస్య పరిష్కారానికి నూతన పైపులైను నిర్మాణం చేపట్టారు.అందుకొరకు గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి తను కూడా స్వయంగా పనిచేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. పైపులైను తీసి పైపులు వేసి ఇంటింటికి నూతన నల్ల కనెక్షన్ ఇప్పించారు.దీంతో గత కొన్ని సంవత్సరాలుగా తాగనీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న బీసీ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు మంచినీటి సౌకర్యం కల్పిస్తూ ఆడబిడ్డల కష్టాలకు చెక్ పెడుతూ తాగునీరు కోసం దూరం వెళ్లే పని లేకుండా ఇంటి ముందే కుళాయిలు ఏర్పాటు చేయడంతో సర్పంచ్ వడ్డె వెంకన్నను గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భవిష్యత్తులో తాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు శాశ్వతంగా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామ ప్రజలు నీటి వృధాను తగ్గించి నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది వడ్డే యాదగిరి, ఈదుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో గ్లోబల్ జేవియర్ జూనియర్ కళాశాల సత్తా

## 85.71 శాతం ఉత్తీర్ణతతో జేవీఆర్ కళాశాల ప్రతిభ









పాలేరు, ఏప్రిల్ 12 (ఆర్సీ ప్రజా దర్బార్):ఇంటర్మీడియట్ ఫలితాల్లో కూసుమంచి మండలంలోని గ్లోబల్ జేవియర్ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఆదివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మంచి ర్యాంకులు సాధించినట్లు ఆ విద్యాసంస్థ సెక్రటరీ మహమ్మద్ ఇర్షాద్ అహ్మద్ తెలిపారు.ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధించి కళాశాల ప్రతిష్టను నిలబెట్టారని తెలిపారు. ఎంపీసీ విభాగంలో వనం పూజిత 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకు సాధించగా, గనశ్యామ్ 470 మార్కులకు గాను 459 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచాడు. అలాగే వీరబోయిన లలిత 470 మార్కులకు గాను 447 మార్కులు సాధించి మంచి ఫలితాన్ని నమోదు చేసింది.బైపీసీ విభాగంలో ఎండీ అస్మాషా గుప్తా 440 మార్కులకు గాను 417 మార్కులు సాధించగా, ఎండీ ఆద్నాన్ 440 మార్కులకు గాను 404 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారని తెలిపారు.మొత్తంగా కళాశాల విద్యార్థులు 85.71 శాతం ఉత్తీర్ణత సాధించి మంచి ఫలితాలను నమోదు చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం,అధ్యాపకులు అభినందించారు. విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం ముఖ్య కారణమని కళాశాల సెక్రటరీ మహమ్మద్ ఇర్షాద్ అహ్మద్ తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఆకాంక్షించారు.

# నేడు జిల్లాకు రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి...




ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 12: తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి శివధర్ రెడ్డి సోమవారం ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు రానున్నారు.ఈ మేరకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అయితే రాష్ట్ర డీజీపీ బి శివధర్ రెడ్డి ముందుగా..ఉదయం 9,గంటలకు ఇందిరా ప్రియదర్శిని స్టేడియం,"అరైవ్ ఆలైవ్" లో మై టాక్సీ ఇస్ సేఫ్ 500 ఆటో లతో కార్యక్రమం నిర్వహించనున్నారని పేర్కొన్నారు.ఉదయం 9:30 గంటలకు కమాండ్ కంట్రోల్ సెంటర్ లో జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 400 సీసీటీవీ కెమెరాలు ప్రారంభం చేయనున్నారని అన్నారు. ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ లో కార్యక్రమాలు చేపడతారని,ఉదయం 10 గంటలకు జిల్లా పోలీస్ అధికారులతో అంతర్గతంగా సమీక్ష సమావేశం నిర్వహిస్టారని తెలిపారు.అదేవిధంగా గతంలో లొంగిపోయిన మావోయిస్టులకు ఇళ్ల స్థలాల పంపిణీ చేయనున్నారని వెల్లడించారు.ఉదయం 10:30 గంటలకు స్కూలు విద్యార్థులకు ఆపరేషన్ జ్వాలా, ఖాకీ కిడ్స్ ముగింపు కార్యక్రమం, హెల్మెట్ల పంపిణీ,అమరవీరుల కుటుంబ సభ్యులతో సమావేశం నిర్వహిస్తారని అన్నారు. 11:00 గంటలకు జిల్లాలో మొట్టమొదటిసారిగా ఆర్టీసీ బస్సులులో "సురక్ష" పేరుతో ఏర్పాటుచేసిన సిసిటివి కెమెరాలను ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. 11:30 గంటలకు మైనర్ డ్రైవింగ్ తల్లిదండ్రులకు కౌన్సిలింగ్,12 గంటలకు నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పార్క్, 12 :15 గంటలకు నూతనంగా నిర్మించబడిన ఆదిలాబాద్ ఇంటెలిజెన్స్ కార్యాలయ ప్రారంభోత్సవం చేస్తారని తెలియజేశారు. అదిలాబాద్ రూరల్ మండలంలో చించుఘాట్ గ్రామం సందర్శన,1 గంటకు చించుఘాట్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన లైబ్రరీ ప్రారంభం, జిల్లా వ్యాప్తంగా గల సార్మేడిలు, ఆదివాసీల నాయకులతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం, సమావేశం నిర్వహిస్తారని అన్నారు. గుడిహత్నూర్ మండలంలో 2:30 గంటలకు గుడిహత్నూర్ మండలం ఎస్ కన్వెన్షన్ హాల్ వద్ద జిల్లా వ్యాప్తంగా నెల ట్రాఫిక్ నియమాలు పాటిస్తామనే తీర్మానాలు చేసిన సర్పంచులతో రోడ్ సేఫ్టీ క్లబ్ సభ్యులతో సమావేశం. నిర్వహిస్తారని అన్నారు.ఉట్నూరు మండలంలో.. సాయంత్రం 4 గంటలకు మారుమూల ఆదివాసి గ్రామం నర్సాపూర్ జె గ్రామ సందర్శన, గ్రామస్తుల నీటి అవసరాల కై ఏర్పాటు చేసిన నూతన ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభం, చుట్టుపక్కల గ్రామాల 1000 మంది ప్రజలకు వైద్య సేవలను అందించేందుకు ఉచిత భారీ వైద్య శిబిరం నిర్వహిస్తారని,5 గంటలకు ఉట్నూర్ పోలీస్ స్టేషన్ లో డ్రైవింగ్ లైసెన్స్ మేళాలో 200మందికి డ్రైవింగ్ లైసెన్సులు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాలలో మల్టీజోన్ 1 ఐజిపి, రాష్ట్ర పీ ఓ ఎల్ ఐజి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఇతర ఉన్నత అధికారులు హాజరవుతారనీ తెలిపారు.

# విద్యార్థులు అధైర్యపడవద్దు : నాగారం ఎస్సై ఎస్. చిరంజీవి



నాగారం, ప్రజాదర్బార్ :(ఏప్రిల్ 12) తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యార్థుల పరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయి అని విద్యార్థులు ఆధైర్య పడవద్దు అని ఎస్సై చిరంజీవి అన్నారు. ఇంటర్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. పరీక్షల్లో తప్పిన విద్యార్థులు ఆధైర్య పడవద్దు అని పరీక్షలో ఒకసారి తప్పితే మరోసారి రాసుకునే అవకాశం ఉంటుందని జీవితం ఒకసారి కోల్పోతే మళ్ళీ తిరిగి రాదని అన్నారు. తొందరపడి విద్యార్థులు ఎటువంటి నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉంటూ విద్యార్థులను అనుక్షణం గమనించాలని కోరారు. విద్యార్థులు ఆత్మస్థైర్యంతో తిరిగి సప్లమెంటరీ పరీక్షల్లో కష్టపడి చదివి ఉత్తీర్ణత సాధించాలని అన్నారు.

## తాడూరులో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం -- లబ్ధిదారుల ఆనందం



తంగళ్ళపల్లి, ఏప్రిల్ 12(ప్రజా దర్బార్):తాడూరు గ్రామంలో ఇందిరమ్మ గృహాల ప్రవేశ కార్యక్రమాలు ఉత్సాహంగా జరిగాయి. కొత్త ఇళ్లలోకి అడుగుపెట్టిన లబ్ధిదారులు సంబరాలు జరుపుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు నేరల్ల నరసింగం గౌడ్ ఈ గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వం పట్ల కృతజ్ఞతాభావం వ్యక్తం చేస్తూ రేవంత్ రెడ్డి, కెకే మహేందర్ రెడ్డి కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ టోనీ, సర్పంచ్ రెడ్డి మల్ల సదానందం, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, నాయకులు శ్రీశైలం, శ్రీ రామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప ఆలయ పనులపై వివాదం -- మండేపల్లిలో కుర్మ సంఘం నిరసన



తంగళ్ళపల్లి, ఏప్రిల్ 12 (ప్రజా దర్బార్):మండేపల్లి గ్రామంలో బీరప్ప ఆలయ అభివృద్ధి పనులపై వివాదం నెలకొంది. ఆలయానికి మట్టిని తరలిస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు కావాలనే అడ్డంకులు సృష్టిస్తూ అసత్య ప్రచారం చేస్తున్నారని కుర్మ సంఘం నాయకులు ఆరోపించారు.ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడం సరైంది కాదని పేర్కొన్న సంఘ సభ్యులు, ఈ చర్యలను తీవ్రంగా ఖండించారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామంలోని రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.ఆలయ పనులు నిరాటంకంగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని కుర్మ సంఘం హెచ్చరించింది. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## ఇంటర్ ఫలితాల్లో అయిజ విద్యార్థిని అద్భుత ప్రతిభ:



అయిజ ఏప్రిల్ 12,(ప్రజా దర్బార్):జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గశీ అయిజ పట్టణ కేంద్రంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో అయిజ పట్టణానికి చెందిన పసలాది నాగేశ్వరి అద్భుత ప్రతిభ కనబరిచారు. బ్రై స్టార్ స్కూల్ డ్రైవర్ నర్సప్ప కుమార్తె అయిన నాగేశ్వరి, స్థానిక ఆరోరా జూనియర్ కాలేజీలో ఎంపిసి ప్రథమ సంవత్సరం దువుతున్నారు.ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఆమె 470 మార్కులకు గాను 465 మార్కులు సాధించి కాలేజీ టాపర్‌గా నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మరియు అధ్యాపకులు ఆమెను అభినందించారు. నాగేశ్వరి పట్టుదలతో చదివి ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని విజయాలు సాధించాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

## పెద్ద చెరువు కుడి కాలువ అసంపూర్తి పనులు పూర్తి చేయాలని బీర్ల ఐలయ్య కు వినతి

ప్రజాదర్బార్ న్యూస్/జనగామ రూరల్:మండలంలోని పెంబర్తి గ్రామంలో పెద్దచెరువుకు నీటి ప్రవాహాన్ని అందించే చీట కోడూరు కుడి కాలువ కు సంబంధించి అసంపూర్తిగా ఉన్న కాలువ పనులు పూర్తిచేసి నీళ్లు వచ్చేటట్టు చూడాలని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దృష్టికి గ్రామ రైతులు తీసుకెళ్లడం జరిగింది.రైట్ కెనాల్ కాలువ సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే బీర్ల హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు అంబాల సంపత్,బండ్రు సోమయ్య,గండికోట మహేష్,మేకల బీరయ్య,కోరే సిద్ధిరాములు,చిన్నం ప్రభాకర్,బండ్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ సిబ్బందికి ఉచిత నేత్ర వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని..



వరంగల్ ప్రజాదర్బార్ ఏప్రిల్ 12: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ సిబ్బందికి ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు ఈ శిబిరాన్ని ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో ఫీనిక్స్ ఫౌండేషన్ మరియు శంకర కంటి ఆసుపత్రి సంయుక్తంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బల్దియా మేయర్ గుండు సుధారాణి , జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, నగరాన్ని పరిశుభ్రంగా, అందంగా ఉంచేందుకు మున్సిపల్ కార్మికులు నిరంతరం కష్టపడుతున్నారని కొనియాడారు. వారి సేవలు అమూల్యమైనవని, ప్రజల ఆరోగ్యంతో పాటు సిబ్బంది ఆరోగ్యం కూడా సమానంగా ముఖ్యమని స్పష్టం చేశారు. కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని, ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు కార్మికులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.నగరంలోని సామాజిక సేవా సంస్థలు, దాతలు తమ స్థాయిలో ముందుకు వచ్చి ప్రజా సేవలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను గుర్తించి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా శిబిరాన్ని నిర్వహిస్తున్న ఫీనిక్స్ ఫౌండేషన్ మరియు శంకర కంటి ఆసుపత్రి యాజమాన్యాన్ని ఎమ్మెల్యే నాయిని ప్రత్యేకంగా అభినందించారు. వారి సేవలను ప్రశంసిస్తూ శాలువాతో సత్కరించారు. శిబిరంలో మున్సిపల్ సిబ్బందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు, అవసరమైన వారికి మందులు అందజేయడం, శస్త్రచికిత్స అవసరమైన వారికి తదుపరి చికిత్సకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి సురేందర్, నాయకులు కమల్, క్రాంతి, సిఎంహెచ్ఓ రాజిరెడ్డి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ (ఎంహెచ్ఓ) రాజేష్, ఆర్పీలు, మున్సిపల్ కార్మికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జగదేవపూర్‌లో వెలగని వీధి దీపాలు....ప్రజలకు ఇబ్బందులు

### -- ప్రజాదర్బార్ పత్రిక కథనానికి స్పందించిన అధికారులు



జగదేవపూర్ (ప్రజాదర్బార్) ఏప్రిల్ 12జగదేవపూర్ పట్టణంలోని పలు కాలనీలు, ప్రధాన రహదారులలో దీపాలు వెలగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో చీకట్లు నెలకొనడంతో వాహనదారులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు రాకపోకలకు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యపై ప్రజా దర్బార్ పత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. సంబంధిత విద్యుత్ శాఖ, గ్రామపంచాయతీ సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి పాడైన వీధి దీపాలను పరిశీలించారు. త్వరితగతిన మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించిన అధికారులు. అదేవిధంగా ప్రయాణ ప్రాంగణంలోని ప్రయాణికులకు కలిగే ఇబ్బందులను కూడా దృష్టిలో ఉంచుకుని తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను కోరడమైనది. ప్రధానంగా త్రాగునీటి సమస్య ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తోంది. కూర్చోవడానికి కూడా తగినన్ని కుర్చీలు లేకపోవడం, గంటల తరబడి ప్రయాణికులు బస్సుల కోసం నిలబడి ఉండటం, ప్రయాణాలు చేయవలసి వస్తుంది. ఇక మరుగుదొడ్ల సమస్య అయితే వర్ణనాతీతం. భువనగిరి నుండి గజ్వేల్ వరకు ఎక్కడ సౌకర్యాలు లేకపోవడంతో జగదేవపూర్ ప్రధాన ప్రయాణ ప్రాంగణంలో ఉన్నటువంటి మరుగుదొడ్లు నిరుగుపయోగంగా ఉండడం వలన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలియజేయడమైనది. స్థానికులు స్పందిస్తూ, ఇటువంటి సమస్యలు మళ్లీ తలెత్తకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఇంటర్ లో మెరుగైన ఫలితాలు సాధించిన జోగులాంబ గద్వాల జిల్లా.

### - జిల్లా కలెక్టర్ రిజ్వానా భాషా ఫేక్



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 (ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా విద్యా ర్థులు ఆదివారం వెలువడిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో ప్రతిభ చాటినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ 2025-2026 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలో మొదటి సంవత్సరం రెగ్యులర్ విద్యార్థులు 3,482 మంది పరీక్షలు రాయగా 2161 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. రెగ్యులర్ విద్యార్థులు 62.06 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో మన జిల్లా 18వ స్థానంలో నిలిచినట్లు చెప్పారు. మొదటి సంవత్సరం ఒకేషనల్ విద్యార్థులు మొత్తం 884 మంది పరీక్షలు రాయగా 612 మంది ఉత్తీర్ణత సాధించి 69.23%తో రాష్ట్రంలో నాలుగవ స్థానంలో నిలిచామన్నారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో జిల్లాలో మొత్తం జనరల్ విద్యార్థులు 2994 మంది పరీక్షలు రాయగా, 2186 మంది ఉత్తీర్ణత సాధించి 73.01%తో రాష్ట్రంలో మన జిల్లా 14వ స్థానంలో నిలిచిందన్నారు. ఒకేషనల్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 706 మంది పరీక్షలు రాయగా 532 మంది ఉత్తీర్ణత సాధించి 75.04%తో మన జిల్లా రాష్ట్రంలో 13వ స్థానంలో నిలవడం జరిగిందన్నారు. గత రెండేళ్లతో పోలిస్తే ఈ విద్యా సంవత్సరంలో మెరుగైన ఫలితాలు రావడంతో ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు, డిఐఈఓ హృదయ రాజ్, ఇంటర్ విద్య యంత్రాంగానికి శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు, అధ్యాపకులు వచ్చే ఏడాది కూడా మంచి ఫలితాలు వచ్చేలా తమ కళాశాలలలో విద్యార్థులకు బోధన చేయాలన్నారు. ప్రణాళికతో ముందుకెళితే 2026-2027 విద్యా సంవత్సరంలో ఇంటర్ ఫలితాల్లో మన జోగులాంబ గద్వాల జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపవచ్చున్నారు. ఆ దిశగా ఇప్పటి నుంచే కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఇంటర్మీడి యట్ అధికారులకు, విద్యార్థులకు పిలుపునిచ్చారు.

# అడవిశ్రీరాంపూర్ రైతులతో ప్రసాద్ సీడ్స్ అధికారుల సమావేశం



ముత్తారం,ఏప్రిల్ 12(ప్రజాదర్బార్) ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామంలో ప్రసాద్ సీడ్స్ సంస్థ ఆధ్వర్యంలో రైతులతో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ వినోద్ గారు,టెరిటరీ మేనేజర్ యాగవేందర్ గారు,హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రసాద్ సీడ్స్ సంస్థ గురించి రైతులకు విస్తృతంగా వివరించారు.సంస్థ అందిస్తున్న విత్తనాల నాణ్యత,వాటి ప్రత్యేకతలు,పంటల పెంపకంలో పాటించాల్సిన విధానాలపై అవగాహన కల్పించారు.ముఖ్యంగా ప్రసాద్ సీడ్స్‌లో లభించే వివిధ రకాల విత్తనాలు అధిక దిగుబడి ఇవ్వగలవని తెలిపారు.సరైన పద్ధతుల్లో సాగు చేస్తే రైతులు మంచి లాభాలు పొందవచ్చని సూచించారు.అనంతరం సంస్థ ప్రతినిధులు రైతులతో కలిసి మగ-ఆడి (మేల్-ఫీమేల్) పంట పొలాలను సందర్శించి,పంటల స్థితిగతులను వివరించారు.రైతులు తమ సందేహాలను అడిగి అధికారుల నుండి సమాధానాలు పొందారు.ఈ కార్యక్రమంలో టెరిటరీ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ ఎం.వినయ్ కుమార్ గారు,ఆర్గనైజర్ ఎం.జయప్రకాశ్ రావు గారు,సబ్ ఆర్గనైజర్ సందేలా సదయ్య గారు,ప్రొడక్షన్ సూపర్వైజర్ అలువోజు రాకేష్ గారు,ఫీల్డ్ అసిస్టెంట్స్ గాసిగంటి అభి,రైతులు బైరి శ్రీధర్,మార్తా రాయమల్లు,రాజయ్య,శేరు మల్లేష్,నిమ్మతి రవి,శీలం సతీష్,శీలం రవి,కరక సతీష్,మార్తా హరీష్,కొలిపాక హరీష్,పలువురు రైతులు ప్రసాద్ సీడ్ మేల్-ఫిమేల్ పంట అధిక దిగుబడి రావడం వలన రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

## త్రాగునీటి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి: కౌన్సిలర్..



చేవెళ్ల, ఏప్రిల్ 12 (ప్రజాదర్బార్):త్రాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని 12వ వార్డు కౌన్సిలర్ అత్తెల్లి మనిషా అనంత్ రెడ్డి పేర్కొన్నారు.మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్ 12వ వార్డులో తాగునీటి సమస్య పరిష్కారానికి ఆమె ముందుకొచ్చి, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆదివారం తన సొంత నిధులతో కొత్త బోరును ఏర్పాటు చేయించారు.బోరు ఏర్పాటు వల్ల స్థానికులకు తాగునీటి ఇబ్బందులు తీరనున్నాయని వార్డు ప్రజలు తెలిపారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కౌన్సిలర్‌ను వారు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి, 4వ వార్డు కౌన్సిలర్ బక్కరెడ్డి మాధవి యాదిరెడ్డి,స్థానిక నాయకులు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## బోధన్- జహీరాబాద్ బస్సు సర్వీస్ ప్రారంభం




నిజాంసాగర్ (జుక్కల్) ఏప్రిల్ 12,ప్రజాదర్బార్: బోధన్ డిపో కు చెందిన ఎక్స్ ప్రెస్ బస్ సర్వీస్ బోధన్ నుండి జహీరాబాద్ వరకు ప్రారంభించడం జరిగిందని ఆర్టీసీ అధికారులు ఆదివారం తెలిపారు. బోధన్ బస్టాండ్ నుండి ఉదయం 10 గంటలకు బయలుదేరుతోందని, బాన్సువాడ బస్టాండ్ లో ఉదయం 11 గంటలకు ఉంటుందన్నారు. నిజాంసాగర్ బస్టాండ్ లో ఉదయం 11-30 ఉంటుందన్నారు. నర్సింగ్ రావు పల్లి చౌరస్తా, మాసన్ పల్లి,బాచేపల్లి,నిజాంపేట్, నారాయణఖేడ్ మీదుగా జహీరాబాద్ బస్టాండుకు మధ్యాహ్నం 2 గంటలకు చేరుతుందన్నారు. జహీరాబాద్ బస్టాండ్ నుండి 3 గంటలకు బయలుదేరి నారాయణఖేడ్ కు 5 గంటలకు చేరుకుంటుందన్నారు. నిజాంపేట్,బాచే పల్లి,మాసన్ పల్లి, నర్సింగ్ రావు పల్లి చౌరస్తా మీదుగా నిజాంసాగర్ బస్టాండుకు 6 గంటలకు చేరుకుంటుందన్నారు. నిజాంసాగర్ నుండి బాన్సువాడ,బోధన్ బస్టాండుకు రాత్రి 8 గంటలకు చేరుకుంటుందన్నారు. ప్రయాణికులు బస్సు సర్వీసును సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

## యాదవసంఘం నూతన కార్యవర్గానికి సన్మానం



చిట్యాల ఏప్రిల్ 12 (ప్రజాదర్బార్) చిట్యాల పట్టణంలోని ముత్యాలమ్మ గూడెం యాదవ సంఘం నూతన అధ్యక్షులు ఏర్పుల స్వామి యాదవ్,కార్యదర్శి చింతపల్లి ప్రవీణ్ యాదవ్, కోశాధికారి మద్ది మధు యాదవ్ లు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం రోజు యాదవ సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ సంఘం అభివృద్ధి కోసం సంఘం సభ్యులందరి సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మెండే వెంకన్న,కౌన్సిలర్ ఏర్పుల పరమేష్, ఆగు నరసింహ,తిరుపాల యాదగిరి, దగ్గుల సైదులు,పెద్దగొని లింగస్వామి, ఆగు వెంకన్న,జడల అనిల్, తోటకూరి మహేష్,బొబ్బల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

చేవెళ్ల, ఏప్రిల్ 12 (ప్రజాదర్బార్): ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని 9వ వార్డు కౌన్సిలర్ తాలపల్లి నర్సింలు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని దామరగిద్ద గ్రామంలోని రామాలయ అభివృద్ధికి ఆయన రూ.2.50 లక్షల విరాళాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లోని ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలన్నారు.

ఆలయ అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలకు తనవంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.కౌన్సిలర్ అందజేసిన విరాళంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ విరా ళంతో ఆలయ అభివృద్ధి పనులు మరింత వేగవంతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## గూడెంలో కేటీఆర్‌కు ఘన స్వాగతం



దండేపల్లి, ఏప్రిల్ 12(ప్రజా దర్బార్): దండేపల్లి మండలం గూడెం గ్రామం వద్ద ఆదివారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మంచిర్యాల జిల్లా పర్యటన సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గూడెం గ్రామ శివారుకు చేరుకున్న కేటీఆర్‌కు మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు విజిత్ రావుల అధ్వర్యంలో గజమాలతో, బాణాసంచా పేలుళ్ల మధ్య ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్ తన కాన్వాయ్ ఆపి, వేచి ఉన్న కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించారు. వారితో కరచాలనం చేస్తూ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ పసర్తి అనిల్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్లు తిప్పని లింగన్న,కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మంచిర్యాల బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గాదె సత్యం,మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏసీఆర్స్ భృంగి కళాశాల విద్యార్థుల ప్రభంజనం






వికారాబాద్ జిల్లాప్రతినిధి,ఏప్రిల్12(ప్రజాదర్బార్)వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఏసీఆర్స్ భృంగి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ప్రతిభ కనబరిచారు.ఆదివారం ఇంటర్ ఫలితాలు విడుదల అయ్యా యి.ఇంటర్ ఫలితాలల్లో బృంగీ విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించినట్లు కళాశాల కార్యదర్శి ఏ.ప్రమీల తెలిపారు.ఇంటర్ ఫలితాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు,తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యం శుభాకాంక్షలు తెలిపారు.ఎంపిసి మొదటి సంవత్సరంలో 470 కు గాను 467 మార్కులు బి.లాస్య సాధించింది.జి.అన్విత ఎంపిసి మొదటి సంవత్సరంలో 467 సాదించింది.బైపీసీ మొదటి సంవత్సరంలో షిరిన్ 426 మార్కులు వచ్చాయి.జె.దీపికా రెండవ సంవత్సరంలో 1000 కు గాను 922 వచ్చాయి.సాదియా ఇస్మాయిల్ కు 989 సాధించి ప్రభంజనం సృష్టించారు.కళాశాల డైరెక్టర్ శివప్రసాద్, ప్రిన్సిపల్ మహేందర్ రెడ్డి , అధ్యాపకులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రవిష్కరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్, 12, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాంధీనగర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత వర్గాలకె కాకుండా సబండవర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత నాయకుడని కొనియాడారు, భారతదేశానికి అత్యున్నతమైన రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మహనీయుడని, వారి ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో దళిత సంఘాల మేకల ఎల్లయ్య కాక, జేమ్స్, మీసాల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు రమేష్ మంజిల్కర్ షాకీర్ తదితరులు పాల్గొన్నారు,

## సత్తాచాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

బెజ్జంకి,ఏప్రిల్ 12(ప్రజాదర్బార్): ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ సంవత్సరాల ఫలితాలు ఆదివారం విడుదలయ్యాయి.ఈ ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరం నుండి ఉమేష్ చంద్ర ఎంపీసీ లో 924,లిఖిత బైపీసీ లో 918,సరిత ఒకేషనల్ 816,రమాదేవి హెచ్ఇసి లో 765,మమత సిఇసి నుండి 638 మార్కులు సాధించారు.ప్రథమ సంవత్సరం లో ఒకేషనల్ నుండి అక్షిత 446,ఎంపీసీ శ్రావణి 396,బైపీసీ నుంచి మహేష్ 371 మార్కులు సాధించి ప్రతిభ కనబర్చారు.కళాశాల ప్రిన్సిపాల్ ఏ.దేవస్వామి మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

# రెనే హాస్పిటల్ లో రోబోటిక్ మోకాలి కీలు మార్పిడి చికిత్స యంత్రాన్ని ప్రారంభించిన కెటిఆర్

### లక్కీడ్రా ద్వారా 15 మంది ఉచిత కీలు మార్పిడికి ఎంపిక



ప్రజాదర్బార్, కరీంనగర్ : కరీంనగర్ జిల్లా కేంద్రం లోని రెనే హాస్పిటల్ లో ఉత్తర తెలంగాణలోనే మొట్టమొదటిసారిగా రోబోటిక్ మోకాలు కీలుమార్పిడి చికిత్స యంత్రాన్ని ఆదివారం రెనే హాస్పిటల్లో వాలిస్ కంపెనీకి చెందిన సుమారు ఐదు కోట్ల విలువ చేసే అత్యాధునిక రోబోటిక్ సర్జరీ యంత్రాన్ని మాజీ మంత్రి,సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ ఇలాంటి అత్యాధునిక వైద్య సదుపాయాలను జిల్లా కేంద్రాల్లో కూడా అందుబాటులోకి తెచ్చిన రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డా.బంగారి స్వామి, డా.రజనీ ప్రియదర్శిని ల అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ డా.బంగారి స్వామి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తన తల్లి తండులైన కీర్తి శేషులు బంగారి లక్ష్మి, మైసయ్య పేరుపై ప్రతి సంవత్సరం సుమారు యాభై లక్షల రూపాయల విలువగల సర్జరీలను తన సతీమణి డా.రజని ప్రియదర్శిని ఉచితంగా చేయడం జరుగుతుందని తెలిపారు..

## ప్రతి ఇంటికి తాగునీరు అందించడమే లక్ష్యం

### మాచిరెడ్డిపల్లి సర్పంచ్ వడ్డే వెంకన్న



నాగారం ప్రజాదర్బార్: (ఏప్రిల్ 12) ప్రతి ఇంటికి తాగునీరు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు మాసిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ వడ్డే వెంకన్న. మండల పరిధిలోని మాసిరెడ్డిపల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా కొన్ని కాలనీలకు తాగునీరు అందించడానికి పైపులైన్లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అది గమనించిన సర్పంచి వడ్డే వెంకన్న తాగునీటి సమస్య పరిష్కారానికి నూతన పైపులైను నిర్మాణం చేపట్టారు.అందుకొరకు గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి తను కూడా స్వయంగా పనిచేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. పైపులైను తీసి పైపులు వేసి ఇంటింటికి నూతన నల్ల కనెక్షన్ ఇప్పించారు. దీంతో గత కొన్ని సంవత్సరాలుగా తాగనీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న బీసీ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు మంచినీటి సౌకర్యం కల్పిస్తూ ఆడబిడ్డల కష్టాలకు చెక్ పెడుతూ తాగునీరు కోసం దూరం వెళ్లే పని లేకుండా ఇంటి ముందే కుళాయిలు ఏర్పాటు చేయడంతో సర్పంచ్ వడ్డె వెంకన్నను గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భవిష్యత్తులో తాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు శాశ్వతంగా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామ ప్రజలు నీటి వృధాను తగ్గించి నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది వడ్డే యాదగిరి, ఈదుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో సత్తా చాటిన గురుకుల విద్యార్థులు. మండల టాపర్ గా గురుకుల పాఠశాల విద్యార్థిని వినీల



నడిగూడెం ప్రజా దర్బార్ న్యూస్;ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాలలో నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు నూరు శాతం ఫలితాలను సాధించారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ గ్రూపుల విద్యార్థులంతా ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరం విద్యార్థులు 38 మంది పరీక్షలు రాసి అందరూ ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ సంవత్సరం బైపిసి లో 39 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 39 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం బైపీసీలో 39 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై అందరూ ఉత్తీర్ణులై నూరు శాతం ఫలితాలను సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీ విద్యార్థిని ఎస్. వినీల 1000 మార్కుల గాను 979 మార్కులు సాధించి మండల స్థాయిలో టాపర్గా నిలిచారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని ఎ. కీర్తన 1000 మార్కులకు గాను 978 మార్కులు సాధించి మండల స్థాయిలో టాపర్ గా నిలిచారు. ఎం. సంధ్య 973 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీ బాలిక ఎం. వైష్ణవి 960 మార్కులు సాధించారు.అదేవిధంగా ప్రథమ సంవత్సరం ఎంపీసీలో డి .లాస్య 470 మార్కులకు గాను 461 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో టీ. సిరి 470 మార్కులకు గాను 459 మార్కులు సాధించి ముందు వరుసలో నిలిచారు. ప్రథమ సంవత్సరం బైపిసి లో ఎం. కీర్తన 440 మార్కులకు 435 మార్కులు సాధించి ముందు వరుసలో నిలిచారు. ఎన్. ఇందు 434 మార్కులు, మరో బాలిక పి. శ్రీజ 434 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. గత విద్యా సంవత్సరంలో కూడా నడిగూడెం గురుకుల బాలికలు ఇంటర్మీడియట్లో నూరు శాతం ఫలితాలు సాధించి తిరిగి ఈ సంవత్సరం కూడా నూరు శాతం ఫలితాలను పొంది మండల స్థాయిలో టాపర్లుగా నిలిచారు. టాపర్లుగా నిలిచిన బాలికలను, మంచి మార్కులు సాధించిన బాలికలను ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, లెక్చరర్లు, ఉపాధ్యాయులు ఆదివారం అభినందించారు. అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. గురుకుల కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. లెక్చరర్లు అహర్నిశలు శ్రమించి మంచి విద్యాబోధన చేసి విద్యార్థులంతా ఉత్తీర్ణులు అయ్యేందుకు, మండల టాపర్లుగా నిలిచేందుకు కృషిచేసిన లెక్చరర్లను ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి అభినందించారు. నూరు శాతం ఫలితాలు సాధించడం పట్ల స్వీట్లు పంపిణీ చేశారు.

## రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి రావాలని రాజాశ్యామల యాగం

మునుగోడు ఏప్రిల్ 12 (ప్రజాదర్బార్ ) మునుగోడు మండల కేంద్రంలోని శివరామ క్షేత్ర ఆలయంలో ఆదివారం మునుగోడు శాస్త్రు సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి రావాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిలి నాగరాజు అధ్వర్యంలో మండల నాయకులందరు కలిసి లిరాజ శ్యామల యాగంలి నిర్వహించారు... ఉదయం పుణ్యస్నానం ఆచరించి నియమ నిష్ఠలతో భక్తి శ్రద్దలతో యాగం పై కూర్చుని సుమారు నాలుగున్నర గంటలు ఏక దాటిగా మంత్రోచ్చారణలతో యాగాన్ని పూర్తిచేసారు...అనంతరం యాగనిర్వాహకులకు వేద ఆశీర్వచనం చేసి యాగ ఫలాన్ని వివరించారు. మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్వాయి జితేందర్ రెడ్డి, పాల్వాయి చెన్నారెడ్డి, బీసం విజయ్, జంగిలి నాగరాజు,మునుగోడు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆరెళ్ల సైదులు, మక్కెన అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన చిట్టిపోలు యాదగిరి



హాలియా (ప్రతినిధి) ఏప్రిల్ 12(ప్రజాదర్బార్):– అమీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో అమీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయటం జరిగింది. అమీర్ అలీ ఫౌండేషన్ చైర్మన్ అమీర్ అలీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా నల్గొండ జిల్లా రైస్ మిల్లర్ అసోషియ్యాషన్ గౌరవ అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి హాజరై చలివేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అదేవిదంగా చల్లటి మజ్జిగ ను ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ వేసవిలో ఎండలు ఎక్కువ కావడం ద్వారా వేడిమికి ప్రజల దహన్ని తీర్చడానికి ఉపశమనం కొరకు చలివేంద్రం ఏర్పాటు చేయటం అభినందనీయం అని అన్నారు. అంతేకాకుండ చలికాలంలో రాత్రివేళలో బస్టాండ్ లలో,రోడ్డు సైడ్ ఉండే యాచాకులకు దుప్పట్లు అందించటం, ఆపదలో ఉన్న పేద కుటుంబానికి నిత్యావసర సరుకులు అందించటం లాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న అమీర్ అలీ తోపాటు ఫౌండేషన్ సభ్యులను చిట్టిపోలు యాదగిరి అభినందించారు.ఈ కార్యక్రమం లో అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ పెలపూడి బాలకృష్ణ,ఆరో వార్డు కౌన్సిలర్ ఏసురాజు,ఐఎన్టియుసి నియోజకవర్గ అధ్యక్షుడు అన్వరుద్దీన్, యండి అబ్రార్ మొహినుద్దీన్, కట్ట మనోహర్,గార్లపాటి మహేష్ మంచుకొండ వెంకన్న, మంచుకొండ ప్రభాకర్,అమీర్ అలీ ఫౌండేషన్ సభ్యులు గౌస్ బాబా,కొండల్, ఖాజా మైను,రషీద్,యూసుఫ్, గఫ్ఫార్,తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్, 12, ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం భగత్ సింగ్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనం లో మనమందరం ఒక కుటుంబ సభ్యులగా ఒకరికి ఒకరు తోడై సహాయం చేసుకుందామని సమ్మేళనంలో చిన్న పెద్ద బేధము తేడా లేకుండా అందరూ సమానమేనని ఆత్మీయ సమ్మేళనంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా సమ్మేళన సభ్యులందరూ కలిసికట్టుగా ముందుకు వచ్చి సహాయం చేస్తామన్నారు ఆత్మీయ సమ్మేళనంలో సభ్యులుగా చేరాలంటే ఎవరైనా ఎప్పుడైనా ఏ షరతులు లేకుండా చేరవచ్చు అని తెలిపారు ఈ సందర్భంగా భగత్ సింగ్ నగర్ మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు.పంగ రాజు ఎన్నుకోబడిన సందర్భంగా ఆత్మీయ సమ్మేళన సంఘం సభ్యులు ఆధ్వర్యంలో గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి వారిని శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో సామ్రాట్ పచారి శ్రీనివాస్ సుభాష్ రామ్ చంద్రారెడ్డి నాగ కుమార్ రాజు లక్ష్మమ్మ సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు,

## అడవిదేవులపల్లి కేజీబీవీ జూనియర్ కళాశాలలో 100% ఉత్తీర్ణత




అడవిదేవులపల్లి ఏప్రిల్ 12 ప్రజా దర్బార్:అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ కంప్యూటర్ సైన్స్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచారని ఎస్ఓ నాగలక్ష్మి అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ ప్రథమ సంవత్సరంలో పరీక్షకు హాజరైన ఇద్దరు విద్యార్థినులు ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించి,కళాశాలకు 100 శాతం ఫలితాన్ని అందించారన్నారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు?కె.నాగేశ్వరి 500 మార్కులకు 463 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. ఎస్.రాధిక 500 మార్కులకు 446 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు.వొకేషనల్ కోర్స్ లో విద్యార్థులు 'ఏ' గ్రేడ్‌లో పాస్ అవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థుల కఠోర శ్రమ,క్రమ శిక్షణే ఈ విజయానికి కారణమన్నారు.పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు అడవిదేవులపల్లి కేజీబీవీ కళాశాలలో ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ ఆసక్తి గల విద్యార్థులు త్వరగా 7780648 942 నెంబర్ ను సంప్రదించి అడ్మిషన్ పొందాలని ఎస్ఓ నాగలక్ష్మి కోరారు.

## ఇంటర్ ఫలితాల్లో బింగిదొడ్డి విద్యార్థి ప్రతిభ - 470 కి 467 మార్కులు సాధించిన సాయి చరణ్:



అయిజ ఏప్రిల్ 12,(ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ పరిధిలోని బింగిదొడ్డి గ్రామానికి చెందిన ఉప్పరి సాయి చరణ్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో సాయి చరణ్ 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి అందరి దృష్టిని ఆకర్షించాడు. బొల్లెర డ్రైవర్‌గా పనిచేస్తున్న ఉప్పరి వీరేష్ కుమారుడైన సాయి చరణ్, సాధారణ కుటుంబ నేపథ్యం నుండి వచ్చినప్పటికీ, చదువుపై ఉన్న మక్కువతో కష్టపడి చదివి ఈ ఘనత సాధించాడు. ఈ సందర్భంగా సాయి చరణ్ తల్లిదండ్రులను, అతడిని గ్రామస్థులు మరియు బంధుమిత్రులు అభినందనలతో ముంచెత్తుతున్నారు. విద్యార్థి సాధించిన ఈ విజయం గ్రామానికి గర్వకారణమని వారు కొనియాడారు.

## ఇంటర్ ఫలితాల్లో మల్యాల మోడల్ స్కూల్ విద్యార్థినుల ప్రభంజనం

కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్12(ప్రజాదర్బార్):మండలంలోని మల్యాల ఆదర్శ పాఠశాల విద్యార్థినులు ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు.మోడల్ స్కూల్లో చదువుతున్న విద్యార్థినులు 470 మార్కులకుగాను మద్రి అన్విత 456,మద్రి అక్షిత 455 మార్కులు సాధించి అందరి మన్ననలు పొందారు.రెండో సంవత్సరంలో కూడా వీరు ఉత్తమ ఫలితాలు సాధించాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించారు.మొదటి సంవత్సరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులను కాలేజ్ ప్రిన్సిపాల్ అనుముల పోచయ్య,సిబ్బంది, అధికారులు,ప్రజా ప్రతినిధులు,పిల్లల తల్లిదండ్రులు,గ్రామస్తులు, పలువురు హర్షం వ్యక్తం చేశారు.అన్విత,అక్షయలకు వారు అభినందనలు,శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
Monday, April, 13, 2026

## అంబేద్కర్ విగ్రవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్,12, రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్ నందానగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఎంపీ ఈటెల రాజేందర్ , బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిధిగా హాజరై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయం అందరికీ అందాలి అదే ప్రజాస్వామ్యానికి ప్రాణం అంటూ ప్రజా స్వామ్య విలువాలను చాటిన మహోన్నత వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మేకల ఎల్లయ్య, జల్ద లక్ష్మీనాథ్, నర్సింగ్ రావు, శ్రీనివాస్ గౌడ్, మీసాలసత్యనారాయణ, పోచయ్య, ఖాజా మియా, శ్యామ్, డివిజన్ ప్రెసిడెంట్ ఎర్వ శంకరయ్య, కార్తీక్ గౌడ్, నవీన్, తిమ్మయ్య, బాలు నేత, పాషా భాయ్, గౌస్, యాదిగిరి, అబ్దుల్ ఖాదర్, అల్లావుద్దీన్, రమ్మీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం

పినపాక, ఏప్రిల్ 12, ప్రజాదర్బార్:పినపాక మండలం సీతారాంపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పెద్దమ్మ తల్లి ఆశీస్సులు అందించారు. గ్రామాభివృద్ధి, ప్రజల సుఖసంతోషాల కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం సర్పంచ్ అనిత, స్థానిక సెక్రటరీ ఉపేందర్, పినపాక మండల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

### -నేను గ్యారెంటీ ఇస్తా..- చిన్న గ్రామాల్లో 50 ఎకరాలు పెద్ద గ్రామాల్లో 100 ఎకరాలు సాగు చేయాలి..- సర్పంచులు ప్రత్యేక చొరవ చూపాలి..- అంతర పంటలు సాగు చేసుకోవచ్చు.. వ్యవసాయ పనిముట్లు అవసరమున్న రైతులు దరఖాస్తు చేసుకోండి.. అదనంగా మంజూరు చేయించి ఇప్పిస్తా:మంత్రి పొన్నం ప్రభాకర్







ప్రజాదర్బార్,కరీంనగర్/చిగురుమామిడి : రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలనీ, గ్రామ గ్రామానా పెద్ద ఎత్తున ఈ పంటను సాగు చేయాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పూర్ణం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆయిల్ ఫామ్ పంట పండించడం ద్వారా రైతులు అధిక లాభాలు సాధించవచ్చని ఈ విషయంలో నేను గ్యారంటీ ఇస్తానని స్పష్టం చేశారు. ఆదివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రాయితీపై వ్యవసాయ పనిముట్లు, యంత్రాలను మంత్రి రైతులకు పంపిణీ చేశారు. 24 మంది రైతులకు 40.80 లక్షల రూపాయల విలువైన అధునాతన వ్యవసాయ పనిముట్లను అందజేశారు. 15 రోటావేటర్లు, బెయిలర్లు, పవర్ స్ప్రేయర్లు, తదితర పరికరాలు ఇందులో ఉన్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చిన్న గ్రామంలో 50 ఎకరాలు పెద్ద గ్రామంలో 100 ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగును చేపట్టాలని సూచించారు. పెద్ద ఎత్తున ఈ పంటను సాగు చేయడం వల్ల మంచి లాభాలు పొందవచ్చని అంతర పంటలు కూడా వేసుకోవచ్చని తెలిపారు. అత్యధికంగా ఈ పంటను సాగు చేసే గ్రామాలను మరింత పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తామని చెప్పారు. నంగునూరు మండలం నర్మెట్టలో ఆయిల్ ఫ్యాక్టరీని ఇటీవల ప్రారంభించుకున్నామని అక్కడ కొనుగోలు చేపడతారని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగులో అశ్వరావుపేట ఆదర్శంగా నిలుస్తున్నదని తెలిపారు. వ్యవసాయ పనిముట్లు అవసరం ఉన్న రైతులు వ్యవసాయ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారుల ద్వారా ప్రతిపాదనలు వచ్చిన వెంటనే అదనంగా పరికరాలు మంజూరు చేయించి రైతులకు అందిస్తామని మంత్రి పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ తరుపున చాలా సంవత్సరాల తరువాత ప్రజా ప్రభుత్వంలో పనిముట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గడ్డి మోపులు కట్టే బేయిలర్లు ఎక్కువగా అవసరం ఉన్నాయని చెబుతున్నారు. కేంద్రాలు ప్రారంభించామని, పంటను చేసేందుకు వ్యవసాయ భూమిని చూస్తున్నానని తెలిపారు. అనుకూలంగా దొరుకుతే పంటను సాగు చేస్తానని పేర్కొన్నారు. 5 ఎకరాల పైన ఉన్న వారు ఆయిల్ ఫాం సాగు చేయాలనీ కోరారు. ఆయిల్ ఫాం సాగు వల ప్రకృతి ఇబ్బందులు, కోతుల సమస్యతో పాటు ఏ ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. దానిపై నర్మెట్ట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ విజిట్ చేయాలని సూచించారు. గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా సాగునీటి కాలువల నిర్మాణానికి అందరూ సహకరించాలని పేర్కొన్నారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ పై సమావేశం జరిగిందనీ.. త్వరలోనే కాలువల పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే పేమెంట్ ఇప్పిస్తామని అందరూ కాలువల నిర్మాణా నికి అవసరమైన భూములు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.. అదేవిధంగా కొత్తపెల్లి నుంచి హుస్నాబాద్ కు ఫోర్ లైన్ రోడ్ నిర్మాణ పనులకు అందరూ సహకరించాలని కోరారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆలస్యం చేయకుండా వెంటవెంటనే అందిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే, ఆర్డిఓ కే మహేశ్వర్ సర్పంచ్ ఆకవరం భవానీ, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి తహసిల్దార్ రమేష్, ఎంపీడీవో విజయ్ కుమార్, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు , అధికారు లు తదితరులు పాల్గొన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలో ఉన్నత పాఠశాల ప్రాంగణంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు కోసం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్థలా న్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధునా తన సౌకర్యాల తో 4 ఎకరాల విస్తీర్ణంలో 1-12 తరగతి వరకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను చేయనున్నామని తెలిపారు. ఈ నేపథ్యం లో స్థలాన్ని పరిశీలించిన ట్లు చెప్పారు. పాఠశాల ప్రాంగణం లోనే ప్రైమరీ, హైస్కూల్, జూనియర్ కాలేజీ ఉండేలా చర్యలు తీసుకుం టామని తెలిపారు. స్థలానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్థలంపై అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులకు తెలంగాణ పబ్లిక్ స్కూల్లో విద్యను అందిస్తామని మంత్రి పేర్కొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ సముదాయాల్లో షాపుల వేలం అమ్మకాలను ఆపాలి

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్,12, డబుల్ బెడ్ రూమ్ గృహ సముదాయాల్లో ఉన్న షాపుల వేలం అమ్మకాలను ఆపాలని దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో అన్ని బ్లాకులలో నివాసితులతో కలిసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు ఈ కార్యక్రమంలో. సిపిఎం దుండిగల్ గండిమైసమ్మ మండల కార్యదర్శి బొడిగె లింగస్వామి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కీలుకాని లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో నిర్మించిన 16 డబుల్ బెడ్ రూమ్ కాలనీలలో 992 వాణిజ్య సముదాయాలను వేలం పద్ధతిలో విక్రయించడానికి ఈ నెల 15వ తారీకు నుండి 17వ తారీకు వరకు కీసర మల్కాజ్గిరి ఆర్డిఓ కార్యాలయాల్లో బహిరంగ వేలం నిర్వహించుటకు ప్రభుత్వం పూనుకుందని ఇదే జరిగితే డబుల్ బెడ్ రూమ్ కాలనీ ల్లో నివాసం ఉంటున్న ప్రజలపై భారం పడుతుందని ప్రజా ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ప్రభుత్వం చర్యలు ఉన్నాయని ఇప్పటికే కనీస వసతులు సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతా ఉంటే సమస్యలు పరిష్కరించకపోగా ప్రభుత్వం ఆర్థిక వనరులు సమకూర్చుకోవడానికి షాపుల వేలం అమ్మడానికి పూనుకుందని ఈ అమ్మకాలను డబుల్ బెడ్ రూమ్ వాసులు పూర్తిగా వ్యతిరేకిస్తున్న ప్రభుత్వం మాత్రం వేలం అమ్మకాలకు సిద్ధపడిందని. ఈ వేలం పాటలను వ్యతిరేకిస్తూ ఆర్డీవో కార్యాలయాల్లో జరిగే బహిరంగ వేలాన్ని



అడ్డుకోవాలని. లేనిపక్షంలో డబుల్ బెడ్ రూమ్ కాలనీలలో నివసించే ప్రజలపై భారం పడుతుందని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచన చేసి బహిరంగ వేలాన్ని ఆపి డబుల్ బెడ్ రూమ్ కాలనీ అసోసియేషన్లకు షాపులు అప్ప చెప్పాలని. అసంపూర్ణంగా ఉన్న పనులకు. మరమ్మత్తు లకు డబుల్ బెడ్ రూమ్ కాలనీలా అభివృద్ధి కి బడ్జెట్లో నిధులు కేటాయించి ప్రజలపై భారాన్ని నివారించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు. పసుల అంజయ్య. వీరమల్లు జగదీష్. బ్లాక్ అధ్యక్షులు మహిళా నాయకురాళ్ళు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

## హిందూ ఐక్యతను బలోపేతం చేయడం, సాంప్రదాయ విలువలను పరిరక్షించడమే లక్ష్యంగా హిందూ సమ్మేళనం

### -ఈనెల 19 న సాయంత్రం బుద్వేల్ శ్రీ శివాంజనేయ స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో నిర్వహణ - ముమ్మర ఏర్పాట్లు చేస్తున్న వైనం -పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావాలని నిర్వాహకుల పిలుపు

రాజేంద్రనగర్,ఏప్రిల్ 12 (ప్రజాదర్బార్)హిందూ ఐక్యతను బలోపేతం చేయడం,సాంప్రదాయ విలువలను పరిరక్షించడం లక్ష్యంగా రాజేంద్రన గర్ సర్కిల్ బుద్వేల్లో ఈ నెల 19న సాయంత్రం 5:30 గంటలకు శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో హిందూ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరుగుతుందని సమ్మేళన కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి సమ్మేళన కమిటీ అధ్యక్షులు బి.కుమార్, ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులు సి. చంద్రమౌళి గౌడ్,బండారి బాలకృష్ణ వివరాలు వెల్లడించారు. హిందూ సమాజంలో ఐక్యత, పరస్పర సహకారం,సాంస్కృతిక పరిరక్షణపై అవగాహన కల్పించడం ఈ సమ్మేళనం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ శంకర్ స్వామీజీ (శ్రీమాణికేశ మహాసంస్థానం, దామర్చేడ్),తెలంగాణ సాదు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మర్షి రేవల్లి రాజుశర్మ(చండీ ఉపాసకులు,భక్తి టీవీ కోటి దీపోత్సవ ప్రధాన పురోహితులు),ముఖ్య వక్త డాక్టర్ వేద ప్రకాష్,మహిళా వక్త జి.ప్రసన్నలక్ష్మి తదితర ప్రముఖులు పాల్గొని హిందూ ధర్మ పరిరక్షణ,సంస్కృతి గొప్పతనం,యువత బాధ్యతలపై ప్రసంగాలు చేయనున్నారు. సమ్మేళనానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. భద్రతా చర్యలు,పార్కింగ్ సదుపాయాలు,తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్ర



మాన్ని శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ నేపథ్యంలో బుద్వేల్తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులకు హిందూ సమ్మేళన ఆహ్వాన పత్రికను అందజేశారు. కోరని శ్యామ్,కోరని నరేందర్,దేవులపల్లి భాస్కరరావు, ఓగిరాల హరికిషన్,ఎం.సురేష్, రమేష్,రిపోర్టర్ రామకృష్ణ, రాజేందర్,నర్సింగ్ రావు, దయానంద్, సమ్మేళనం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో జిల్లా విద్యార్థుల ప్రతిభ.. ...శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్, ఏప్రిల్ 12(ప్రజాదర్బార్, ప్రతినిధి) ఇంటర్ పరీక్ష ఫలితాలలో జిల్లా విద్యార్థులు ఘనమైన ప్రతిభ కనబరిచారని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో, నిర్మల్ జిల్లా, 62.93 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్ర స్థాయిలో 12 వ ర్యాంక్, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 73.43 శాతం ఉత్తీర్ణతో 13 వ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడం పై కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఈ సందర్భంగా ఆమె శుభాకాంక్షలు తెలిపారు. మున్ముందు పై తరగతుల్లో మరింత కష్టపడి చదివి, ఉన్నతంగా నిలవాలని ఆకాంక్షించారు. అనుత్తీర్ణులు అయిన విద్యార్థులు బాధపడకూడదని, మరింత కష్టపడి చదివి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా కృషిచేసిన ఉ



పాధ్యాయులు, తల్లిదండ్రులకు కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరింత మంచి ఫలితాలు సాధించి జిల్లాను రాష్ట్రస్థాయిలో మంచి స్థానంలో నిలపాలని అప్రకటన ద్వారా తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో స్టేట్ ర్యాంకులతో సత్తా చాటిన భాషిత జూనియర్ కళాశాల విద్యార్థులు,







ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్, 12,రాష్ట్ర ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఐడిపియల్ క్రాస్ రోడ్స్లోని భాషిత జూనియర్ కళాశాల రికార్డు స్థాయి మార్కులతో ప్రభంజనం సృష్టించింది. విద్యా రంగంలో సరికొత్త ప్రమాణాలను నెలకొల్పుతూ, స్థాపించిన తొలి ఏడాదే అనుభవజ్ఞులైన సంస్థలకు దీటుగా విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. అంకితభావంతో కూడిన బోధన, క్రమశిక్షణతో కూడిన శిక్షణే ఈ విజయానికి నాంది అని కళాశాల నిరూపించింది.

రాష్ట్ర స్థాయి మార్కులతో మెరిసిన టాపర్స్

ఎం.పి.సి విభాగంలో ప్రియ కేతన సాయి, ఎం. హన్విక్ 464/470 మార్కులతో స్టేట్ టాపర్లుగా నిలవగా, శిల్పిత హిమాని (463), షేక్ దియా (462), అను మేఘన రెడ్డి (461), చార్విక్ (461) అత్యుత్తమ మార్కులు సాధించారు. బై.పి.సి విభాగంలోనూ దీపికా రాజ్ (433/440), విజయ్ చౌదరి (431), బాలాజీ (428) మార్కులతో తమ మేధస్సును చాటుకున్నారు.

యాజమాన్యం హర్షం - తల్లిదండ్రులకు సత్కారం

ఈ చారిత్రాత్మక విజయం సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఛైర్మన్ డాక్టర్ దాయక సత్యనారాయణ, కరస్పాండెంట్ తాటిచర్ల శైలజ, డైరెక్టర్ టి. హేమలత పాల్గొని విద్యార్థులను అభినందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యను అందిస్తూ, ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ వహించడం వల్లే ఈ ఘనత సాధ్యమైందని కొనియాడారు.

ముఖ్యంగా, స్టేట్ ర్యాంకులు సాధించిన టాపర్స్ యొక్క తల్లిదండ్రులను కళాశాల యాజమాన్యం వేదికపైకి ఆహ్వానించి, వారిని ఘనంగా సత్కరించింది. తమ పిల్లల విజయంలో తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో విలువైనదని యాజమాన్యం ఈ సందర్భంగా పేర్కొంది. ఉజ్వల భవిష్యత్తుకు బాటలుకేవలం అకడమిక్ మార్కులే కాకుండా ఐఐటీ-జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షల్లో విద్యార్థులను విజేతలుగా తీర్చిదిద్దడమే భాషిత లక్ష్యమని డైరెక్టర్ టి. హేమలత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని విజయోత్సాహాన్ని జరుపుకున్నారు.

## కార్మిక సమస్యలపై యాజమాన్యానికి కనువిప్పు కలగదా...

### -కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ

బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ ఏప్రిల్ 12:కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రిలేదీక్షలు చేస్తున్నా ఐటీసీ యాజమాన్యానికి కార్మికుల సమస్యలపై కనువిప్పు కలగడంలేదని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, బల్లెం నాగయ్య, ఎండీ యాకూబ్పాషాలు హెచ్చరించారు. ఆదివారం 18వ రోజుకు చేరిన దీక్షా శిబిరంలో ఎస్. లక్ష్మి, కె.రాణి, కె.పద్మ, ఎం.పద్మలు కూర్చోగా ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జలీలాఖాన్, ఐఎన్టీయూసీ నాయకులు పాల్గొని కాంట్రాక్టు కార్మికులకు మద్దతు పలికి వారి న్యాయమైన కోర్కెలు యాజమాన్యం తీర్చాలని డిమాండ్ చేశారు. జేఏసీ దీక్షలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని కార్మికుల న్యాయమైన కోర్కెలు పరిష్కరించేంతవరకు అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా జేఏసీ బాధ్యులు మాట్లాడుతూ 13వ వేతన ఒప్పందంలో పెండింగ్ సమస్యలు పరిష్కారం కాకుండానే కాలం ముగిసిపోయిందని, అయినా నేటికీ ఆ సమస్యలు పరిష్కారం కావడంలేదని దీక్షలు చేస్తున్నా ఐటీసీ యాజమాన్యానికి కార్మికులపై కనికరం కలగడంలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా కార్మిక




సంఘ నాయకులను చర్చలకు పిలిచి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించని పక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. శిబిరంలో జేఏసీ సభ్యులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## ఆ ఆఫీసులో ఏజెంట్లదే హవా...

# ఏజెంట్లు ఓకే అంటే లైసెన్స్ ఇష్యూ

**- స్వతంత్రంగా ఆన్లైన్లో అప్లై చేసుకున్న వారికి నో లైసెన్స్ నో కాగితాలు- 100 మీటర్ల డ్రైవింగ్ తోనే లైసెన్స్ జారీ - ఆ ఆఫీస్ లో 20 మంది కంటే ఎక్కువ ఏజెంట్లు - నేరుగా వెళితే వాహనదారులు వేచి చూడాల్సిందే - ఏజెంట్ల ద్వారా వెళితే సులువుగా పనులు- ఈ వ్యవస్థను మార్చాలంటున్న వాహనదారులు**






మిర్యాలగూడ ఏప్రిల్ 12 (ప్రజా దర్బార్):–రవాణా శాఖ కార్యాలయాల్లో వాహనదారుల సేవలన్నీ ఆన్లైన్ చేసినట్లు ప్రభుత్వం చెబుతున్న... కార్యకలాపాలు మాత్రం ఏజెంట్ల ద్వారా వారి కనుసన్నలలోనే సాగుతున్నాయని వాహనదారులు చర్చించుకుంటున్నారు. నేరుగా వెళ్లే వాహనదారులు పనుల కోసం గంటల తరబడి నిరీక్షించాల్సి రావడం తీర తమ వంతు వచ్చిన కొర్రీలతో అధికారులు తిరస్కరించడం పరిపాటిగా మారిందని వాపోతున్నారు. దీంతో డబ్బులు పోయిన పరవాలేదు అని పని తొందరగా ముగుస్తుందని వాహనదారులు ఏజెంట్లను ఆశ్రయిస్తున్నారు.

ఫలితంగా వీరి దందా మూడు పూలు... ఆరు కాయలు అన్న చందంగా వెలుగుతుంది. ఏళ్లుగా ఆర్టిఏ కార్యాలయాలలో ఏజెంట్ల కార్యకలాపాలు జరుగుతున్నప్పటికీ అధికారుల తనకి సమయానికి రెండు మూడు రోజులు ఆఫీసుకు దూరంగా ఏజెంట్లు ఉంటారు. ఆపై షర మామూలుగానే కార్యకలాపాలు సాగిస్తుండడం పరిపాటిగా మారింది. ఈ వ్యవహారం అంతా మిర్యాలగూడ ఆర్టీఏ ఆఫీసులో జరుగుతున్నప్పటికీ పై అధికారులు మాత్రం చర్యలు తీసుకోకపోవడం పై ఆంతర్యం ఏమిటోనని వాహనదారులు గుసగుసలాడుతున్నారు. ద్వి చక్ర వాహనదారుడు లైసెన్సు పొందాలంటే ఆర్టిఏ ఆఫీసు ఆవరణలో 8 ఆకారంలో డ్రైవ్ చేస్తూ కాళ్ళను నేలపై పెట్టకుండా బ్యాలెన్స్ చేయాలి. ఫోర్ వీలర్ లైసెన్సు పొందాలంటే ఆర్టిఏ ఆఫీస్ ఆవరణలో ఎ (హెచ్ ), ూ (ఎస్ ) ట్రాక్లో డ్రైవ్ చేయాలి రివర్స్ చేయాలి వాహనాన్ని పార్కింగ్ చేయాలి కొన్నిచోట్ల హిల్ స్టార్ట్ కూడా ఉంటుంది దీంతోపాటు ట్రాఫిక్ సిగ్నల్స్డ సైన్ బోర్డ్స్ పాటించాలి. సడన్ బ్రేక్ లేదా జరుకు ఇవ్వకూడదు. గేర్ సరిగ్గా మార్చాలి. ఇంజన్ ఆఫ్ కాకుండా డ్రైవ్ చేయాలి. ఇండికేటర్లు తప్పనిసరిగా ఉపయోగించాలి. సేఫ్ డ్రైవింగ్ చూపాలి. కానీ ఇవేవీ లేకుండా మిర్యాలగూడ ఆర్టిఏ ఆఫీసులో లైసెన్సును జారీ చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాధారణంగా లైసెన్సు పొందాలంటే వాహనదారుడు రోడ్డు నియమ నిబంధనలకు అనుగుణంగా అవగాహన పొంది డ్రైవింగ్ టెస్ట్లో ప్రావీణ్యం పొందితేనే లైసెన్సును జారీ చేస్తారు . కానీ మిర్యాలగూడ ఆర్టీఏ ఆఫీసులో దీనికి విరుద్ధంగా ఉంది.

100 మీటర్ల స్టేట్ రోడ్డులో వాహనం నడిపితే లైసెన్సు జారీ చేస్తున్నారు ఆర్టిఏ ఆఫీసర్. అది కూడా ఏజెంట్ల కను సన్నలలోనే జరుగుతుంది. రోడ్డు భద్రత నియమాలు తెలవని వారికి ఆర్టిఏ ఆఫీసులలో ఏజెంట్ల ను నమ్మి వారి దగ్గర డబ్బులు వసూలు చేస్తూ లైసెన్సులు జారీ చేయడంతోనే ప్రమాదాలకు ప్రధాన కారణమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా వాహనదారుల లైసెన్సు జారీ విషయాలలో రోడ్డు భద్రతా నియమాలు డ్రైవింగ్ పై పూర్తి అవగాహన ఉన్నవారికి లైసెన్సులను జారీ చేయాలని ప్రజలు కోరుతున్నారు. వాహనదారులకు కొత్త లైసెన్సు రెన్యువల్ రిజిస్ట్రేషన్ వాహన పన్ను ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇలా ఏది కావాలన్నా వీరిని ఆశ్రయిస్తేనే త్వరగా పనులు పూర్తవుతున్నాయి. క్యూ లైన్ లో నిల్చవలసిన అవసరం లేకుండా అన్ని పనులు చక చక జరుగుతుండడంతో వాహనదారులు వీరిని ఆశ్రయిస్తున్నారు. అధికారులు కూడా దరఖాస్తులపై కోడ్ ఆధారంగా ఏజెంట్ల ద్వారా వచ్చిన వైతే అభ్యంతరాలు తెలపకుండా పని పూర్తి చేస్తున్నారని స్వతంత్రంగా ఆన్లైన్ చేసుకున్న వారిని పదేపదే ఆఫీసు చుట్టూ తిప్పుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

## జీవో నంబర్ 11 ప్రకారం

# కనీస వేతనాలు చెల్లించాలి

**-విద్యుత్ శాఖ ఉద్యోగుల సమ్మెలో పాల్గొని మద్దతు తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి-ఆర్టిజన్, కార్మికుల డిమాండ్లపై ఆందోళన**



తొర్రూరు ఆర్ సి ఇన్చార్జి ఎన్ పుష్ప ఏప్రిల్ 12 (ప్రజాదర్బార్): విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిసన్, అన్మ్యాన్డ్, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తొర్రూరు డిపో ఎదురుగా ఉన్న కరెంట్ ఆఫీస్ కార్యాలయ ఆవరణలో ఆదివారం విద్యుత్ యూనియన్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగతుండగా పాల్గొని కార్మికులకు మద్దతు తెలిపిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వ హయంలో విద్యుత్ కార్మికులకు +ూ నెం 11 తీసుకొచ్చి ఆర్టిజన్లుగా గుర్తించి రెగ్యులర్ జీతాలు ఇచ్చి వారి కుటుంబాలకు పెద్ద దిక్కుగా ఉన్నాడు కేసీఆర్. కాంట్రాక్టు వ్యవస్థను తొలగించి విద్యుత్ కార్మికుల పాలిట దేవుడు అయ్యాడు కేసీఆర్. కేసీఆర్ హయంలోనే విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించారు. మీ సహకారంతో రాష్ట్రంలో 24 గంటల కరెంటు ఇచ్చి రైతులను రాజు చేసిండు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు దృష్టికి మీ సమస్యలను తీసుకెళ్లి ప్రభుత్వంపైన ఒత్తిడి తెచ్చే విధంగా కొట్లాడుతాం కార్మికులు తమ ప్రధాన డిమాండ్లుగా విద్యా అర్హతల ఆధారంగా ఆర్టిసన్ ఉద్యోగుల కన్వర్షన్, ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ అమలు, టీజీఎస్పీడీసీఎల్, టీజీఎస్పీడీసీఎల్లో అన్మ్యాన్డ్ వర్కర్లను ఆర్టిసన్లుగా విలీనం చేయాలని కోరారు. అలాగే 2016కు ముందు అర్హతలు కలిగి పనిచేస్తున్న ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులను ఆర్టిసన్లుగా గుర్తించాలని, పీస్ రేట్ కార్మికులకు జీవో నంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కార్మికుల పట్ల కపట ప్రేమ చూపించి పర్మినెంట్ చేస్తామని రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్క లు చెప్పిన మాటలు నిలబెట్టుకోని కేసీఆర్ హయం లో తెచ్చిన +ూ నెం 11 ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుమారు 24000 మంది కాంట్రాక్ట్ పద్ధతిలో ఎన్నో ఏండ్లుగా పని చేస్తున్నారు వారిని పర్మినెంట్ చేయాలి. ఆరు నెలల క్రితం వారి డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సమ్మె నోటీసులు కూడా ఇచ్చారు. అయినా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. సరియైన జీతం లేక చాలి చాలని 15000/-,16000/- జీతాలతో కుటుంబాలు గడవక ఇప్పటి వరకు 200 మంది కార్మికులు చనిపోయారు. వారి ఉద్యోగ పరమైన హక్కుల కోసం నోటీసులు ఇచ్చి సమ్మె చేస్తుంటే వారిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం 1000 మంది కార్మికులను టర్మినేషన్ చేయడం జరిగింది. టర్మినేషన్ చేసిన కార్మికులను ప్రభుత్వం వెంటనే తీసుకున్న నిర్ణయం మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో మెరిసిన ద్యుతీశ్రీ

## -- 97 శాతం మార్కులతో ప్రతిభ



రాజేంద్రనగర్,ఏప్రిల్ 12(ప్రజాదర్బార్)మెహదీపట్నంలోని సెంటెన్స్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్న ద్యుతీశ్రీ 97 శాతం మార్కులు సాధించి ప్రతిభను చాటుకుంది.రాజేంద్రనగర్‌కు చెందిన టీవీ9 రిపోర్టర్ మద్దూరి బాలసుబ్రమణ్యం కుమార్తె అయిన ఆమె,ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ఈ ఉత్తమ ప్రతిభ కనబర్చడం విశేషంగా నిలిచింది.ద్యుతీశ్రీ సాధించిన విజయంపై కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తండ్రి బాలసుబ్రమణ్యం,తల్లి సౌజన్య తమ కుమార్తెకు మిఠాయిలు తినిపిస్తూ సంతోషాన్ని పంచుకున్నారు.ఆమె కృషి,పట్టుదల,క్రమశిక్షణతో ఈ విజయాన్ని సాధించిందని వారు పేర్కొన్నారు.విద్యపై ద్యుతీశ్రీ చూపిన ఆసక్తి,నిరంతర శ్రమ ఈ ఫలితాలకు కారణమని కుటుంబ సభ్యులు తెలిపారు.భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను చేరుకుని కుటుంబానికి,ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ద్యుతీశ్రీ విజయంతో స్నేహితులు, బంధువులు,స్థానికులు అభినందనలు వెల్లువెత్తిస్తున్నారు.కృషి పట్టుదల ఉంటే సాధ్యం కానిదేదిలేదని కష్టపడి చదివితే విజయం మన వైపే ఉంటుందని టీవీ 9 రిపోర్టర్ బాలసుబ్రమణ్యం అన్నారు.

# ఇంటర్ ఫలితాలలో మల్దకల్ జూనియర్ కాలేజ్ జిల్లాలో మొదటి స్థానం నిలిచింది

**-కళాశాల ప్రిన్సిపాల్ జి.శ్రీలత**



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 (ప్రజా దర్బార్ ): జోగులాంబ గద్వాల జిల్లా మల్లకల్ మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం లోజి ల్లాలో మొద ఇంటర్మీడియట్ ఫలితాలలో ద్వితీ య, ప్రథమ సంవత్సరం ఉత్తీర్ణత శాతాలలో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ జి. శ్రీలత మేడం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె పాసైన విద్యార్థులు అందరికీ అభినందనలు తెలుపుతూ.. ద్వితీయ ఉత్తీర్ణత శాతంలోజిల్లాలో మొదటిస్థానంలో నిలిచినప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్ఈ రోజు ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ద్వితీయ, ప్రథ మ సంవత్సరం ఉత్తీర్ణత శాతాలలో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ జి. శ్రీలత మేడం గారు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె పాసైన విద్యార్థులు అందరికీ అభినందనలు తెలుపుతూ ద్వి తీయ సంవత్సరంలో కళాశాల 95 శాతం ఉత్తీర్ణత మరియు మొదటి సంవత్సర విభాగంలో 80 శాతం ఉత్తీర్ణత వచ్చినట్లు తెలిపారు .ఈ సందర్భంగా మొదటి సంవత్సరం విభాగంలో కళాశాల స్థాయిలో ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 443 మార్కులు సాధించి ఎం. వీరేష్ అనే విద్యార్థి మొదటి స్థానంలో నిలిచినట్లు తెలిపారు. అదేవిధంగా ద్వితీయ స్థానంలో వి. శ్రీనివాసులు 442 మార్కులు సాధించినట్లు తెలి పారు బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 397 మార్కులతో జి.శివ మొదటి స్థానంలో,సిఇసి విభాగంలో వినయ్ 500 మార్కులకు గాను 365 సాధించి ఆయా గ్రూప్ లలో తొలి స్థానాలలో ఉన్నట్లు తెలిపా రు.అదే విధంగా ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను 917 మార్కులతో కళాశాల స్థాయిలో స్నేహ అనే బైపీసీ విద్యార్థి మొదటి స్థానంలో ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా ద్వితీయ స్థానంలో 886 మార్కులతో బైపిసి విద్యార్థిని పుష్పలత నిలిచినట్లు తెలియజేశారు. ఎంపీసీ విభాగంలో కె.శివ ప్రసాద్ గౌడ్ 1000 మార్కు లకు గాను 851 మార్కులు సాధించినట్లు,సీఈసి విభాగంలో ఎరుసలేం 1000 మార్కులకు 638 సాధిం చినట్లు ఆయా విభాగాలలో కళాశాల స్థాయిలో మొదటి స్థానాలలో ఉన్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల మంచి ఉత్తీర్ణత శాతం రావడానికి కృషిచేసిన అధ్యాపక బృందానికి, కష్టపడి చదివిన విద్యార్థులకు పేరుపేరునా అభినందనలు తెలిపారు. అదేవిధంగా పూర్వపు ప్రిన్సిపాల్ జి కృష్ణ సార్ కూడా అధ్యాప కులకు విద్యార్థులకు అభినందన లు మరియు కృతజ్ఞతలు తెలి పారు. కళాశాల 95 శాతం ఉత్తీర్ణత మరియు మొదటి సంవత్సర విభాగంలో 80 శాతం ఉత్తీర్ణత వచ్చినట్లు తెలిపారు .ఈ సంద ర్భంగా మొదటి సంవత్సరం విభాగంలో కళాశాల స్థాయిలో ఎంపీసీ విభాగంలో 470 మార్కు లకు గాను 443 మార్కులు సాధిం చి ఎం. వీరేష్ అనే విద్యార్థి మొదటి స్థానంలో నిలిచినట్లు తెలిపారు. అదేవిధంగా ద్వితీయ స్థానంలో వి. శ్రీనివాసులు 442 మార్కులు సాధించినట్లు తెలిపారు బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 397 మార్కులతో జి.శివ మొదటి స్థానంలో,సిఇసి విభాగంలో వినయ్ 500 మార్కులకు గాను 365 సాధించి ఆయా గ్రూప్ లలో తొలి స్థానాలలో ఉన్నట్లు తెలిపారు.అదేవిధంగా ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను 917 మార్కులతో కళాశాల స్థాయి లో స్నేహ అనే బైపీసీ విద్యార్థి మొదటి స్థానంలో ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా ద్వితీయ స్థానంలో 886 మార్కులతో బైపిసి విద్యార్థిని పుష్పలత నిలిచిన ట్లు తెలియజేశారు. ఎంపీసీ విభాగంలో కె.శివ ప్రసాద్ గౌడ్ 1000 మార్కులకు గాను 851 మార్కులు సాధించినట్లు,సీఈసి విభాగంలో ఎరుసలేం 1000 మార్కులకు 638 సాధించినట్లు ఆయా విభాగాలలో కళాశాల స్థాయిలో మొదటి స్థానాలలో ఉన్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల మంచి ఉత్తీర్ణత శాతం రావడానికి కృషిచేసిన అధ్యాపక బృందానికి, కష్టపడి చదివిన విద్యార్థులకు పేరుపేరునా అభినం దనలు తెలిపారు. అదేవిధంగా పూర్వపు ప్రిన్సిపాల్ జి కృష్ణ సార్ కూడా అధ్యాప కులకు విద్యార్థులకు అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలిపారు.

# నత్త నడకన కొనసాగుతున్న పనులు

**-కలెక్టర్ సార్ ఒకసారి పట్టించుకోండి-సంబంధిత అధికారులు పట్టించుకోరు-బిల్లులు కాలేదు అంటూ రోడ్డు పనులు నత్త నడక నడుపుతున్న కాంట్రాక్టర్**






అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 12 (ప్రజాదర్బార్ ) అన్నపురెడ్డిపల్లి మండలప్రజల సౌలభ్యం కోసం ఏర్పాటు చేస్తున్న రోడ్డు పనులు నత్తనడకలా సాగుతున్నాయి. దీంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. సింగిల్ రోడ్డును డబుల్‌రోడ్డుగా మార్చేందుకు గాను రూ.5 కోట్లు కేటాయించారు. గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో పనులు కూడా ప్రారంభించారు. కానీ ఇప్పటి వరకు కంకర పోసే పనులు మాత్రమే కొనసాగుతున్నాయి.

అదే విధంగా కంకర పోసిన తర్వాత పూర్తి స్థాయిలో రోడ్డు రోలర్‌తో తొక్కకపోవడంతో కంకర తేలిన రోడ్డుపై వెళ్తున్న ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అంతేకా క రాళ్లు సరి గ్గా ఉ ండకపోవడంతో వాహనాలు వెళ్లినప్పుడు వాటి రాపిడికి రాళ్లు ఎగిరివచ్చి ప్రయాణికులకు తగులుతుండటంతో ప్రమాదాల కు గురవుతున్నారు. అదే రోడ్డుపైన అన్నపురెడ్డిపల్లి మీదుగా భద్రాచలం పాల్వంచ పట్టణాలకు ఈ రోడ్డుపై నిత్యం రాకపోక లు చేస్తుంటారు. ఈ క్రమంలో నిరంతరం వాహన రాకపోకల కారనంగా కంకరంతా రోడ్డు మధ్యలోకి చేరి ద్విచక్ర వాహనదారులు వెళ్తున్న క్రమంలో ఎక్కువ ప్రమాదాలకు గురవుతున్నారు. దుమ్ములేస్తోంది రోడ్డు పనులు చేస్తున్న సమయంలో కంకర, డస్ట్ పోసి రోలర్‌తో తొక్కిన తర్వాత తగినంతగా నీళ్లు చల్లినట్లయితే ప్రయాణికులకు, రోడ్డు పక్కన ఉన్న ఇళ్లకు కూడా ఎలాంటి దుమ్ము పడకుండా ఉంటుంది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో సమయానికి నీళ్లు చల్లకపోవడంతో రోడ్డుపై లేసిన దుమ్ము కారణంగా ప్రయాణికు లు అవస్థలు పడుతు న్నారు. ద్విచక్ర వాహనంపై ఒక్కరే ప్రయాణం రోడ్డుపైన అధికంగా దిబ్బలు దిబ్బలుగా కంకర ఉ ండటంతో ద్విచక్రవాహన దారులు తీవ్ర ఇబ్బందులు సదర విషయంపై కాంట్రాక్టర్ ను ప్రశ్నించగా బిల్లులు కాలేదు నిధులు లేవు అంటూ సమాధానం చెప్పడం ఆశ్చర్యం

# ఇసనపల్లి గ్రామ శివారులో పేకాట పై దాడి

## .... పోలీసులు ఏడుగురిపై కేసునమోదు..



రామారెడ్డి, 12 ఏప్రిల్, ( ప్రజాదర్బార్ )రామారెడ్డి మండలం ఇసనపల్లి గ్రామ శివారుల్లో మధ్యాహ్నం 3 గంటల సమయంలో పొలాల మధ్యలో పేకాట ఆడుతున్న ఏడు మందిని పక్క సమాచారంతో పేకాటరాయు లను స్థానిక పోలీసు లు పేకాట స్థావరంపై దాడి చేసి అరెస్టు చేశారు. వీరి వద్ద దాదాపు 5,710 నగదు, ఐదు మొబైల్ ఫోన్‌లు, పేకాట ఆటకు సంబంధించిన కార్డులు స్వాధీనం చేసుకుని, సంబంధిత కేసు నమోదు చేశామని ఎస్ ఐ రాజశేఖర్ తెలిపారు సంఘటన. వివరాలు ఇలా ఉన్నాయి.ఈ ఏడుగురు అంతా ఇసనపల్లి గ్రామస్తులే. వారు గ్రామ శివారుల్లోని ఒక పొలంలో కూర్చుని పేకాట ఆట ఆడు తుండగా, స్థానిక పోలీసులు ముందస్తు సమాచారం ఆధారం గా స్పెషల్ రైడు నిర్వహించారు. రైడులో పాల్గొన్న సీఐ శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ, ఈ గ్రామంలో ఇలాంటి అక్రమ ఆటలు ఎక్కువగా జరుగుతున్నా యి. చట్టా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎవరినైనా అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.వీరిని రామారెడ్డి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. నగదు ఫోన్‌లు పేకాట ఆటకు ఉపయో గించినవని సీజ్ చేశామని అన్నారు. పోలీసుల హెచ్చరికలు.ఈ ఘటన .పేకాట, జూదం వంటి అక్రమ ఆటలు, చట్ట వ్యతిరేక కార్యకలాపా లలో పాల్గొన్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని ఎస్ఐ హెచ్చరించారు . గ్రామ శివారుల్లో ఇలాంటి కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షణ పెంచుతాం. ప్రజలు అలాంటి ఆటలకు దూరంగా ఉండాలి అని సీఐ శ్రీధర్ గౌడ్ స్పష్టం చేశారు.ఈ ఘటన గ్రామంలో ఆందోళన కలిగించింది. అక్రమ వ్యాపారాలను అరికట్టేందుకు పోలీసులు మరిన్ని రైడులు నిర్వహిస్తారని తెలుస్తోంది. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడవుతాయని తెలిపారు. .

## ఇంటర్ ఫలితాల్లో పసునూరు మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



DAGGULA SATHWIK
MPC-I (462/470)

నాగారం ప్రజాదర్బార్: (ఏప్రిల్ 12)నాగారం మండల పరిధిలోని పసునూరు మోడల్ స్కూల్ డ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న ఇంటర్ విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు తెలిపారు. ఆదివారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ సెకండ్ ఇయర్ లో గుగులోతు నవీన్ 1000 మార్కులకు 938 మార్కులు, బైపీసీలో మల్లెపాక శృతి 1000 మార్కులకు 965, సిఈసి లో మాతంగి సుచిత్ర 1000 మార్కులకు 730 మార్కులు సాధించగా.. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో దగ్గుల సాత్విక్ 470/ 462 మార్కులు ,బైపిసి లో మద్దికుంట లక్షిత 440 మార్కులకు 423 మార్కులు, సీఈసీలో ఎనగందుల సాయుధ సాహిత్య నేత 500 మార్కులకు 483 మార్కులు సాధించారు. ఈ ఫలితాల్లో ప్రథమ స్థానంలో మార్కులు పొందిన విద్యార్థులకు ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు అధ్యాపకులు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

## ఇంటర్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు అభినందనలు



చేవెళ్ల, ఏప్రిల్ 12 (ప్రజాదర్బార్): ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఘనవిజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థులందరికీ ఎస్పిఆర్ చేయూత ఫౌండేషన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సూర్యప్రసాద్ రాజు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.కష్టపడి సాధించిన ఈ విజయం వారి ప్రతిభకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇదే పట్టుదలతో ముందుకు సాగుతూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని ఆయన అన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు



అన్నపురెడిపల్లి, ఏప్రిల్ 12 (ప్రజాదర్బార్ ) అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని రాజాపురం గ్రామం లో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దావా వెంకట రామయ్య రమణ దంపతుల కుమారుడు వేణు వివాహ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొని నూతన నూతన దంపతులు ఇద్దరుని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ చేసి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు,చంద్రుగొండ మాజీ జడ్పిటిసి వెంకట రెడ్డి,లక్ష్మణ్ రావు,నర్సారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రాములు,చిలుకూరి వెంకట రెడ్డి,సత్యం,మారుతీ రాములు,శ్రీను, సుబ్బారావు, చిన్నబోయిన సత్యం, మిండీ తిరుపతయ్య, సీతారాములు తదితరులు ఉన్నారు.

## ఎన్నికల హామీ నెరవేర్చిన తంగళ్ళపల్లి సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి

తంగళ్ళపల్లి, ఏప్రిల్ 12(ప్రజా దర్బార్):తంగళ్ళపల్లి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, బస్వాపూర్ సర్పంచ్ పూర్మనీ రాజశేఖర్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. గ్రామానికి చెందిన ముత్తంగి శ్రీనివాస్ రెడ్డి కూతురు రేఖ వివాహానికి, అలాగే బూరుగుపల్లి మల్లేశం కూతురు మేఘన వివాహానికి కుటుంబ సభ్యులకు రూ.5,000 చొప్పున ఆర్థిక సహాయం అందించారు.గ్రామంలోని నిరుపేద ఆడబిడ్డల వివాహాలకు కట్న కానుకగా రూ.5,000 అందిస్తానని ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఈరోజు ఆడబిడ్డలకు సహాయం అందించారు.ఈ సందర్భంగా ముత్తంగి శ్రీనివాస్ రెడ్డి, బూరుగుపల్లి మల్లేశం కుటుంబ సభ్యులు సర్పంచ్ రాజశేఖర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## ఆల్వాల్‌లో ఘనంగా హిందూ సమ్మేళనం




ఆల్వాల్, ఏప్రిల్ 12 (ప్రజాదర్బార్): ఆల్వాల్‌లోని టెంపుల్ ఆల్వాల్ రామదాసు మండపం వద్ద ఆదివారం టెంపుల్ ఆల్వాల్, గోల్నాక ఆల్వాల్, రెడ్డి ఎంక్లేవ్ ప్రాంతాలకు చెందిన హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్వామి అమృత పుత్రనంద పూరి మాట్లాడుతూ సనాతన ధర్మం నేటికీ దేశంలో విరాజిల్లడానికి మహనీయుల త్యాగాలు కారణమని అన్నారు.

భారతదేశ వేదాలు ప్రపంచ జ్ఞానానికి మూలమని, హిందూ జీవన విధానం శాస్త్రీయమైనదిగా, అత్యున్నత సంస్కృతిగా ఉన్నదని వివరించారు. దేశంలో హిందూ జనాభా శాతం తగ్గడం, ఇతర మతాల జనాభా పెరగడం ఆందోళనకరమని పేర్కొంటూ, హిందూ సమాజం ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. ముఖ్య వక్తగా హాజరైన సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ డా. హెడ్గేవర్ దేశాన్ని విదేశీ పాలన నుంచి విముక్తి చేయడమే కాకుండా హిందూ సమాజాన్ని సంఘటితం చేయాలనే లక్ష్యంతో ఆర్‌ఎస్‌ఎస్‌ను స్థాపించారని తెలిపారు. గత వంద సంవత్సరాలుగా ఆర్‌ఎస్‌ఎస్ సమాజ సేవా కార్యక్రమాలు మరియు పరివర్తనకు కృషి చేస్తోందని వివరించారు. మహిళా వక్తగా హాజరైన రుక్మిణి.. కుటుంబ వ్యవస్థలో మహిళల కీలక పాత్రను వివరించారు. ప్రతి మహిళ జిజియాబాయి,
రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి మహనీయుల స్ఫూర్తితో ముందుకు రావాలని సూచించారు. ప్రతి కుటుంబంలో ధైర్యవంతులను తీర్చిదిద్దే బాధ్యత మహిళలదేనని పేర్కొన్నారు. అదేవిధంగా "పంచ పరివర్తన" అంశాలపై మాట్లాడుతూ---కులాలకతీత సోదరభావం, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ వస్తువుల ప్రోత్సాహం, కుటుంబ విలువల సంరక్షణ, సమాజపట్ల బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ప్రాంతీయ ప్రజల్లో ఐక్యత, సంస్కృతి పరిరక్షణపై అవగాహన పెంపొందించడంలో కీలకంగా నిలిచింది. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులతో పాటు సుమారు 800 మందికి పైగా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో బూర్గంపహాడ్ కళాశాల విద్యార్థుల విజయదుందుభి



బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ ఏప్రిల్ 12:తాజాగా విడుదలైన ఇంటర్ పరీక్షా ఫలితాల్లో బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయదుందుభి మోగించారు. సైన్స్, ఆర్ట్స్, ఒకేషనల్ విభాగాల్లో సెకండియర్లో 51 మంది విద్యార్థులకు 47 మంది ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ చిన్యా తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 100 మందికి 68 మంది ఉత్తీర్ణత సాధించారని, ద్వితీయ సంవత్సరం 93శాతం, ప్రథమ సంవత్సరం 68శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. ఇంటర్ పరీక్షా ఫలితాల్లో కళాశాలలో సెకండియర్ ఎంపీసీ నుంచి మేడి తేజ 914/1000, బైపీసీ నుంచి సారిక 851/1000, ఎంఎల్టీ నుంచి బి. జ్యోతిర్మయి 887/1000, సీటీఎస్ నుంచి సిలివేరు శ్రీలక్ష్మి 872/1000, ప్రథమ సంవత్సరం నుంచి వి.సంజన ఎంపీసీలో 421/470 మార్కులు సాధించి కళాశాల టాపర్గా నిలిచారన్నారు. ఈ విజయానికి కృషిచేసిన విద్యార్థులకు, సహకరించిన అధ్యాపకులకు, తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్లో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

## చింతపల్లి సాయి సన్నిధి ఆధ్వర్యంలో మహా యజ్ఞం

చింతపల్లి ఏప్రిల్ 12 ప్రజాదర్బార్ చింతపల్లి మండలంలో సాయి సన్నిధి ఆధ్వర్యంలో గోశాలలో నిర్వహించిన మహా యజ్ఞ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన వెంట ఎల్లంకి అశోక్, ఎల్లంకి చంద్రశేఖర్, ఉప్పల యాదయ్య, ఎండి ఖాలేదు, నల్లవెల్లి సంజీవ తదితర నాయకులు హాజరయ్యారు. యజ్ఞ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో జరిగిన పలు వివాహాది శుభకార్యాలలో కూడా టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షులు ఎల్లంకి అశోక్, గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్లంకి చంద్రశేఖర్, జిల్లా నాయకులు ఎండి ఖాలేదు, ఉప్పల యాదయ్య, నల్లవెల్లి సంజీవ తదితరులు వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలతో మరింత



సాన్నిహిత్యం పెంచుకుంటూ, సామాజిక కార్యక్రమాల్లో తమ భాగస్వామ్యాన్ని టిఆర్ఎస్ నాయకులు చాటుకున్నారు.

## రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి:జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 12 (ప్రజాదర్బార్): రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సమగ్ర చర్యలు తీసుకోవడం అత్యంత అవసరమని, ప్రతి పౌరుడు బాధ్యతతో ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారానే ప్రమాదాలను తగ్గించవచ్చని జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ తెలిపారు. అరైవ్- అలైవ్-2026 కార్యక్రమాన్ని భాగంగా చేసుకుని ఈ నెల 13 నుండి 18 వరకు జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు, తనిఖీలు, ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అన్ని శాఖల సమన్వయం ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల భాగస్వామ్యం కీలకమని అన్నారు. ప్రతి సంవత్సరం నిర్లక్ష్య డ్రైవింగ్, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనల వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని నివారించేందుకు హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, అప్రమత్తత వంటి అంశాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ సూచించారు. బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ద్వారా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించవచ్చని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, ఓవర్ లోడింగ్ వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటిరోజు-1 జిల్లాలోని అన్ని గ్రామాల్లో కమిటీలను ఏర్పాటు చేసి ప్రజలు, యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం. రెండవ రోజు అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహాల వద్ద రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించడం. అలాగే బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి సంబంధిత శాఖలతో కలిసి మరమ్మత్తు చర్యలు చేపట్టడం. మూడవరోజు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై



అవగాహన కార్యక్రమాలు, బస్సు డ్రైవర్లకు ప్రత్యేక సదస్సులు నిర్వహించడం. నాలుగవ రోజు ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, వారి లైసెన్సులు, యూనిఫామ్ తదితర అంశాలపై తనిఖీలు చేపట్టడం. 5వ రోజు ప్రమాద స్థలంలో ఇవ్వాల్సిన ప్రథమ చికిత్స, స్పందించే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించడం. ఆరవ రోజు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు జరిమానాలు విధించడం, వారికి అవగాహన కల్పించడం. జిల్లా వ్యాప్తంగా ఆరు రోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమాలకు ప్రజలు, యువత, వాహనదారులు సహకరించి విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్,ఐపీఎస్ కోరారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



వేములపల్లి ఏప్రిల్ 12 (ప్రజా దర్బార్):-ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో వేములపల్లి మండలానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మండలంలోని శెట్టిపాలెం గ్రామానికి చెందిన బండారు వెంకట్ రావు, ఆదినారాయణమ్మ ల కుమార్తె బండారు హిమని సరూర్ నగర్ గురుకుల పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 993 మార్కులు సాధించింది. రావులపెంట గ్రామానికి చెందిన శీలం నాగరాజు- సరితల దంపతుల కుమార్తె శీలం శరణ్య నల్గొండలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 992 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

## ప్రజలకు ఇబ్బందులు లేకుండా బియ్యం పంపిణీ చేయాలి:అదనపు కలెక్టర్ నాగేష్



నర్సాపూర్ ఏప్రిల్ 12 (ప్రజా దర్బార్ ) రేషన్ షాపుల ద్వారా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రేషన్ డీలర్లు బియ్యాన్ని పంపిణీ చేయాలని అదనపు కలెక్టర్ నాగేష్ డీలర్లకు సూచించారు. ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ చౌకదారుల దుకాణం ను అదనపు కలెక్టర్ నగేష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను, బియ్యం నిలువలను పరిశీలించి రేషన్ కార్డు దారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బియ్యం పంపిణీ చేయాలని డీలర్ కు సూచించారు.పిడిస్ లో అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రేషన్ షాప్ డీలర్లు సమయపాలన పాటించాలని లేకుంటే చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తండా ప్రజలకు నీటి దాహం తీర్చిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



చౌదర్ గూడ ఏప్రిల్ 12 (ప్రజాదర్బార్):-జిల్లెడ్ చౌదరి గూడ మండలం లో వచ్య తండ గ్రామపంచాయతీ హేమ్లా నాయక్ తాండ లో మంచి నీటి సమస్య ఉన్నదని ఎమ్మెల్సి నవీన్ రెడ్డి దృష్టి కి తీసికెళ్లిన గ్రామ సర్పంచ్ రవి నాయక్. ఉప సర్పంచ్ కిషన్ నాయక్ ఇద్దరి సమక్షంలో నేటి సమస్య వివరణ జరిగింది. గ్రామ ప్రజలకు ఇబ్బంది రావొద్దని వెంబడే సొంత నిధులతో గ్రామం లో రెండు బోర్ పనులు మొదలు పెట్టడం జరిగింది. గ్రామ ప్రజలు నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ మా గ్రామం నీటి సమస్య కు బోర్ వేయించినందుకుగాను నవీన్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ప్రజల ఆనందంలో సర్పంచ్ ఉప సర్పంచ్ ఎంతో ఆనంద పడటం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ రవి నాయక్ ముష్టిపల్లి. సర్పంచ్ కన్న జంగయ్య. ఎల్క్ చర్ల సర్పంచ్ సోని శేఖర్,జ్యోతి శ్రీనివాస్,విశ్వనాథ్ పూర్ సర్పంచ్ సుండు శ్రీలత రాములు,ఉప సర్పంచ్ లు కిషన్ నాయక్, గుడిసె బాలరాజ్,కొందుర్గు మండల జడ్పీటీసీ తనయుడు ఏదిరా రామకృష్ణ, నాయకులు రవీందర్ రెడ్డి మాజీ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు మీదిగడ్డ బాబురావు,మాజీ సర్పంచ్ హరినాయక్,మాజీ ఎంపీటీసీ రమేష్, ఏదిరా నర్సింలు, మహేష్ కుమార్, రమేష్ నాయక్, ఎండీ. అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ తల్లి ప్రతిష్టాపన మహోత్సవం

కొడిమ్యాల /జగిత్యాల/ ఏప్రిల్ 12 (ప్రజా దర్బార్) జగిత్యాల జిల్లా కొడిమ్యాల కేంద్రంలో లోకమాత శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో తల్లి స్థిర ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏప్రిల్9 గురువారంనుండి12 ఆదివారం వరకు భక్తిశ్రద్ధలతో కొనసాగింది.ఈ మహోత్సవంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో కొడిమ్యాల సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, గ్రామ ప్రముఖులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. నాలుగు రోజుల పాటు జరిగిన ఈ ఉత్సవాల్లో హోమాలు, ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిం చారు ఈ కార్యక్రమంలో భక్తులు ఆధ్యాత్మిక ఆనంద ఉత్సాహాలతో పాల్గొన్నారు .

# అమీత్ షా పై అనుచిత వాక్యాలు చేయడం సరికాదు

## చట్టసభల్లో మాట్లాడిన విషయంపై బయట చర్యలు తీసుకోరాదు

### మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు



నర్సాపూర్ ఏప్రిల్ 12 (ప్రజా దర్బార్ ) కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పై కొందరు స్వయం ప్రకటిత మేధావులు అనుచిత వాక్యాలు చేయడం సరికాదని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అన్నారు.ఆదివారం నర్సాపూర్ పట్టణంలో బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు 2011 సంవత్సరంలో అప్పట్లో ఉన్న సుప్రీంకోర్టు జడ్జి ఇచ్చిన జడ్జిమెంట్ వల్ల నక్సలిజం పెరగడానికి ఎంతో దోహద పడిందని కేంద్ర హోమ్ శాఖమంత్రి అమిత్ షా పార్లమెంట్లో మాట్లాడడంపై కొందరు స్వయం ప్రకటిత మేధావులు అమీత్ షాపై కేసు నమోదు చేయాలని మాట్లాడడం సరికాదన్నారు. అంతేకాక అమీత్ షాపై కోర్టు ధిక్కరణ కేసులు కూడా నమోదు చేయాలని అనడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. కేంద్రమంత్రి అమీత్ షా హోం మంత్రి హోదాలో నక్సలిజాన్ని రూపుమాపేందుకు పార్లమెంట్లో ప్రస్తావించాడు తప్ప మరే మి కాదన్నారు. అంతేగాక చట్టసభల్లో, రాజ్యసభల్లో, పార్లమెంట్లో సభ్యులు మాట్లాడిన విషయాలపై బయట చర్యలు తీసుకోవద్దని భారత రాజ్యాంగంలో రాసి ఉందని తెలిపారు. అలాంటిది అమిత్ షా పార్లమెంట్లో మాట్లాడిన విషయంపై బయట కొందరు మేధావులు మాట్లాడడం సరికాదన్నారు. ఈ మేధావులు అమీత్ షా పై చేసిన వాక్యాలు ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం అయితే బిజెపి నాయకులు, కార్యకర్తలు ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘసాని సురేష్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాప గారి రమేష్ గౌడ్, కౌన్సిలర్లు శ్రీకాంత్ ,నిరంజన్ దాస్, సీనియర్ బిజెపి నాయకులు పెద్ద రమేష్ గౌడ్, నాయకులు ఆంజనేయులు గౌడ్, నారాయణరెడ్డి, చంద్రయ్య, రాజు,రామ్ రెడ్డి , రాణి పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన భాగ్యరధి విద్యార్థులు,




ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్, 12, ఇంటర్ ఫలితాలలో భాగ్యరధి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో బి.అస్మిత 468 /500, బైపిసి గ్రూప్ జి.విష్ణు తేజ 433/ 440, ఎంఈసి గ్రూపులో బి.శ్రీ లక్ష్మి 491/500, సి ఈ సి గ్రూపులో అమ్రిన్ బేగం 485/500, మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో బైపిసి గ్రూపులో అవేజ్ 993/1000, ఎంపీసీ గ్రూపులో అమృత్ మరియు శివం ప్రసాద్ 982/1000, సి ఈ సి గ్రూపులో శ్రావణి 981/1000, ఎం ఇ సి గ్రూపులో సానియా బేగం 979/ 1000 అత్యధిక మార్కులు సాధించారు... ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎన్.వెంకటరెడ్డి మాట్లాడుతూ పదవ తరగతిలో సాధారణ మార్కులు సాధించి ఇంటర్ లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం ఆర్థికంగా,విద్యాపరంగా ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.అదేవిధంగా ప్రథమ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ద్వితీయ సంవత్సరంలో ఉచిత విద్యను అందిస్తామని డైరెక్టర్ నల్ల జయశంకర్ గౌడ్ తెలిపారు.అలాగే ఇంటర్ లోనే కాకుండా జేఈఈ మెయిన్స్,నీట్, ఎప్సెట్ లో మంచి ర్యాంకులను సాధించిన వారికి నగదు బహుమతి అందిస్తామని డైరెక్టర్ కె. రామకృష్ణ తెలిపారు.అలాగే జీ. రమేష్ బాబు మాట్లాడుతూ విద్యతోపాటు క్రమశిక్షణకు మా విద్యార్థులు ఒక మంచి ఉదాహరణగా నిలుస్తారని దీనికి సహకరించిన అధ్యాపకులకు మరియు తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు,

# ఉచిత ప్రజా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ బేతా రాం రెడ్డి




మేళ్లచెరువు: ఏప్రిల్ 12 (ప్రజా దర్బార్) మేళ్లచెరువు మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామంలో మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్, హైదరాబాద్ ప్రముఖవైద్యులచే ఉచిత ప్రజావైద్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరాన్ని యూనిట్ హెడ్ ఎన్ శ్రీనివాసరావు,తో కలసి సర్పంచ్ బేతా రామిరెడ్డి ప్రారంభించారు. ఈ మెగా హెల్త్ క్యాంపులో మధుమేహం, అధిక రక్తపోటు, గుండె, మూత్రపిండాలు, స్త్రీ సంబంధిత వ్యాధులు, ఎముకలు, కీళ్లు, నరాలు, జీర్ణకోశ వ్యాధులు, చిన్న పిల్లల వ్యాధులు ఇతర శారీరక వ్యాధులకు సంబంధిత వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిశ్రమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం చేస్తూ ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ వి వి సాయికిరణ్, వి. శ్రీనివాస సుబ్రహ్మణ్యం, బి. లక్ష్మయ్య , ఎన్. శ్రీను, జీ.ఎం.డి.శ్రీరామ్, బేతా సాయి రెడ్డి ,వి.సాంబయ్య. కరీం సాహిబ్, బి . వీర నాగిరెడ్డి, బి సైదు రెడ్డి, వార్డు మెంబర్స్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నాగర్కర్నూల్ జిల్లాలో కేజీబీవీల విద్యార్థినిల ఇంటర్ ఫలితాల్లో 86% ఉతీర్ణత 900 మార్కులు పైగా సాధించిన 85 మందికి పైగా బాలికలు



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 (ప్రజా దర్బార్)నాగర్ కర్నూల్ జిల్లా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల కేజీబీవీ విద్యార్థినులు ఈ ఏడాది ఇంటర్మీడియట్ ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. కేజీబీవీ పర్యవేక్షణ అధికారిని శోభారాణి అన్నారునేడు విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లాలోని కేజీబీవీ విద్యార్థినులు ఉత్తీర్ణత శాతంలో మంచి ప్రదర్శన నమోదు చేశారు.జిల్లాలోని 11 కేజీబీవీలలో ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలకు మొత్తం 509 మంది విద్యార్థినులు హాజరయ్యారు. వీరిలో 438 మంది విద్యార్థినులు విజయవంతంగా ఉత్తీర్ణత సాధించారు. దీంతో ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్‌లో మొత్తం 86 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైంది.ఈ ఫలితాల్లో ప్రత్యేకంగా 85 మందికి పైగా విద్యార్థినులు 900కు పైగా మార్కులు సాధించారని ఆమె అన్నారుగ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకుంటూ ఈ స్థాయి మార్కులు సాధించడం పట్ల ఆయా కేజీబీవీల ప్రత్యేక అధికారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో కూడా కేజీబీవీ విద్యార్థినులు మెరుగైన ఫలితాలు సాధించారు. జిల్లాలోని 20 కేజీబీవీల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు 1024 మంది విద్యార్థినులు హాజరుకాగా, వీరిలో 792 మంది ఉత్తీర్ణత సాధించారు. దీంతో ప్రథమ సంవత్సరంలో 77 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైనట్లు జిల్లా పర్యవేక్షణ అధికారిని శోభారాణి వెల్లడించారు.ఈ ఫలితాల్లో 150 మందికి పైగా విద్యార్థినులు 400కు పైగా మార్కులు సాధించడం విశేషంగా నిలిచింది. విద్యార్థినుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శనం, కేజీబీవీ పాఠశాలల ప్రత్యేక బోధనా విధానాల కారణంగా ఈ విజయాలు సాధ్యమయ్యాయని కేజీబీవీ పర్యవేక్షణ అధికారి శోభారాణి పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా కేజీబీవీ విద్యార్థినుల ఈ ప్రతిభను అధికారులు అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. గ్రామీణ బాలికల విద్యలో కేజీబీవీల పాత్ర మరింత బలోపేతమవుతోందని ఈ ఫలితాలు స్పష్టంగా చూపిస్తున్నాయని ఆమె అభిప్రాయపడ్డారఈ విజయంతో కేజీబీవీ విద్యార్థినులు ఉన్నత విద్య వైపు ముందడుగు వేస్తూ, గ్రామీణ ప్రాంత విద్యార్థినులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి సప్లమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా బాలికలను ఉన్నత చదువులకు సిద్ధం చేయనున్నట్లు ఆమె తెలిపారు. గత సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో ద్వితీయ సంవత్సరంలో 82% నమోదు కాగా, మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో 75% ఉత్తీర్ణత శాతం నమోదయినట్లు ఆమె తెలిపారు.

# ఇంటర్ ఫలితాలలో స్టేట్ ర్యాంక్ సాధించిన మైనారిటీ గురుకుల విద్యార్థినులు

### -కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ మైనారిటీ గురుకులాల్లో విద్యాబోధన - ద్వితీయ సంవత్సరం 98 శాతం మొదటి సంవత్సరం 82%తో ఉత్తీర్ణత



అశ్వారావుపేట ఏప్రిల్ 12 ప్రజాదర్బార్ ఇంటర్మీడియట్ ఫలితాల ప్రకటనతో రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ కళాశాలల ఆధిపత్యం మరోసారి చర్చనీయాంశమైంది. అయితే ఈసారి ఫలితాలలో కీలక మలుపు చోటుచేసుకుంది. నిశ్శబ్దంగా, ప్రచారం లేకుండా ముందుకు సాగుతున్న ప్రభుత్వ మైనారిటీ గురుకులాలు అద్భుత ఫలితాలతో అందరి దృష్టిని ఆకర్షించాయి అనటంలో ఎటువంటి సందేహం లేదు. అశ్వారావుపేట తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల విజయం ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచింది.ఈ గురుకుల విద్యార్థినులు సాధించిన ఫలితాలు కేవలం మార్కుల పరిమితిలోనే కాదు!సామాజిక మార్పుకు సంకేతంగా మారాయి. ద్వితీయ సంవత్సరం 98 శాతం ఉత్తీర్ణత, ప్రథమ సంవత్సరం 82 శాతం ఫలితాలు సాధించడం ద్వారా ఈ విద్యాసంస్థ విద్యా ప్రమాణాలను కొత్త స్థాయికి తీసుకెళ్లింది. అంతేకాకుండా ఇద్దరు విద్యార్థులు ఎస్ ఉష ద్వితీయ సంవత్సరం బైపిసి 992 మార్కులతో స్టేట్ ఫోర్త్ ర్యాంక్ సాధించగా, ఆర్ అపర్ణ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ 991 మార్కులతో స్టేట్ సిక్స్త్ ర్యాంక్ సాధించడం ద్వారా "ప్రభుత్వ విద్య అంటే నాణ్యత తక్కువ" అనే అపోహలను పూర్తిగా చెదరగొట్టింది.ఈ గురుకులంలో చదువుతున్న విద్యార్థినులలో ఎక్కువ మంది గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందినవారే. రోజువారీ కష్టాల్లో పెరిగిన ఈ పిల్లలు, గురుకులం అందించిన వసతి, భోజనం, విద్యా వాతావరణంతో తమ కలలను ఆవిష్కరించగలగడం ఎంతో గొప్ప గర్వకారణంగా చెప్పుకోవచ్చు. తెలంగాణ ప్రభుత్వ గురుకుల మైనారిటీ బాలికల కళాశాల అశ్వారావుపేట ప్రిన్సిపాల్ సంగీత విద్యాబోధన గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి విద్యార్థినులను కార్పొరేట్ కళాశాలలకు దీటుగా వారికి పోటీగా నిలిచేలా గురుకులాల్లో ఆమె అమలు చేస్తున్న బోధనా విధానం కీలకంగా చెప్పుకోవచ్చు డైలీ స్టడీ అవర్స్, వారానికోసారి పరీక్షలు, మాక్ టెస్టులు, వ్యక్తిగతంగా పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి ఈ నాలుగు మూల సూత్రాల చుట్టూ విద్యార్థుల ప్రిపరేషన్ కొనసాగిస్తున్న తీరు ప్రశంసనీయమైనది ప్రతి విద్యార్థి బలహీనతలను గుర్తించి ప్రత్యేక క్లాసులు నిర్వహించడం, సందేహ నివృత్తి సెషన్లు ఏర్పాటు చేయడం ద్వారా పూర్తి స్థాయి సిద్ధత కల్పించడంతో ఇంతటి ఘనవిజయాలు సాధిస్తున్నారు అని ఈ ఫలితాలను బట్టి తెలుస్తుంది. ఆదివారం విడుదలైన ఈ ఫలితాలతో కళాశాల ప్రిన్సిపాల్ సంగీత పలువురు ప్రముఖులు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధుల ప్రశంసలను అందుకున్నారు.

# ఇంటర్ ఫలితాలలో జిల్లా స్థాయి ర్యాంకులు సాధించిన శ్రీ సాయి సందీపని ఒకేషనల్ కళాశాల




మరిపెడ ప్రజా దర్బార్ ఏప్రిల్ 12 :–స్థానిక మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ సాయి సందీపని ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం ఫలితాలలో జిల్లా స్థాయి మార్కులు సాధించారు. ఎం పి హెచ్ డబ్ల్యు (ఎఫ్ ) సెకండ్ఇయర్ లో బాదావత్ నిర్మల 933;మచ్చర్ల ప్రియాంక 919;కలకోట్ల శ్రీజ 912; ఎం ఎల్ టి సెకండ్ ఇయర్ లో డీస్ స్వప్న 897;డీస్ సుమన్ 815 ; ఇట్ సెకండ్ ఇయర్ లో నేతావత్ తిరుమల 922;గంధమల్ల మహేష్ 860, ఎం పి హెచ్ డబ్ల్యు (ఎఫ్) ఫస్ట్ ఇయర్ విభాగంలో మాలోత్ అఖిల 479; షేక్ కరిష్మా 458; అనపర్తి గౌతమి 456 ; ఎం ఎల్ టి ఫస్ట్ ఇయర్ లో ఆనబత్తుల విజయానందన్ 415; గోగుల మనోహర్ 382; ఈటి ఫస్ట్ ఇయర్లో గుగ్గిళ్ళ వెంకన్న 459 ;దాసు బానోత్ 436;మార్కులు సాధించారని కళాశాల కరస్పాండెంట్ రాచకొండ రామచంద్రయ్య తెలిపారు కరస్పాండెంట్ మాట్లాడుతూ ఇట్టి ఫలితాలు సాధించడానికి కారణమైన విద్యార్థులు వారి తల్లిదండ్రులు మరియు కళాశాల అధ్యాపకులకు సహకరించిన మిత్రులకు కళాశాల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నీరుడు ఉప్పలయ్య సత్యనారాయణ సౌజన్య అనూష శ్రీలత మరియు దేవేందర్లు పాల్గొని ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

# మొబైల్ డయాబెటిస్ సేవను ప్రారంభించిన మోహన్స్ ఆన్ వీల్స్




హైదరాబాద్, ఏప్రిల్ 12 (ప్రజా దర్బార్) : స్థిర జీవనశైలి, వేగవంతమైన నగరీకరణ కారణంగా హైదరాబాద్ లో పెరుగుతున్న ఆరోగ్య సవాలను దృష్టిలో ఉంచుకుని డా.మోహన్స్ డయాబెటిస్ స్పెషాలిటీస్ సెంటర్ నగరంలో తొలి సమగ్ర మొబైల్ డయాబెటిస్ సేవ 'డా.మోహన్స్ ఆన్ వీల్స్'ను బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య పార్క్‌లో జిహెచ్ఎంసి ఉప కమిషనర్ టి.ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించినట్లు డా.వి.మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఇంటి వద్దనే పరీక్షలు, ముందస్తు గుర్తింపు, నిరంతర చికిత్సను అందిస్తాయని అన్నారు. ముఖ్యంగా వృద్ధులకు, కదలికలో ఇబ్బందులు ఉన్నవారికి మరియు వైద్య సేవలు సులభంగా అందని వారికి ఇది ఎంతో ఉపయోగకరం అన్నారు. సుందరయ్య పార్క్ నుండి ఇందిరా పార్క్ వరకు వాక్‌థాన్ నిర్వహించినట్లు చెప్పారు. 300 మందికి పైగా పాల్గొని మధుమేహ నివారణ, శారీరక చురుకుదనంపై అవగాహన పెంచినట్లు చెప్పారు. డిఎండిఎస్ సి కన్సల్టెంట్లు, సిబ్బంది, వాకర్స్ ఇంటర్నేషనల్ సభ్యులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాలకు అండగా మాజీ కార్పొరేషన్ చైర్మన్ భిక్షపతి.. ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్



పుల్కల్,ఏప్రిల్12(ప్రజాదర్బార్) పుల్కల్ మండల కేంద్రంలో చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో రెండు ఇళ్లు పూర్తిగా దగ్ధమై, నిరుపేద కుటుంబాలు కట్టుబట్టలతో రోడ్డున పడ్డాయి. పుల్కల్ లో ప్రమాదవశాత్తు జరిగినా అగ్నిప్రమాదంలో అవుసలి లక్ష్మణ్ చారి, అవుసలి పాండురంగం ఇండ్లు దగ్ధమయ్యాయి. ఈ హృదయవిదారక ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ భిక్షపతి స్పందించారు. ప్రమాద బాధితులను స్వయంగా పరామర్శించి, వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రమాద స్థలాన్ని పరిశీలించిన భిక్షపతి, బాధిత కుటుంబాల దీనస్థితిని చూసి చలించిపోయారు. అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన ఇరు కుటుంబాలకు ఆయన తక్షణ సహాయం అందించారు. మళ్ళీ సాధారణ జీవితం గడిపేందుకు అవసరమైన ఆర్థిక సహాయంతో పాటు, నిత్యావసర సరకులను అందజేశారు. బియ్యం, వంట నూనె, పప్పు ధాన్యాలతో కూడిన కిట్లను స్వయంగా పంపిణీ చేసి వారి ఆకలి తీర్చే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం మన బాధ్యత అని, ప్రమాదంలో నివాసాలను కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కూడా స్పందించి ఈ పేద కుటుంబాలకు నష్టపరిహారం అందించి, పక్కా గృహాలను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆపద సమయంలో తమ వద్దకు వచ్చి ఆర్థికంగా, మానసికంగా ధైర్యం కల్పించిన భిక్షపతికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ క్రిష్ణ రెడ్డి,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ చారి, లాస్కరి ఆంజనేలు,మంగలి రాజారాం, అవుసలి నాగప్ప,లోకేష్,లక్మణ్,నర్సింలు,పోచారం నర్సింలు,స్థానిక నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కల్లేడకు కీర్తిపతాక... ఇంటర్‌లో ఆర్డీఎఫ్ కళాశాల దుమ్మురేపింది!

## ప్రథమ సంవత్సరంలో టాప్ ర్యాంక్ -- ద్వితీయ సంవత్సరంలో 6వ స్థానం- ఎంపీసీ, బైపీసీ, ఒకేషనల్‌లో విద్యార్థుల మెరిసిన ప్రతిభ



పర్వతగిరి,(ప్రజాదర్బార్),ఏప్రిల్ 12: తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల్లో వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లేడ గ్రామంలోని ఆర్డీఎఫ్--వనితా అచ్యుతా పాయి విద్యాలయ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి కీర్తిపతాక ఎగురవేశారు. ప్రథమ సంవత్సరంలో అగ్రస్థానం సాధించగా, ద్వితీయ సంవత్సరంలో 6వ ర్యాంకుతో మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. ఎంపీసీలో అంకితకు రాష్ట్ర ద్వితీయ ర్యాంకు

ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూప్‌లో మామిడాల అంకిత 468/470 మార్కులతో రాష్ట్రంలో ద్వితీయ ర్యాంకు సాధించింది. జనగాం తేజశ్రీ, దొడ్డ శ్రావణి తలా 464 మార్కులతో ప్రతిభ చాటారు. బైపీసీలో సింధూజ, సుస్మిత ప్రతిభ బైపీసీ గ్రూప్‌లో ఎలికట్టె సింధూజ 430/440 మార్కులు, పోతురాజు సుస్మిత 423, ఐ. జోషిత 422 మార్కులు సాధించి మెరుగైన ఫలితాలు నమోదు చేశారు.

ద్వితీయ సంవత్సరంలో నాగేశ్వరి రాష్ట్ర 6వ ర్యాంకు ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూప్‌లో బి. నాగేశ్వరి 992 మార్కులతో రాష్ట్రంలో 6వ ర్యాంకు సాధించింది. ఎం. అక్షర 982, బి. శృతి 981 మార్కులతో మెరిశారు. బైపీసీ విభాగంలో ఓ. వెన్నెల 981, బి. ఐషుప్రియ 968, బి. సంధ్య 967 మార్కులతో ప్రతిభ కనబరిచారు.

ఒకేషనల్ కోర్సుల్లోనూ సత్తా

ఒకేషనల్ విభాగంలో కూడా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. ప్రథమ సంవత్సరంలోఎంఎల్‌టి: పి. యశస్విని (480/500)- ప్రథమ స్థానం,ఎం. శ్రావణి (453) -- ద్వితీయ స్థానం,ఎన్. అస్మిత (441) - తృతీయ స్థానం,ఎంపిహెచ్‌డబ్ల్యూ: బి. ధీక్షిత (476) - ప్రథమ స్థానం,జి. గౌతమి (451) -- ద్వితీయ స్థానం,జి. ప్రియాంక (447) -- తృతీయ స్థానం లిద్వితీయ సంవత్సరం: ఎంఎల్‌టి: కె. సౌమ్యశ్రీ (947/1000) - ప్రథమ స్థానం, ఎ. సహస్ర (886) - ద్వితీయ స్థానం,ఎం. రోజా (862)- తృతీయ స్థానం,ఎంపిహెచ్‌డబ్ల్యూ: బి. విజయ (961)- ప్రథమ స్థానం,ఎం. రాధిక (935) - ద్వితీయ స్థానం పి. అశ్విత (920)-తృతీయ స్థానం.విద్యార్థులకు అభినందనలు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎ. జనార్ధన్, ఎ.హెచ్. ప్రవీణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రాజు విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అధ్యాపక బృందం జయశంకర్, శ్రీధర్, మహేశ్వర్,సంతోష్, సైదులు తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతం నుంచి రాష్ట్ర స్థాయికి సాధారణ గ్రామీణ ప్రాంతమైన కల్లేడనుంచి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించడం స్థానికంగా ఆనందోత్సాహాలు నింపింది. కళాశాల నిర్వహణ, ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల కలిసి ఈ విజయానికి కారణమని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతోంది

చివ్వెంల/ప్రజాదర్బార్, ఏప్రిల్ 12: మండలంలోని గుంజలూరు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు ధారావత్ వీరన్న నాయక్ తో కలిసి లబ్ధిదారులు మొలుగురి ప్రభావతి ప్రభాకర్ ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పి పదేళ్లు ఊరించిన గత ప్రభుత్వం ఒక్కరికైనా పక్కా ఇల్లు ఇవ్వలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని గుర్తుచేశారు. ప్రతీ ఏడాది నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల చొప్పున మంజూరు చేసి ప్రతి పేదోడికి పక్కా ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతోంది. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. పేదల ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని పేర్కొన్నారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అని చెప్పి పేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు నిజమైన న్యాయం జరుగుతోందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మంది పేదలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని సర్వోత్తమ్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుంజలూరు సర్పంచ్ బొల్లికొండ సైదులు, ఉప సర్పంచ్ దొనకొండ పావని మహేష్,



వార్డ్ సభ్యులు కొప్పు సైదులు, కొనకంచి మల్లయ్య, పెదపోలు చందన, జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ అమరారపు శ్రీనివాస్,పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి చింతమళ్ల రమేష్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలిమినేటి అభినయ్, సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజాద్ అలి, మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, సేవదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, డీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెన్న మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పడిదల రవి కుమార్, నాగు నాయక్, చింత నవీన్, వెంకటయ్య, దారోజు భాగ్యరాజు గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ శ్రీనివాస్ మాజీ సర్పంచ్ దొనకొండ వీరయ్య, మాజీ ఉప సర్పంచ్ పెద్ది అంజయ్య, నాయకులు వీరబోయిన అశోక్, వీరబోయిన వీరయ్య, వీరబోయిన ప్రశాంత్, దారోజు కోటయ్య, బొజ్జ పాపి రెడ్డి, మొలుగురి మైసయ్య, మొలుగురి పుల్లయ్య, మొలుగురి వెంకన్న, బొల్లికొండ శరత్, బొల్లికొండ లింగయ్య, కొప్పు భద్రాద్రి పాల్గొన్నారు.

# కొల్లాపూర్ కు రైల్వే లైన్ తెచ్చే బాధ్యత మంత్రిది ఎంపీలదే

## సిపిఐ జాతీయ కార్యదర్శి పల్ల వెంక రెడ్డి డిమాండ్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 (ప్రజా దర్బార్)దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న జడ్చర్ల కొల్లాపూర్ నంద్యాల రైల్వే లైన్‌ను తక్షణం సాధించాల్సిన బాధ్యత రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు స్థానిక ఎంపీ మల్లు రవి దేనని సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి స్పష్టం చేశారు.ఈరోజు కొల్లాపూర్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కొల్లాపూర్ గర్జన మహా ధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.ఎం.డి. ఫయాజ్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ, కొల్లాపూర్ ప్రాంత అభివృద్ధికి కీలకమైన ఈ రైల్వే లైన్ కోసం సిపిఐ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ అంశాన్ని పార్లమెంట్‌లో, ముఖ్యంగా రాజ్యసభలో ప్రస్తావించేందుకు సిపిఐ ఎంపీలతో కలిసి కృషి చేస్తామని వెల్లడించారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడూ ముందుండే పార్టీ సిపిఐ అని పేర్కొంటూ, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, ఆర్టీసీ డిపో, కొల్లాపూర్ రెవెన్యూ డివిజన్ వంటి అనేక ప్రజా ఉద్యమాలను విజయవంతంగా నడిపిన చరిత్ర సిపిఐకి ఉందని గుర్తుచేశారు. రైల్వే లైన్ సాధన కోసం కూడా ప్రజలందరూ రాజకీయాలకు అతీతంగా ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు.సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం. బాల నరసింహ మాట్లాడుతూ, మంత్రి జూపల్లి కృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి రైల్వే ప్రాజెక్టుకు అవసరమైన నిధుల్లో రాష్ట్ర భాగస్వామ్యాన్ని సాధించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఎంపీ మల్లు రవి ఈ అంశాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించి, కొల్లాపూర్ ప్రాంతానికి న్యాయం



చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి నరసింహ పెబ్బేటి విజయుడు ఆర్ ఇంద్ర కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు పెద్దకొత్తపల్లి మండల కార్యదర్శి బొల్లెద్దుల శ్రీనివాసులు కోడేరు మండల పార్టీ కార్యదర్శి తప్పేట కిరణ్ కుమార్ కొల్లాపూర్ పట్టణ కార్యదర్శి ఎండి యూసుఫ్ సహాయ కార్యదర్శి రమణ ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్ డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి జిల్లా ప్రధాన కార్యదర్శి బి శ్రీనివాసులు జి కురుమయ్య డాక్టర్ సి హె శ్రీనివాసులు పి పర్శరాములు నాయకులు లక్ష్మీనారాయణ దేవస్థానం నిరంజన్ నాయుడు కృష్ణ ఇటికల కురుమయ్య సంఘం కృష్ణ రాము రాధాకృష్ణ జి వెంకటస్వామి రామకృష్ణ బి గోపాల్ మండల కృష్ణ బండి వెంకటమ్మ కాటం బాలస్వామి దండి కురుమయ్య ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పర్వతాలు నరసింహ సుదర్శన్ గౌడ్ చందు మధు కవిత నరసింహ తదితరులు పాల్గొన్నారు

# యువతకు క్రీడల పట్ల ఆసక్తి పెంచడమే లక్ష్యం: ప్రధాని నరేంద్ర మోదీ

## కొందుర్గులో ఘనంగా 'సంసద్ ఖేల్ మహోత్సవ్' ప్రారంభం

కొందుర్గు ఏప్రిల్ 12(ప్రజాదర్బార్):-దేశంలో యువతను క్రీడల వైపు మళ్లించి ఆరోగ్యవంతమైన భారత నిర్మాణం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'సంసద్ ఖేల్ మహోత్సవ్' కార్యక్రమం కొందుర్గు మండల కేంద్రంలో ఆదివారం అట్టహాసంగా ప్రారంభమైంది. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి వారికి ప్రోత్సాహం అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. బీజేపీ కొందుర్గు, చౌదరిగూడ మండలాల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, ఎదిర రాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మహోత్సవాన్ని బీజేపీ నాయకులు అందే బాబయ్య, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి జెండా ఆవిష్కరణతో ప్రారంభించారు. కార్యక్రమం ప్రారంభంలో క్రీడాకారుల మార్చ్‌పాస్ట్, జాతీయ గీతంతో వాతావరణం ఉత్సాహభరితంగా మారింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతలో అపారమైన క్రీడా సామర్థ్యం ఉన్నప్పటికీ సరైన వేదికలు లేక చాలామంది వెనుకబడుతున్నారని పేర్కొన్నారు. అలాంటి వారికి ఈ సంసద్ ఖేల్ మహోత్సవ్ ఒక గొప్ప అవకాశమని అన్నారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో వంటి వివిధ క్రీడల్లో పోటీలు నిర్వహిస్తూ ప్రతిభావంతులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో విజేతలైన క్రీడాకారులు తదుపరి నియోజకవర్గ స్థాయికి, అక్కడ గెలిచిన వారు పార్లమెంట్ స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారని వివరించారు. విజేతలకు సర్టిఫికెట్లు, ప్రోత్సాహక బహుమతులు అందించడమే కాకుండా, పార్లమెంట్



స్థాయిలో గెలిచిన వారికి ఆర్థిక సహాయం కూడా ఉంటుందని వెల్లడించారు. కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కక్కునూరు వెంకటేష్ గుప్తా, సంసద్ ఖేల్ షాద్‌నగర్ కోఆర్డినేటర్ వంశీ, 9వ వార్డు కౌన్సిలర్ పేట అశోక్, కందూరి మనోహర్ రెడ్డి, బోయ శంకర్, బోయ కురుమయ్య,

కొమరబండ శ్రీశైలం, జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జి నవీన్ మాల, కార్తిక్ యాదవ్, ఎర్ర రవి, గాలి శివ, చింతం సురేష్, కారుకొండ సుధాకర్, రఘునాథ్ రెడ్డి, శ్రీనివాస్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు. మొత్తం మీద, కొందుర్గులో ప్రారంభమైన ఈ సంసద్ ఖేల్ మహోత్సవ్ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే కాకుండా, గ్రామీణ ప్రాంతాలకు కొత్త ఉత్సాహాన్ని తీసుకువచ్చింది.

# కాంగ్రెస్ లో గ్రూపు రాజకీయాలు

- మంత్రుల మధ్య సఖ్యత లేదా
- తూతూ మంత్రంగా ఏఎంసీ ప్రమాణ స్వీకారం
- సమయపాలన పాటించని మంత్రులు
- అసహనానికి గురైన నాయకులు, కార్యకర్తలు

పటాన్ చెరు, ఏప్రిల్ 12, (ప్రజాదర్బార్): ఇద్దరు మంత్రుల మధ్యన కొరవడిన సఖ్యత.... కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలకు వేదికగా మారిన పటాన్ చెరు ఏఎంసీ చైర్మన్, కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం. శనివారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మార్కెట్ యార్డు ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి ఇద్దరు మంత్రులు వేరు వేరు సమయాలలో రావడమే ఇందుకు నిదర్శనం. ఎంతో ఆర్భాటంగా నిర్వహించాలనుకున్న ఏఎంసీ చైర్మన్ ప్రమాణ స్వీకారం పూర్తిగా నీరుగారిపోయింది. సమయపాలన పాటించని మంత్రి దామోదర్ రాజనర్సింహ, మంత్రి వివేక్ వెంకట్ స్వామి.

ముందుగా మంత్రి దామోదర్ రాకతో నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహం నుంచి మార్కెట్ యార్డ్ వరకు ర్యాలీగా నిర్వహించారు. మంత్రి రాక ఆలస్యంతో ఎండ కారణంగా సభా వద్ద నాయకులు, కార్యకర్తలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

మంత్రి దామోదర్ కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించి, సభను ఉద్దేశించి ప్రసంగించి వెళ్లిపోయారు.





మంత్రి వివేక్ రాకడ... మంత్రి దామోదర్ పోకడ....

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వెళ్లిన తరువాత ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి, కార్మిక శాఖ వివేక్ వెంకటస్వామి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నీలం మధు ముదిరాజ్ తో కలిసి సభా ప్రాంగణం వద్దకు వచ్చారు. అప్పటికే మంత్రి దామోదర్ రాజనర్సింహ వెళ్లిపోవడంతో నాయకులు, కార్యకర్తలు లేక సభా ప్రాంగణమంతా ఖాళీ కుర్చీలతో దర్శనమిచ్చింది.

అయినా పట్టువదలని విక్రమార్కుడిలా మంత్రి వివేక్ వెంకట స్వామి ఖాళీ కుర్చీల మధ్యనే మాట్లాడటం విశేషం. పటాన్ చెరు మార్కెట్ యార్డుకు ఇద్దరు మంత్రులు వచ్చి ఫలితం శూన్యం.

మార్కెట్ యార్డ్ ఎదుగుదలకు మంత్రులు భరోసా ఇస్తారని ఎదురుచూసిన వ్యాపారులకు నిరాశే మిగిలింది. ఏఎంసి చైర్మన్, కార్యవర్గం ప్రమాణ స్వీకారం మమ అనిపించి ముగించేశారు.

# యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల

## - రెండవ సంవత్సరంలో 72.99% ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 16వ స్థానం
## - మొదటి సంవత్సరంలోనూ మోస్తరు ఫలితాలు నమోదు

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 12:** ఆదివారం వెలువడిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా విద్యార్థులు ప్రతిభ చాటినట్టు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి ఒక ప్రకటనలో తెలిపారు.రెండవ సంవత్సరం జనరల్ రెగ్యులర్ విభాగంలో 4,457 మంది విద్యార్థులు హాజరు కాగా,3,253 మంది ఉత్తీర్ణత సాధించారు. 72.99 శాతం ఉత్తీర్ణతతో జిల్లా రాష్ట్రంలో 16వ స్థానంలో నిలిచింది.ఒకేషనల్ రెండవ సంవత్సరంలో 1,324 మంది పరీక్షకు హాజరు కాగా,915 మంది ఉత్తీర్ణత సాధించి 69.11 శాతంతో రాష్ట్రంలో 25వ స్థానాన్ని పొందారు.మొదటి సంవత్సరం జనరల్ విభాగంలో 5,178 మంది హాజరు కాగా,3,124 మంది ఉత్తీర్ణత సాధించి 60.33 శాతంతో జిల్లా 20వ స్థానంలో నిలిచింది.అలాగే ఒకేషనల్ మొదటి సంవత్సరంలో 1,373 మంది హాజరు కాగా,681 మంది ఉత్తీర్ణత సాధించి 49.60 శాతం ఫలితాలు నమోదయ్యాయి.ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి మాట్లాడుతూ జిల్లాలో మంచి ఫలితాలు సాధించడంలో కృషి చేసిన జూనియర్ కళాశాలల అధ్యాపకులను అభినందించారు.

# గుండాల మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థుల విజయం






గుండాల ప్రజాదర్బార్ ఏప్రిల్ 12: ఇంటర్ ఫలితాల్లో గుండాల మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు.విడుదలైన ఫలితాల్లో విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి కళాశాలకు కీర్తి తీసుకువచ్చారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో రొయ్యల వెన్నెల 445/470 మార్కులు సాధించగా,బైపీసీలో సీహెచ్ నవ్య 415/440 మార్కులు పొందింది.సీఈసీలో ఉషశ్రీ 330/500 మార్కులతో ప్రతిభ కనబరిచింది.

ద్వితీయ సంవత్సరంలో బైపీసీకి చెందిన అన్నెపర్తి శ్రీజ 961/1000, ఎంపీసీలో ఏ.అర్చన 952/1000,సీఈసీలో టీ.మహేష్ 791/1000 మార్కులు సాధించి రికార్డు సృష్టించారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి. రాము మాట్లా డుతూ,నిరంతర పర్యవేక్షణ మరియు నాణ్యమైన బోధన వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు మరి యు ఉపాధ్యాయులను అభినందించారు.

# రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కలిసిన పోచారం భాస్కర్ రెడ్డి



బాన్సువాడ ప్రతినిధి : ప్రజాదర్బార్: నూతనంగా రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని ఆదివారం హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ప్రజా సేవలో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. రాజ్యసభలో తెలంగాణ వాణిని వినిపించి తెలంగాణ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు.

# ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే..



దేవరకద్ర ఏప్రిల్ 12 ప్రజా దర్బార్:

మండల పరిధిలోని అడవి అజిలాపురం గ్రామంలో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి, రాజు గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భవిత కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 50%

## ద్వితీయ సంవత్సరంలో 62% ఉత్తీర్ణత...

దేవరకద్ర ఏప్రిల్ 12 ప్రజా దర్బార్ : దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో భవిత జూనియర్ కళాశాలకు సంబంధించి2025- 2026 విద్య సంవత్సరానికి సంబంధించి మార్చ్ నెలలో నిర్వహించిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం, అలాగే ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలు నిర్వహించారు.దీనికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఆదివారం వార్షిక పరీక్షల ఫలితాలను విడుదల చేశారు. ఈ పరీక్ష ఫలితాలలో ఇంటర్ మొదటిసంవత్సరంలో 50% మంది విద్యార్థులు ఉత్తీర్ణత అయినట్లు కళాశాల ప్రిన్సిపల్ సతీష్‌కుమార్ తెలిపారు.అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 62%శాతం మంది విద్యార్థులుఉత్తీర్ణులైనట్లు ఆయన చెప్పారు. ఈసారి కూడా బాలికలదే పై చేయి ఉన్నట్లు ఆయన చెప్పారు.




# ఆర్వి మినీ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే..

దేవరకద్ర ఏప్రిల్ 12 ప్రజా దర్బార్ : దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న ఆర్వి మినీ ఫంక్షన్ హాల్ ను ఆదివారము స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మినీ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయడము ఎంతో సంతోషంగా ఉన్నది అని ఆయన అన్నారు. తదుపరి ఎమ్మెల్యేకు దివంగత భీమన్న కుమారులు సత్యనారాయణ, శేఖరు, గణేష్, మరియు సత్యనారాయణ కుమారులు రవికుమార్, వెంకటేష్, ఎమ్మెల్యేకు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. అలాగే నాల్గవ వార్డ్ కౌన్సిలర్ ఉమా రాజును రవికుమార్ శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# పలు వివాహా వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం, ఆగ్రోస్ చైర్మన్ బాలరాజ్.



బాన్సువాడ ప్రతినిధి : ప్రజాదర్బార్. బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో పలు వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాలరాజు. బాన్సువాడ పట్టణ శివారులోని ఎస్ఎంబీ ఫంక్షన్ హాల్ లో బాన్సువాడ మాజీ కౌన్సిలర్ రాజా గౌడ్ రమాదేవి కుమార్తె స్నిగ్ధ వివాహానికి హాజరై నూతన వధూవరులు స్నిగ్ధ రోహిత్ గౌడ్ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

బీర్కూర్ మండలం తిమ్మాపూర్ తిరుమల తిరుపతి దేవస్థానం ఫంక్షన్ హాల్లో బీర్కూర్ వాస్తవ్యులు కొట్టం గంగాధర్ కుమారుడు బాలేష్ వివాహానికి హాజరై నూతన వధూవరులు బాలేష్ శృతి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వర్ని మండలం సిద్దాపూర్ సర్పంచ్ బాల్ సింగ్ ఇంటి దైవం లక్ష్మి అమ్మవారికి మొక్కు చెల్లించుకొని ఏర్పాటు చేసిన విందుకు హాజరైన పోచారం. ఈ వివాహ వేడుకలలో పాల్గొన్న పోచారం శంభు రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి సోని రెడ్డి, వర్ని ఏఎంసీ చైర్మన్ కులకర్ణి సురేష్ బాబా,వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పిట్ల శ్రీధర్, రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు మోహన్, సిద్ధాపూర్ సర్పంచ్ బాల్ సింగ్,ఎజాజ్, నార్ల సురేష్, దాసరి శ్రీనివాస్, కొర్ల ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

## – బిజెపి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్

తుర్కయంజాల్, ఏప్రిల్ 12 (ప్రజా దర్బార్): యువత సోషల్ మీడియాకు బానిసలుగా మారకుండా క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదిభట్ల సర్కిల్ తుర్కయంజాల్ డివిజన్, మన్నెగూడ లో టీం ఏఎన్ఆర్ ప్రీమియం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ఆదివారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేవలం ప్రేక్షకులుగా కాకుండా ఆటగాళ్లుగా మారాలంటే కృషి, పట్టుదల అవసరమని పేర్కొన్నారు. నేటి యువత వ్యసనాల మాయలో పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. క్రీడలు మనిషిని శారీరకంగా, మానసికంగా దృఢంగా తీర్చిదిద్దుతాయని తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో ఇంజాపూర్ 11 టీం విజేతగా నిలిచింది. ఎన్ఎస్ఆర్ నగర్ టీం






రన్నర్‌అప్‌గా నిలిచింది. విజేతలకు ట్రోఫీలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి సహా పార్టీ నాయకులు పాల్గొన్నారు. క్రీడాకారుల ప్రతిభను అందరూ ప్రశంసించారు. టీం ఏఎన్ఆర్ సభ్యులు మాట్లాడుతూ, ఈ టోర్నమెంట్ యువతలో క్రీడల పట్ల అభిరుచిని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషించిందని తెలిపారు.

# సమాచార హక్కుచట్టం 2005 వజ్రాయుధం లాంటిది

## – కామారెడ్డి జిల్లా కార్యదర్శి : బండారు శంకర్

దోమకొండ ఏప్రిల్ 12 , (ప్రజా దర్బార్ )
కేంద్ర ప్రభుత్వం 2005 సం.లో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సమాచార హక్కు చట్టాన్ని ప్రజలు యువకులు వజ్రాయుధంగా మలుచుకొని మానవ హక్కులను పరిరక్షించుకోవాలని అఖిలభారత సమాచార హక్కుచట్ట రక్షణ కమిటీ కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: సమాచార హక్కుచట్టం ద్వారా ప్రభుత్వ పథకాలు వాటి ఖర్చుల వివరాలు బహిర్గతం చేయడంలో ప్రతీ అంశం ప్రజలకు తెలిసే విధంగా ప్రభుత్వం ఈ చట్టాన్ని ప్రవేశపెట్టింది అని వివరించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రవేశద్వారం వద్ద సమాచార హక్కు చట్టానికి సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయాలి. అందులో సంబంధిత అధికారి హోదా ఫోన్ నెంబర్లు స్పష్టంగా పేర్కొనాలని అన్నారు. సమాచారం కోసం కార్యాలయ సమాచార అధికారికి 6 (1) ప్రకారము దరఖాస్తు పెట్టుకోవాలి . 30 రోజులలో సమాచారం అందించని పక్షంలో ఆపిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవాలి. అప్పటికి సమాచారం ఇవ్వకపోతే సమాచార హక్కు రాష్ట్ర కమిషనర్ కు అప్పిలు చేసుకోవచ్చునని అన్నారు. ఈ చట్టం గురించి తెలియక విద్యార్థులు యువకులు, కార్యాలయాల చుట్టు తిరుగుతూ అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ చట్టం అందరికీ తెలిపేందుకు కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో కార్యాలయం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరు సద్వి నియోగం చేసుకోవాలని సమాచార హక్కు చట్టంకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే 9397312396 సెల్ నంబర్కు సంప్రదించవచ్చునని ఆయన వివరించారు.



# ముదిరిన ఎండలు ఇబ్బందుల్లో ప్రజలు

## – ఉదయం 8 గంటల నుంచే భానుడి ప్రతాపం

నవాబుపేట, ఏప్రిల్ 12( ప్రజాదర్బార్): మండలంలో ఎండలు తీవ్ర రూపం దాల్చాయి. ఉదయం ఎనిమిది గంటల నుంచి భానుడి ప్రతాపం ఉగ్రరూపం దాలుస్తోంది. ప్రజలు బయటికి వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడింది. ఎండలు ముదిరిన కారణంగా భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. సాగు తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎండల తీవ్రత కారణంగా చెరువులు గుంటలు ఎప్పుడో ఎండిపోయాయి. పశువులకు బోరు బావుల నుంచి తెచ్చి నీరు అందించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మిషన్ భగీరథ నీరు కూడా అంతంత మాత్రం గానే వస్తోంది. మారుమూల తండాల పరిస్థితి మరీ ఘోరంగా మారింది. మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజలు అంటున్నారు. మండల పరిధిలోని



రామ్ సింగ్ తండా, వీరశెట్టిపల్లి, చెన్నారెడ్డిపల్లి , రుక్కంపల్లి, చౌడూరు, కిషన్ గూడా, రంగంపల్లి, పోమాల, హజిలాపురం, పుట్టోని పల్లి తండా, గాల్లోని గుంట తండా గ్రామాలతో పాటు మండలంలోని దాదాపు మెజారిటీ గ్రామాలలో మంచినీటి కటకట ఏర్పడినట్లు తెలుస్తోంది.

# ఇంటర్ ఫలితాల్లో శ్రీ బాలాజీ కళాశాల విద్యార్థుల ప్రతిభ



పి . అర్చన ఎంపీసీ 463/470



జి. శ్రావణి సిఇసి 480/500



ఎం .వైష్ణవి సిఇసి 978/1000

శామీర్ పేట,ఏప్రిల్12(ప్రజాదర్బార్): మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కేశవరంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చారు.ఈ విషయాన్ని కళాశాల డైరెక్టర్ రామరాజు శ్రీకాంత్‌రావు వెల్లడించారు. ఇంటర్ సెకండ్ ఇయర్‌లో ముక్కేర్ల వైష్ణవి 979/1000, యాట వైష్ణవి 967/1000, పుట్టి మీనాక్షి 967/1000 మార్కులు సాధించగా, ఫస్టియర్‌లో ఎంపీసీ 463/470, సీఈసీ 480/500, బైపీసీ 408/440గా ఉత్తమ ఫలితాలు నమోదయ్యాయి.పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఫలితాలు సాధిస్తున్నామని నిర్వహణ పేర్కొంది. విద్యార్థుల విజయంలో తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల శ్రద్ధ కీలకమని తెలిపారు.విద్యతో పాటు నైతిక విలువలు, మోటివేషన్‌కు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మురళి, ఫణి, ప్రిన్సిపల్ఆర్.రవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్ర సంత.. ప్రజలకో చింత..

## – రోడ్లపై వ్యాపారాలు..
## – రైతు బజార్ ఏర్పాటు చేయండి..

దేవరకద్ర ఏప్రిల్ 12 ప్రజా దర్బార్: దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో ప్రతి బుధవారం జరిగే సంత ప్రజలకు ఒక చింతల మారింది. కూరగాయల వ్యాపారం చేసే వారికి రైతు బజారు లేకపోవడంతో రోడ్లపైనే వ్యాపారాలు చేసుకుంటున్నారు. దీనివలన ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.
గతంలో రైతు బజార్ ఏర్పాటు చేయాలని ఎన్నోసార్లు మొరపెట్టుకున్నా కూడా ఇప్పటివరకు అమలు కాలేదు. ప్రస్తుతం మున్సిపాలిటీ అయినందుకు దేవరకద్రలో కూరగాయల వ్యాపారాలు చేసుకునే వారికి ఒక రైతు బజార్ ను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



ఈసారి దేవరకద్ర మున్సిపాలిటీ కి ఆదాయం బాగానే వస్తున్నది. అందుకు ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రద్ధ తీసుకొని కూరగాయల వ్యాపారాలు రోడ్లపై జరగకుండా వారికి ఒక రైతు బజార్ ను ఏర్పాటు చేయాలని ప్రజలు ముక్త కంఠంతో కొరు తున్నారు.

# ఇంటర్ ఫలితాలలో స్టేట్ ర్యాంకులతో సత్తా చాటిన కాకతీయ





నిజామాబాద్ ఏప్రిల్ 12; ప్రజా దర్బార్ ప్రతినిధి: ఇంటర్మీడియట్ ఫలితాలలో కాకతీయ విద్యార్థులు సత్తా చాటారు. స్టేట్ ఫస్ట్, సెకండ్ ర్యాంకులతో పాటు పాటు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఇంటర్ సెకండియర్లో స్టేట్ ఫస్ట్, ఫోర్త్ ర్యాంకులు, ఫస్టియర్లో ఇద్దరు విద్యార్థులు స్టేట్ సెకండ్ ర్యాంకులు, నలుగురు స్టేట్ నాలుగో ర్యాంకులు వచ్చాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా కాకతీయ కళాశాల ప్రాంగణంలో సంబరాలు నిర్వహించడం జరిగింది. నిజామాబాద్ డీఈవో అశోక్ విద్యార్థులను సన్మానించారు. సెకండియర్ లో ఎంపీసీలో మృదుల స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించగా, బైపీసీలో తుబా ఫాతిమా, బి. కావ్య నాలుగో ర్యాంకు సాధించారు. అంతేకాకుండా ఎంపీసీలో హమియా ఉమేమా, వై.గౌతమి ఆరో ర్యాంకు పొందారు. అలాగే డి. కౌచిత, ఏ.సంజన, సీహెచ్.వైష్ణవి, ఎన్.రూపాని, కె.కీర్తి, టి. నిత్యశ్రీ, కె.అశ్రిత స్టేట్ ర్యాంకులు సాధించారు. ఫస్టియర్ లో ఎంపీసీలో బి.మనోగ్న, ఆర్. అక్షిత స్టేట్ సెకండ్ ర్యాంకులు సాధించినట్లు వారు తెలిపారు. మిగతా విద్యార్థుల్లో ఎస్. భవాని, సాకేత్, ఇజ్రా మహీన్, జేఎస్.రినిత్య మూడో ర్యాంకులు సాధించారు. ఏ.సాయి విష్ణుత, తమన్నా నాజ్, సిరి వేద స్టేట్ ర్యాంకులు పొందారు. ఈ సందర్భంగా కాకతీయ కళాశాలలో విద్యార్థులతో సందడి నెలకొంది. అనంతరం కాకతీయ విద్యాసంస్థల ఛైర్పర్సన్ సీహెచ్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఫలితాల వెనుక నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల క్రమశిక్షణ ఉందన్నారు. వాటితోపాటు విద్యార్థుల శ్రమ, తల్లిదండ్రుల ప్రోత్సాహం, అధ్యాపకుల కృషి ఎంతగానో ఉందని పేర్కొన్నారు. 90 శాతం మంది విద్యార్థులు అత్యుత్తమ మార్కులు, స్టేట్ ర్యాంకులు సాధించారన్నారు.
స్టేట్ ర్యాంకులే కాకుండా, అత్యుత్తమ ఉత్తీర్ణత శాతంతో కాకతీయ విద్యార్థులు రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలవడం సంతోషంగా ఉందని విజయలక్ష్మి అన్నారు. అద్భుతమైన విజయాలకు కారకులైన విద్యార్థులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఉత్తమ ఫలితాలు వచ్చేందుకు విశేషమైన కృషి చేసిన అధ్యాపకులకు, ప్రోత్సాహాన్ని అందించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విద్యాసంస్థల డైరెక్టర్లు చెరుకూరి రజనీకాంత్, రామోజీ, , రాజా, తేజస్వినీ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్‌లో అద్భుత ప్రతిభ...
# బీమ్‌గల్ విద్యార్థిని అక్షయకు రాష్ట్రస్థాయి రికార్డు మార్కులు

భీంగల్, ఏప్రిల్ 12 (ప్రజా దర్బార్ న్యూస్): నిజామాబాద్ జిల్లా బీమ్‌గల్ పట్టణానికి చెందిన బోధిరే అక్షయ ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటింది. వీూజ విభాగంలో మొత్తం 1000 మార్కులకు గాను 989 మార్కులు సాధించి అరుదైన రికార్డు సృష్టించింది. అక్షయ తండ్రి గంగాధర్. ఆమె నిజామాబాద్‌లోని ూ= కాలేజీలో విద్యనభ్యసిస్తోంది. కష్టపడి చదివి ఈ స్థాయి ఫలితాన్ని సాధించిన అక్షయను కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు అభినందించారు.
అక్షయ విజయంతో భీమ్ గల్ ప్రాంతానికి గౌరవం తీసుకువచ్చిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆశిస్తూ పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



గుండాల ప్రజాదర్బార్ ఏప్రిల్ 12: రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.గుండాల మండల కేంద్రంలోని పీఏసీఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రైతులు పండించిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు.

మధ్యవర్తులు లేకుండా నేరుగా రైతుల నుంచే ధాన్యం సేకరిస్తున్నామని తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు,తూకం యంత్రాలు,గన్నీ సంచులు,రవాణా సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు.

రైతులు ధాన్యాన్ని శుభ్రంగా,తేమ శాతం సరైన స్థాయిలో ఉంచి తీసుకురావాలని సూచించారు.ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో డబ్బులు త్వరితగతిన జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు అండెం సంజీవ రెడ్డి,ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి,మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల సొంతింటి కల నెరవేరింది



## - సర్పంచ్ చిలక రాజు చందన రాజు

సంస్థాన్ నారాయణపురం ప్రజాదర్బార్ ఏప్రిల్ 12: పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నెరవేరుతుందని సర్వేల్ గ్రామ సర్పంచ్ చిలకరాజుచందనరాజు అన్నారు.నారాయణపురం మండలంలోని సర్వేల్ గ్రామంలోగుంటోజు పారిజాతకు నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా చందన రాజురిబ్బన్ కట్ చేసి ఇంటిని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఈ ఇల్లు నిర్మించుకున్నట్లు తెలిపారు.గ్రామంలోని ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కట్కూరి భాస్కర్ గౌడ్,వార్డు సభ్యులు సిలువేరు సువర్ణ గాలయ్య, గడ్డమీది రమాదేవి నర్సింహ్మ,మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ షబ్బీర్,మాజీ దేవాలయాల చైర్మన్ గుత్తా శేఖర్ రెడ్డి,కాంగ్రెస్‌పార్టీ యువ నాయకుడు వెనుముల శంకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాజా అంజయ్య, పగిళ్ల యాదయ్య,వరికుప్పల యాదగిరి, వర్ధం శేఖర్, వీరమళ్ళ వినోద్ గౌడ్,సుక్క నర్సింహ్మ, కట్టెల రమేష్,బోయ అనిల్ కుమార్ ,పంది లింగస్వామి,రమేష్,ఎజాస్, జమాల్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# మగ్ధుంపల్లిలో సీసీ రోడ్ల పనుల ప్రారంభం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 12: బీబీనగర్ మండలంలోని మగ్ధుంపల్లిగ్రామంలో సీసీ రోడ్లనిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ శిగ నరేష్ గౌడ్ ప్రారంభించారు.భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డిఆదేశాలు,నిధులతో ఈపనులు చేపట్టినట్లు తెలిపారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో మట్టి రోడ్లు,ఓపెన్ కాలువలు లేకుండా దశలవారీగా సీసీ రోడ్లు,అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపడతామని చెప్పారు.గ్రామ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శెట్టి సోనీ మల్లేష్,ఎంజాల వెంకటేష్,మట్ట గోపి,శేఖర్ రెడ్డి,ప్రసన్న,గోరుగంటి శంకర్,బాలకృష్ణ,పాదం రాధిక,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్‌లో ట్రాఫిక్ జామ్

## - ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 12:** చౌటుప్పల్ పట్టణంలోని జాతీయ రహదారిపై ఆదివారం భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది.ఫ్లైఓవర్ నిర్మాణ పనుల కారణంగా ప్రధాన రహదారిపై వాహనాలు సుమారు మూడు కిలోమీటర్ల మేర నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

వీకెండ్ కావడంతో పాటు శుభకార్యాల రద్దీ,హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాల సంఖ్య పెరగడం ట్రాఫిక్ సమస్యను మరింత తీవ్రమయ్యేలా చేసింది.ముఖ్యంగా కార్లు,బస్సులు, సరుకు రవాణా వాహనాలు గంటల తరబడి నెమ్మదిగా కదులుతూ ప్రయాణికులను అలసటకు గురిచేశాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు.అదనపు సిబ్బందిని మోహరించి వాహనాలను క్రమబద్ధంగా తరలించే ప్రయత్నం చేశారు.అయినప్పటికీ రద్దీ పూర్తిగా తగ్గడానికి సమయం పట్టింది.

# తెలంగాణలో కరెంట్ షాక్‌తో చనిపోతే రూ.8 లక్షలు..

## ఛార్జీల పెంపు లేదు: టీ-ఈఆర్సీ కీలక నిర్ణయాలు




హైదరాబాద్,: తెలంగాణలో విద్యుత్ వినియోగదారులకు రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) ఒకేసారి రెండు శుభవార్తలు అందించింది. రాష్ట్రంలో ఎవరైనా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మరణిస్తే ఇచ్చే ఎక్స్‌గ్రేషియాను భారీగా పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. దీంతోపాటు ఈ ఏడాదికరెంట్ ఛార్జీల పెంపుఉండబోదని స్పష్టం చేసి ప్రజలకు పెద్ద ఊరటనిచ్చింది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన టారిఫ్ ఆర్డర్‌ను తాజాగా ఈఆర్సీ విడుదల చేసింది. విద్యుత్ ప్రమాద మృతులకు భారీగా పెరిగిన పరిహారం.. 2 నెలల్లోనే చెల్లింపు: ఇప్పటివరకు విద్యుత్ షాక్‌తో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తుండగా, దానిని మరో రూ.3 లక్షలు పెంచి రూ.8 లక్షలు చేసింది. ఈ పెంచిన పరిహారం ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. బాధితుడి కుటుంబానికి రెండు నెలల్లోపే ఈ సొమ్మును అందించాలని, జాప్యం జరిగితే అందుకు గల కారణా లను లిఖితపూర్వకంగా వివరించాలని డిస్కంలను ఆదేశించింది. వినియోగదారుడి తప్పిదం వల్ల ప్రమాదం సంభవించినా ఈ పరిహారం వర్తిస్తుందని స్పష్టం చేయడం గమనార్హం. పాత ఛార్జీలే కొనసాగింపు: మరోవైపు ఈ ఏడాది కూడా పాత కరెంట్ ఛార్జీలనే కొనసాగించాలని ఈఆర్సీ నిర్ణయించింది. ఛార్జీల పెంపు ప్రతిపాదన ఏదీ లేదని స్పష్టం చేసింది. దీంతో పాటు ఇళ్ల పైకప్పులపై ఏర్పాటు చేసుకున్న సోలార్ ప్లాంట్ల వినియోగదారులకు ఊరట కల్పించింది. అదనపు యూనిట్ల వాడకంపై అధిక శ్లాబుల ప్రకారం వసూలు చేసిన అదనపు మొత్తాన్ని రాబోయే మూడు నెలల బిల్లుల్లో సర్దుబాటు చేయాలని డిస్కంలను ఆదేశించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ కొనుగోలుకు రూ.49,230 కోట్లకు, ఇతర వ్యయాలతో కలిపి మొత్తం రూ.64,950 కోట్లకు ఈఆర్సీ ఆమోదం తెలిపింది. అయితే, టీఎస్ఎన్‌పీడీసీఎల్, టీఎస్ఎస్‌పీడీసీఎల్‌ల ఆదాయ, వ్యయాల మధ్య సుమారు రూ.15,106 కోట్ల లోటు ఏర్పడుతుందని ఈఆర్సీ అంచనా వేసింది. ఈ లోటును భర్తీ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం రూ.14,000 కోట్ల ఆర్థిక సహాయం అందించడానికి అంగీకరించిందని తెలిపింది. మిగిలిన లోటును డిస్కంల రెగ్యులేటరీ ఆస్తిగా పరిగణించాలని సూచించింది.

# తెలంగాణలో భక్తి ఫైట్...

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు ఏ లెవల్‌కు వెళ్లాయంటే.. రేపు పొద్దున ఓటర్లు కూడా ఓటు వేసే ముందు ఏ దేవుడిని నమ్ముతున్నారో చూసుకుని బటన్ నొక్కాల్సి వస్తుందేమో! గత పదేళ్లుగా మన రాష్ట్రాన్ని ఏలిన "వైష్ణవ ప్రియుడు" కేసీఆర్ గారు యాదాద్రిలో నరసింహస్వామిని కోట్లు ఖర్చు పెట్టి కోవెల కట్టిస్తే.. ఇప్పుడు వచ్చిన మన "శివ భక్త" రేవంత్ రెడ్డి గారు మాత్రం "మీరు చక్రం తిప్పితే.. నేను త్రిశూలం తిప్పుతా" అంటూ శైవ నామాలతో రంగంలోకి దిగారు.ఇన్నాళ్లూ కేసీఆర్ గారు చినజీయర్ స్వామి సూచనలతో, ఆగమ శాస్త్రాల లెక్కలతో.. ఎక్కడ చూసినా 'గోవిందా గోవిందా' అనిపించారు. కానీ భద్రాచలం రామయ్యను మాత్రం ఎందుకో కాస్త లైట్ తీసుకున్నారు. అక్కడే మన రేవంత్ అన్నకు రూట్ దొరికింది. "కేసీఆర్ గారు రాముడిని మర్చిపోతే.. నేను రాముడికి పట్టువస్త్రాలు ఇస్తూనే, శివుడితో సెల్ఫీలు దిగుతా" అన్నట్లుగా ఆయన ప్లాన్ మార్చేశారు.ఢిల్లీలో రాహుల్ గాంధీ గారు అప్పుడప్పుడు "నేను శివ భక్తుడిని" అని ఫోజులు ఇస్తుంటే ఇక్కడ రేవంత్ రెడ్డి గారు ఆ లైన్ గట్టిగా పట్టేశారు. కేసీఆర్ వేములవాడ రాజన్నకు రూ. 100 కోట్లు ఇస్తానని చెప్పి 'సారీ.. మర్చిపోయా' అంటే.. రేవంత్ రెడ్డి గారు మాత్రం "రాజన్నకు నిధులిస్తా.. మూసీ గట్టున వంద అడుగుల శివుడిని నిలబెడతా" అని శివతాండవం చేస్తున్నారు. మొత్తానికి పాత పాలనలో 'విష్ణువు' హైలైట్ అయితే కొత్త పాలనలో 'పరమశివుడు' ట్రెండింగ్‌లో ఉన్నారన్నమాట!అసలు ఇక్కడ డౌట్ ఏంటంటే.. వీరికి భక్తి పెరిగిందా? లేక దేవుళ్లని కూడా విభజించి ఓట్లు దండుకోవాలని ఉందా? కేసీఆర్ మార్క్ భారీ గోపురాలు, శిల్ప కళలు, వైష్ణవ ఆడంబరం కనిపిస్తోంది. ఇక రేవంత్ మార్క్ సాదాసీదా శివ భక్తి, శైవ క్షేత్రాల డెవలప్‌మెంట్, 'జై భోలో' నినాదాలు వినిపిస్తున్నాయి.ఒకరు గాలిలో చక్రం తిప్పాలని చూస్తే, మరొకరు నిప్పు కన్ను తెరుస్తానని హింట్లు ఇస్తున్నారు. కానీ పాపం జనం మాత్రం.. "అయ్యా.. మీరు వైష్ణవమో, శైవమో మాకు అనవసరం.. మాకు కొంచెం వర్షాలు కురిపించి, రోడ్లు వేయించి, మా బతుకులు బాగు చేస్తే ఏ దేవుడైనా ఒక్కటే!" అని ముక్కున వేలేసుకుంటున్నారు.

# ప్రకృతి సోయగాల నడుమ సలేశ్వరం జాతర

అచ్చంపేట: నల్లమల అటవీ ప్రాంతంలో క్షేత్రస్థాయిలో పర్యటించి జాతర ఏర్పాట్లను స్వయంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజక వర్గం పరిధిలోని లింగాల మండలంలోని సుందరమైన నల్లమల అడవులు మధ్య వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సలేశ్వరం లింగమయ్య స్వామి జాతర ఉదయం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమైందన్నారు. ప్రతి సంవత్సరం జరిగే ఈ జాతరకు తెలంగాణతో పాటు పక్క రాష్ట్రాల నుంచి కూడా వేలాది మంది భక్తులు తరలి వస్తుండటం విశేషం. ప్రకృతి సోయగాల నడుమ జరిగే ఈ జాతర భక్తులకుఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతుందన్నారు. మూడు రోజుల పాటు కొనసాగే ఈ మహోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం ముందస్తుగా విస్తృత ఏర్పాట్లు చేపట్టిందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తుందన్నారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా, అన్నదానం, విశ్రాంతి మండపాలు, తాత్కాలిక నివాస సదుపాయాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఏర్పాట్లపై భక్తులతో కలెక్టర్ ఆరా తీశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన క్యూలైన్లు, పార్కింగ్ ప్రాంతాలు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను వారు సమీక్షించారు.



# సమ్మర్ కు ముందే పడిపోతున్న భూగర్భ జలాలు

హైదరాబాద్.,: హైదరాబాద్‌లో భూగర్భ జలాలు తగ్గడంతో నీటి ట్యాంకర్ల డిమాండ్ భారీగా పెరిగింది. మార్చిలోనే రోజువారీ ట్యాంకర్ల బుకింగ్స్ 8500 మార్కును చేరగా.. ఏప్రిల్ నాటికి ఇది 10 వేలకు చేరుతుందని జలమండలి అంచనా వేస్తోంది. గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్ వంటి ఐటీ ప్రాంతాల్లో బోర్లు ఎండిపోవడంతో ప్రైవేట్ ట్యాంకర్ల ధరలు పెరిగాయి. జలమండలి 1100 ట్యాంకర్లతో సరఫరాను ముమ్మరం చేసినప్పటికీ.. పెరుగుతున్న ఎండల దృష్ట్యా నీటి ఎద్దడి మరింత పెరిగేలా కనిపిస్తోంది.సమ్మర్ వచ్చిందంటే చాలు హైదరాబాద్ నగరంలో నీటి ఎద్దడి మొదలవుతుంది. ఇది ప్రతి ఏడాది ఉండే తంతే. అయితే ఈసారి కాస్త ముం దుగానే నగర ప్రజలకు నీటి కష్టాలు మొదలయ్యాయి. నగరంలో వేసవి వేడి సెగలు మొదలవకముందే మంచినీళ్ల కష్టాలు ముదిరిపో యాయి. వాతావరణ మార్పులు, అడుగంటిపోతున్న భూగర్భ జలాల కారణంగా నగరవాసులు చుక్క నీటి కోసం ట్యాంకర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత నెల రోజుల్లోనే నీటి ట్యాంకర్ల డిమాండ్ అనూహ్యంగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ఫిబ్రవరి చివరలో రోజుకు సగటున 5 వేల ట్యాంకర్ల కంటే తక్కువ డిమాండ్ ఉండగా.. మార్చి నెలాఖరు నాటికి ఆ సంఖ్య 8,500కు చేరుకుంది. ఏప్రిల్ నాటికి ఈ డిమాండ్ రోజుకు 10 వేల ట్యాంకర్లకు చేరుకోవచ్చని జలమండలి అంచనా వేస్తోంది.ముఖ్యంగా హైదరాబాద్ నగరం పశ్చిమ భాగంలోని ఐటీ కారిడార్‌లో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. కొండాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్, కూకట్‌పల్లి, నిజాంపేట వంటి ప్రాంతాలతో పాటు ఉప్పల్, మల్కాజిగిరి, అమీర్‌పేట ఏరియా ల్లో 50 శాతానికి పైగా బోర్లు అడుగంటిపోయాయి. పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్‌లు, విల్లాలు ఇప్పుడు పూర్తిగా ట్యాంకర్ల మీదే ఆధారపడుతున్నాయి. హాస్టళ్లు, వాణిజ్య సముదాయాల్లో నీటి వినియోగం ఎక్కువగా ఉండటంతో నిత్యం బోర్లపైనే ఆధారపడే వీరంతా ఇప్పుడు నీటి కోసం అల్లాడుతున్నారు. జలమండలి నిబంధనల ప్రకారం 24 గంటలకు ఒకసారి మాత్రమే ట్యాంకర్ బుక్ చేసుకునే అవకాశం ఉండటంతో.. ప్రజలు ప్రైవేట్ ట్యాంకర్ల వైపు మొగ్గు చూపుతున్నారు.డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని ప్రైవేట్ ట్యాంకర్ల నిర్వాహకులు ధరలను భారీగా పెంచేశారు. గతం కంటే ఒక్కో ట్యాంకర్‌పై రూ. 200 నుండి రూ. 500 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. దూరం, అవసరాన్ని బట్టి రేట్లను ఇష్టానుసారంగా నిర్ణయిస్తున్నారు. ప్రస్తుతం నగరవ్యాప్తంగా జలమండలికి చెందిన 1,100 ట్యాంకర్లు 140 ఫిల్లింగ్ పాయింట్ల ద్వారా నిరంతరాయంగా నీటిని సరఫరా చేస్తున్నప్పటికీ, పెరుగుతున్న డిమాండ్‌ను తట్టుకోవడం సవాలుగా మారింది. ఏప్రిల్, మే నెలల్లో ఈ కష్టాలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉండటంతో ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.కాగా, కొందరు ప్రైవేట్ ట్యాంకర్ యజమానులు అనధికారికంగా జలమండలి అధికారిక లోగోను వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అలా లోగో వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి హెచ్చరించారు. ఇటీవల కొందరు ప్రైవేట్ బోర్‌వెల్ ట్యాకర్ల ఆపరేటర్లు లోగో, బ్రాండ్‌ను వినియోగిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ఇలా చేయటం ప్రజల నమ్మకాన్ని దెబ్బతీయడమే కాకుండా మోసపూరిత చర్యగా గుర్తిస్తామన్నారు. ఈ విషయాన్ని సీరియస్‌గా భావించి లోగో దుర్వినియోగం చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జలమండలి ఎండీ హెచ్చరించారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి



కొల్లాపూర్: కొల్లాపూర్ మార్కెట్ యార్డ్‌లో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావుప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగానే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. మొక్కజొన్నకు కనీస మద్దతు ధరగా రూ. 2400 చెల్లిస్తూ, రైతులకు చెల్లింపులు తక్షణమే జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి చెప్పారు. అలాగే, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు నిరంతరం కొనసాగించాలని, మార్కెట్ యార్డ్‌లో టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని, సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి సత్యం, వైస్ చైర్మన్ రహీమ్ పాషా, మార్కెట్ కమిటీ చైర్మన్ పసుపుల నరసింహ కౌన్సిలర్లు వంగ అనూష రాజశేఖర్ రెడ్డి, సుజాత,బోరెల్లి మహేష్, పెబ్బేటి శేఖర్, సింగిల్ విండో సీఈఓ శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు వంగా రాజశేఖర్ గౌడ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## రణబాలి షూటింగ్ వీడియో లీక్..
# విజయ్ పవర్ ఫుల్ డైలాగ్‌కి ఫ్యాన్స్ ఫిదా



టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మంధాన మూడోసారి జంటగా నటిస్తున్న చిత్రం రణబాలి.రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ప్రారంభం నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇటీవల విడుదలైన విజయ్-రష్మిక పెళ్లి ఫోటో, “ఏందయ్యా సామీ” పాటకు వచ్చిన స్పందనతో సినిమాపై హైప్ మరింత పెరిగింది. ఈ క్రమంలో సోషల్ మీడియాలో ‘రణబాలి’ కథ ఇదేనంటూ ఓ కథనం కూడా వైరల్ అవుతోంది.వైరల్ అవుతున్న కథ ప్రకారం, ‘రణబాలి’ 1876 ప్రాంతంలో బ్రిటిష్ పాలనలో ఉన్న రాయలసీమ నేపథ్యంలో సాగుతుంది. కరువు కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో, బ్రిటిష్ అధికారి ప్రజలను మరింత దెబ్బతీసే విధంగా ఆర్టిఫిషియల్ ఫామైన్ సృష్టిస్తాడు. ధాన్యాన్ని గిడ్డంగుల్లో నిల్వచేసి ప్రజలను ఆకలితో వేదించే ఈ క్రూర యత్నం కథకు ప్రధాన నేపథ్యంగా నిలుస్తుంది. ఈ పరిస్థితుల్లో రంగంలోకి దిగే హీరో రణబాలి. ఒకప్పుడు చిన్న సంస్థానానికి వారసుడైన అతను, ప్రజల కోసం పోరాడే యోధుడిగా మారతాడు. బ్రిటిష్ అధికారులకు అతను ప్రమాదకరుడిగా కనిపించినా, ప్రజల దృష్టిలో మాత్రం ఆశగా నిలుస్తాడు. ఇక హీరోయిన్ జయమ్మ పాత్రలో రష్మిక కనిపించనుంది. కరువు తన కుటుంబాన్ని దెబ్బతీసినా ధైర్యంగా నిలిచే జయమ్మ, రణబాలి పోరాటానికి భావోద్వేగ బలం అవుతుంది. వీరిద్దరి మధ్య ప్రేమ సహజంగా, గ్రామీణ నేపథ్యంతో ముడిపడి ఉంటుంది. కథలో రణబాలి గెరిల్లా యుద్ధంతో బ్రిటిష్ గిడ్డంగులపై దాడులు చేస్తూ, ప్రజలకు ఆహారం పంచడం, దేశ సంపదను విదేశాలకు తరలించే ప్రయత్నాలను అడ్డుకోవడం వంటి అంశాలు ఉంటాయని తెలుస్తోంది. అలాగే ఆ సంపదతో ప్రజలకు సహాయం చేస్తూ ఆశ నింపే పాత్రగా అతను నిలుస్తాడు. ఈ పోరాటాన్ని అణిచివేయడానికి బ్రిటిష్ అధికారి రణబాలి తలను తీసుకొచ్చిన వారికి భారీ బహుమతి ప్రకటిస్తాడు. అక్కడినుంచి కథ మరింత ఉత్కంఠభరితంగా మారుతుంది. చివరికి బ్రిటిష్ రికార్డుల ప్రకారం రణబాలి మరణించినట్లు చూపించినా, ప్రజల మనసుల్లో అతను చిరస్థాయిగా నిలిచే నాయకుడిగా మిగిలిపోతాడనే ట్విస్ట్ కథలో ఉంటుందని ప్రచారం జరుగుతోంది. అయితే తాజాగా రణబాలి షూటింగ్ లొకేషన్ నుండి విజయ్ దేవరకొండకి సంబంధించిన వీడియో ఒకటి లీక్ అయింది. ఇందులో విజయ్ చేతిలో కత్తి పట్టుకొని గుర్రంపై ఇళ్లలోకి వచ్చి.. ఒరేయ్ ముండమోపి నా కొడకా...ఏడున్నావ్ రా.. మీ ఇళ్లలోకి వచ్చా.. రా అవ్వా చంపుదువ్ కాని .. అనే డైలాగ్ చెబుతాడు. చూస్తుంటే విజయ్ ఈ సినిమాతో మంచి హిట్ కొట్టేలా ఉన్నాడని అంటున్నారు.

# బిజీగా ప్రియాంక అరుళ్



టాలీవుడ్‌లో విడుదలకు సిద్ధంగా ఉన్న చిత్రం.. ’ఓజి’.పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమాపై హైప్ రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. ప్రియాంక అరుళ్ మోహన్ ఎంట్రీతో సినిమాపై క్రేజ్ మరింత పెరిగింది. ఇప్పటికే ప్రియాంక పై విడుదలైన సాంగ్స్, కొన్ని విజువల్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ మంచి బజ్ క్రియేట్ చేశాయి. తన గ్లామరస్ ప్రెజెన్స్‌తో పాటు, పవన్ కళ్యాణ్‌తో ఉన్న స్క్రీన్ కెమిస్ట్రీక్రి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. కాగా ఆమె ఇప్పుడు సినిమా ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ప్రియాంక తాజాగా ఓజి ప్రమోషన్స్ కోసం బయటికొచ్చి ప్రింట్ మీడియా, వెబ్ మీడియా లకు ఇంటర్వ్యూలు ఇస్తూ చిత్రంపై ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. దీంతో ఈ చిత్రం ప్రమోషన్ల అసలైన జోరు మొదలైందని చెప్పవచ్చు. ఇకపై ప్రియాంకతో పాటు- మిగతా ప్రధాన నటీ-నటు-లు కూడా ఈ ప్రమోషన్లలో భాగం కానున్నట్లు- సమాచారం. ఇక ఈ సినిమా పాన్-ఇండియా లెవెల్‌లో తెరకెక్కుతున్న నేపథ్యంలో, ఇతర భాషల్లో కూడా ప్రమోషన్స్ ఎలా ఉంటాయన్నదే ఇప్పుడు ఫ్యాన్స్‌లో కుతూహలంగా మారింది. ముఖ్యంగా బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ఇందులో కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఆయన ఎంట్రీతో ఓజికి హిందీ లోను మంచి మార్కెట్ ఏర్పడింది. అందుకే హిందీలో ప్రత్యేక ప్రమోషన్లు ఎలాన్ చేస్తున్నారా? అన్న ప్రశ్న ఇప్పుడు అభిమానుల్లో చర్చనీయాం శంగా మారింది. ఇప్పుడిప్పుడే మొదలైన ప్రమోషన్లతో సినిమా హంగామా మరింత పెరిగేలా కనిపిస్తుంది. రాబోయే రోజుల్లో ఓజి టీ-మ్ నుంచి ఇంకా పెద్ద ప్రమోషనల్ ఈవెంట్స్, స్పెషల్ ఇంటర్వ్యూ లు, మ్యూజిక్ ఈవెంట్, ప్రీ-రిలీజ్ ఫంక్షన్ లాంటివి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఈ ప్రమోషన్ లు కలిపి సినిమా కోసం ప్రేక్షకుల అంచనాలను మరింత ఎత్తుకు తీసుకెళ్లడం ఖాయం.

# ఆట పేరుతో బుక్కయిపోయిన ఆలియా



ఒకరితో ప్రేమలో ఉన్నాడని తెలిసీ ఆయువకుడిని ప్రేమిస్తానని, అతడినే ఇష్టపడతానని అంటే దాని అర్థం ఏమిటి? నైతికంగా తప్పుడు ప్రవర్తన గానే దీనిని భావిస్తారు. అయితే సిగ్గు విడిచి అలాంటి పనికి తాను సిద్ధమేనని ఒప్పుకుంది ఆలియా భట్. టూమచ్ విత్ ట్వింకిల్ అండ్ కాజోల్ షోలోమీరు ఇష్టపడతారా? అనే విచిత్రమైన విభాగంలో ఆలియా భట్ తన గుట్టును దాచుకోకుండా బయటపెట్టేసింది. ప్రస్తుతం ఈ ఇంట్రెస్టింగ్ క్లిప్ అంతర్జాలంలో వైరల్ అవుతోంది. వీడియో క్లిప్ చూడ గానే ఆలియా భట్‌పై నెటిజనులు విరుచుకుపడుతున్నారు. గేమ్ షోలో ఆలియా వ్యాఖ్యానిస్తూ, తన స్నేహితురాలి మాజీతో ప్రేమలో పడతాను అనే ఆప్షన్ ని ఎంచుకుంది. ఇది నిజంగా కత్రినను మోసం చేయడమే నని కూడా జనం కామెంట్ చేస్తున్నారు. ఆ సమయంలో కాజోల్, వరుణ్ అందరూ ఆశ్చర్యపోయారు. గతంలో కత్రినతో రణబీర్ రిలేషన్ షిప్ లో ఉన్న సమయంలోనే ఆలియాతోను అతడు డేటింగ్ చేసాడనే పుకార్లు ఉన్నాయి. ఇప్పుడు మరోసారి ఆలియా కారణంగానే రణబీర్ తన ప్రియురాలు కత్రిన నుంచి విడిపోయాడు! అనే అర్థం వచ్చేలా వ్యవహారం కనబడటంతో నెటిజనులు ఆలియాపై విరుచుకుపడుతున్నారు.ఆలియా కారణంగానే రణబీర్ తనప్రేయసి కత్రినను మోసం చేసా డా?అంటూ ప్రశ్నిస్తున్నారు. అసలే ఆలియా కారణంగానే ఇలా జరిగి ందని అప్పట్లో పుకార్లు ఉన్నాయి.. వాటిని ఇంకా ప్రజలు మర్చిపోక పోయినా, ఇప్పుడు ఆలియా నోరు జారడం కొంప ముంచింది.

# ప్రభాస్‌తో ప్రశాంత్‌వర్మ మూవీ



జెట్ స్పీడ్‌లో దూసుకుపోతున్న రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇప్పటికే మారుతి దర్శకత్వంలో హర్రర్ కామెడీగా రూపొందుతోన్న రాజాసాబ్ త్వరలో విడుదలకు సిద్ధమవుతుతండగా, సందీప్ రెడ్డి వంగా స్పిరిట్, ప్రశాంత్ నీల్ సలార్ పార్ట్ 2, హను రాఘవపూడి దర్శకత్వంలో పీరియాడికల్ వార్ డ్రామా ఫౌజీ, నాగ అశ్విన్ కల్కి పార్ట్2 సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఇదిలా ఉంటే.. మరో ఆసక్తికరమైన అప్డేట్ వినిపిస్తోంది. హనుమాన్ సినిమాతో దేశ వ్యాప్తంగా గుర్తింపు సంపాదించుకున్న దర్శకుడు ప్రశాంత్ వర్మ తో ప్రభాస్ కొత్త సినిమా త్వరలోనే ప్రారంభం కానుందని తెలుస్తోంది. కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్న ప్రశాంత్ వర్మ ఈ ప్రాజెక్ట్‌కు సంబంధిం చిన ప్రీ విజువలైజేషన్ పనులను పూర్తి చేశాడని ఇండస్ట్రీలో చర్చ సాగుతోంది. ప్రతి సీన్, ప్రతి క్యారెక్టర్, ప్రతి షాట్ ముందే డిజైన్ చేయబడి ఉన్నట్లు-సమాచారం. దీంతో షూటింగ్ ప్రారంభమైన తర్వాత కూడా ఈ ప్రణాళిక ప్రకారం సమర్థంగా పని చేయగలరని అంటున్నారు. ఈ సినిమాకు ప్రస్తుతం ‘బ్రహ్మ రాక్షస‘అనే వర్కింగ్ -టైటిల్ వినిపిస్తోంది. అయితే, -టైటిల్ మారే అవకాశాలు కూడా ఉన్నట్లు- తెలుస్తోంది. ప్రస్తుతం ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందుతున్న ’హను-మాన్’ సీక్వెల్ ’జై హను-మాన్’ పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి.

# టైగర్ ష్రాఫ్‌తో జతకట్టనున్న కృతిశెట్టి



అందాల తార కృతి శెట్టి.. బాలీవుడ్‌లోకి అడుగుపెట్టనుందా? అంటే అవుననే అంటున్నాయి సినీ వర్గాలు. హిందీ యాక్షన్ హీరో టైగర్ ష్రాఫ్‌తో దర్శకుడు మిలాప్ జవేరి ఓ చిత్రం కోసం చేతులు కలిపినట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా ఇందులో కథానాయికగా కృతి శెట్టిని ఎంపిక చేసిందట చిత్రబృందం. ‘ప్రముఖ నిర్మాణ సంస్థ టీ-సిరీస్ దీన్ని భారీ బ్జడెట్‌తో రూపొందించాలని నిర్ణయించుకుంది. జనవరిలో ముంబయిలో చిత్రీకరణ ప్రారంభం కానున్న ఈ సినిమాలో టైగర్ సరసన నటించడానికి కృతి ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. ఇదే ఆమెకు తొలి హిందీ చిత్రం కావడం విశేషం. యాక్షన్ థ్రిల్లర్‌గా తీర్చిదిద్దుతున్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ద్వితీయార్ధంలో విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. త్వరలో దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయ‘ని కృతి సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆమె నటించిన ’లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ’, ’వా వాతియార్’ విడుదలకు సిద్ధంగా ఉన్నాయి.

# సంయుక్త మీనన్ ..ది బ్లాక్ గోల్డ్



ది బ్లాక్ గోల్డ్’ సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించనుంది సంయుక్తా మేనన్. ఇది ఆమె చేస్తున్న తొలి నాయికా ప్రాధాన్య చిత్రం. యోగేశ్ కేఎంసీ తెరకెక్కిస్తున్నారు. రాజేశ్ దండా నిర్మిస్తున్నారు. మురళీ శర్మ, రావు రమేశ్, నాజర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా ఈ వేసవిలో తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ విషయాన్ని కొత్త ఏడాది సందర్భంగా గురువారం ప్రకటించారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. ‘ఊహించని మలుపులతో సాగే సరికొత్త కథతో.. అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలతో ఈ సినిమా అందర్నీ అలరించేలా ఉండనుంది. సంయుక్త దీంట్లో శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే 75శాతం చిత్రీకరణ పూర్తయింది. మరో 15రోజుల చిత్రీకరణెళి మిగిలి ఉంది. నిర్మాణానంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39 Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com